ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 20 అక్టోబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 163 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:09 AM , సూర్యాస్తమయం : 05:59 PM. దిన ఆనందాది యోగము : ద్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

పునరుద్ధరణ

కేబినేట్ తీర్మానాన్ని ఆమోదించిన లెఫ్టినెంట్ గవర్నర్

శ్రీనగర్,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా

మిగతా 2లో..

తీరు మార్చుకోని కెనడా ప్రభుత్వం

నిస్సిగ్గుగా దౌత్యవేత్తలపై నిఘా

న్యూఢిల్లీ,అక్టోబర్19(ప్రజాజ్యోతి): భారత్‌తో దౌత్యసంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతింటున్నా కెనడా వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పులేదు.

మిగతా 2లో..

మరోమారు రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

ఆందోళనకు బండి సంజయ్, తదితరుల మద్దతు

- చలో సెక్రేటరియట్‌ను అడ్డుకున్న పోలీసులు
- బండి సంజయ్ అరెస్ట్.. బిజెపి ఆఫీస్‌కు తరలింపు
- జీవో29 వెనక రిజర్వేషన్ల రద్దు కుట్ర
- బిఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు శనివారం ఆందోళనలకు పిలుపునిచ్చారు. వీరి నిరసనకు కేంద్రమంత్రి బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ నిరసనకు దిగారు. ఈ క్రమంలో ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆందోళన కాస్త తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్రటేరియట్‌కు వెళ్లి తీరతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు బండి సంజయ్‌ను పోలీసులు

మిగతా 2లో..

గ్రూప్-1 అభ్యర్థులను చర్చలకు పిలవరా?

- బండి సంజయ్‌కు పరీక్షల గురించేం తెలుసు?
- రేవంత్ రెడ్డి కావాలనే డ్రామాలు ఆడుతున్నారు
- రైతుభరోసా ఇవ్వనందుకు నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): గ్రూప్ -1 అభ్యర్థులను రేవంత్ ప్రభుత్వం కనీసం చర్చలకు కూడా పిలవకపోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. గ్రూప్-1 అభ్యర్థులను రేవంత్ ప్రభుత్వం హీనంగా చూస్తోందని అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.... గ్రూప్-1 అభ్యర్థులు ఈ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాతలు అని చెప్పారు.కనీసం సుప్రీంకోర్టు ఏదో ఒక నిర్ణయం తీసుకునే వరకైనా ప్రభుత్వం వేచి చూడాలని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి కావాలనే డ్రామా ఆడుతున్నారని విమర్శించారు.. బండి సంజయ్‌ని పోలీస్ సెక్యూరిటీ ఇచ్చి మరి రేవంత్ ర్యాలీ చేయిస్తాడని అన్నారు. బీఆర్ఎస్ నాయకులను మాత్రమే రేవంత్ ప్రభుత్వం అరెస్ట్ చేస్తుందని మండిపడ్డారు. బండి సంజయ్‌ను చర్చలకు పిలిస్తే ఏం జరుగుతుందని కేటీఆర్ అడిగారు. బండి సంజయ్ ఏం చదువుకున్నాడు?

మిగతా 2లో..

రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడకండి

నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న విపక్షాలు

- వారి హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదు
- ఇప్పుడేమో ఆందోళనతో అడ్డం పడుతున్నారు
- గ్రూప్-1 పరీక్షలు యధాతథంగా సాగతాయి
- మీకు ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం
- సిఎం రేవంత్‌రెడ్డి మరోమారు స్పష్టీకరణ
- త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబాలది
- దోపిడీచేసిన చరిత్ర కేసీఆర్ కుటుటంబానిది
- హైడ్రా ఆక్రమణదారుల్లో అంకుశంలా పనిచేస్తోంది
- రాజీవ్ సద్భావనా యాత్రలో సిఎం రేవంత్ నిప్పులు

హైదరాబాద్,అక్టోబర్19(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 ఏళ్లపాటు ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసిందని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇప్పుడేమో పోటీ పరీక్షలను వాయిదా వేయాలని అంటోందని అన్నారు. పోలీసు డ్యూటీ మీట్ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఈ నెల 21 నుంచి యథాతథంగా జరుగుతాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'పరీక్షలకు సిద్ధం కండి. 95శాతం మంది అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారు. మరో 5శాతం మంది డౌన్లోడ్ చేసుకోండి. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మకండి. వారు చేయరు..ఇప్పుడున్న ప్రభుత్వం చేయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం

మిగతా 2లో..

గ్రూప్ -1 మెయిన్స్‌కోసం పటిష్ఠ బందోబస్తు

హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాట్లు: డీజీపీ

హైదరాబాద్,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు జరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై

మిగతా 2లో..

కేటీఆర్.. ఎక్కువగా అరవకు

- కాంగ్రెస్, మీరు ఇద్దరూ ఒక్కటే
- ఫోన్‌ట్యాపింగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ నిజామా కాదా?
- గట్టిగా హెచ్చరించిన బండి సంజయ్

హైదరాబాద్,అక్టోబర్19(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి పదవి, సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ ట్వీట్ చేయడంపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారని, రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్‌పై కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ' కేటీఆర్ అరవకు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నువ్వు, మీ నాన్న కేసీఆర్ దోషులు. ఎందుకు మిమల్ని

మిగతా 12లో..

రేవంత్ సర్కార్‌కు బండి అండ

ప్రభుత్వాన్ని కాపాడేందుకు తంటాలు

ట్విట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శలు

మద్యం ధరలపై ధ్యాస తప్ప రేవంత్‌కు మరోటి లేదని ఎద్దేవా

మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీచేసే యత్నం

మురికినీటి యంత్రాలను ఉపయోగించడం మేలు

ఇప్పటికే ఏర్పాటుచేసిన వాటిని ఉపయోగించాలి

నాగోలు శుద్ధికేంద్రాన్ని సందర్శించిన కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్19(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. ముఖ్యమంత్రి సీటు నుంచి రేవంత్ రెడ్డిని దించేందుకు కాంగ్రెస్ మంత్రులే కుట్రలు చేస్తున్నారని బండి సంజయ్ అన్నారు. వారు సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారని.. మూసీ, హైడ్రా, గ్రూప్- 1 విషయంలో సీఎం రేవంత్ తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే నష్టపోతారని హెచ్చరించారు. హైడ్రా, గ్రూప్-1 పరీక్షల ఆందోళనలను మంత్రులు తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని

ముత్యాలమ్మ ఆలయ ధ్వంసంపై ఆగ్రహం

హిందూ సంఘాల ఆందోళనతో ఉద్రిక్తత

హైదరాబాద్,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయాన్ని ధ్వంసం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన నిరసనలు ఉద్రిక్తతకు దారి తీశాయి. హిందూ సంఘాల కార్యకర్తలు పదుల సంఖ్యలో ఆలయ పరిసరాల్లోకి చేరుకుని నిరసనలు తెలిపారు. ఆలయం వెనుక ఉన్న మసీదు వైపు హిందూ

మిగతా 12లో..

జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఉపసంఘం చర్చ

వాటర్ బాటిళ్లు, నోట్‌బుక్స్‌పై జిఎస్టీ తగ్గింపునకు సుముఖం

సీనియర్ సిటీజన్ల బీమా పాలసీలపై జిఎస్టీ మినహాయింపుపై చర్చ

న్యూఢిల్లీ,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గించాలని నిర్ణయించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ వాటర్ బాటిల్, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్స్ వంటి వస్తువులు ఈ జాబితాలో ఉన్నాయి. అదే సమయంలో ఖరీదైన షూస్, చేతి వాచీలపై పన్ను పెంచాలని ప్రతిపాదించనుంది. బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ ఉప సంఘం భేటీలో దీనిపై చర్చ జరిగింది. దీనివల్ల రూ.22వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరనుంది. ప్రస్తుతం 20 లీటర్ల ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బాటిల్‌పై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నారు. దీన్ని 5 శాతానికి తగ్గించాలని

మిగతా 12లో..

జాతీయ మహిళా కమిషన్ పునర్వ్యవస్థీకరణ

కొత్త చైర్‌పర్సన్‌గా విజయ కిషోర్ రహాట్కార్

ఎన్‌సీడబ్ల్యూ సభ్యురాలిగా డాక్టర్ అర్చన మజుందార్

మూడేళ్లపాటు పదవిలో కొనసాగేలా ఉత్తర్వులు

న్యూఢిల్లీ,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): జాతీయ మహిళా కమిషన్ కొత్త చైర్‌పర్సన్‌గా విజయ కిషోర్ రహాట్కార్‌ను కేంద్ర ప్రభుత్వం శనివారం నాడు నియమించింది. నేషనల్ కమిషన్ ఫర్ ఉమన్ యాక్ట్- 1990 లోని సెక్షన్ 3 కింద

మిగతా 12లో..

వైద్యులారా ఆందోళన విడనాడండి

ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రండి

మరోమారు చర్చలకు ఆహ్వానించిన సిఎం మమత

కోల్‌కతా,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): కోల్‌కతాలో ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యులు దీక్షను వీడాలని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోమారు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే.. వైద్యారోగ్య సేవలపై

మిగతా 12లో..

మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా రైతుభరోసా

వచ్చే సీజన్ నుంచి పంటబీమా పథకలం అమలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): తెలంగాణ మంత్రివర్గ ఉపసంఘం నివేదిక వచ్చిన తర్వాత రాబోయే సీజన్ నుంచి రైతుభరోసా పథకం అమలు చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట బీమా పథకం వచ్చే సీజన్ నుంచి అమలు చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో రైతు బీమా,

మిగతా 12లో..

సంపాదకీయం

కక్షసాధింపు కేసులతో మసకబారుతున్న ప్రభ !

రాజకీయ అవినీతిపై మోడీ తన పదేళ్ల పాలనలో ఒక్క నేతపైనా కేసును రుజువు చేయించలేక పోయారు. కేవలం విచారణలు, జైళ్లు, బెయిళ్లు లాగా కథ నడుస్తోంది. మొన్నటికి మొన్న ఆప్ నేత సత్యేంద్ర జైన్ దాదాపు రెండేళ్ల తరవాత జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. అంతకుముందు సిసోడియా, కేజ్రీవాల్, కవిత, హేమంత్ సోరెన్ వంటి వారు కూడా బెయిల్‌పై వచ్చారు. ఈ అందరిలో ఒక్కరిపైనా కేసులు రుజువు కాలేదు. దీనినిబట్టి ఇడి, సిబిఐల సమర్థతపైనా అనుమానాలు వస్తున్నాయి. అంతేగాకుండా ఇవన్నీ కూడా కేవలం రాజకీయ కక్షసాధింపు కేసలుగానే ప్రజలు ఆలోచిస్తున్నారు. నిజానికి అవినీతి కేసుల్లో నిక్కచ్చిగా వ్యవహరించడడం లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఎపిని అడ్డగోలుగా ఐదేళ్లు పాలించి, అక్రమాలకు పాల్పడ్డా కేసులు లేకుండా పోయాయి. కెసిఆర్ కుటుంబం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డా కనీసం ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. ఇలా నేతల అవినీతిపై ఆరోపణలు చేసింది సాక్షాత్తు ప్రధాని మోడీయే. అయినా అవి విచారణకు నోచుకోలేదు. ఒక్కరు కూడా శిక్షార్హులు కాలేదు. దీనికంతటికీ కేసుల్లో బలం లేకపోవడం లేదా చిత్తశుద్ధి లోపించడం వటంటి కారణాలు కావచ్చు. రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. అవినీతిని దునుమాడాల్సిందే. నీతిమాలిన పనులు చేయకుండా చూసుకోవాలి. అవినీతికి పాల్పడే నేతలను శిక్షించాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. కానీ జరుగుతున్న తంతు చూస్తుంటే.. అందుకు భిన్నంగా ఉంది. రామరాజ్యం పేరుతో..ప్రవచనాలు పలికిన ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం పూర్తి పక్షపాతంగా ఉంటున్నాయి. కేజ్రీవాల్, సిసిఓడియా, సత్యేంద్ర జైన్, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్ లాంటి వారిని వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరుతో ఒరిగిందేమీ లేదు. కేసుల్లో బలం లేకపోవడం, రుజువులు సంపాదించకపోవడం, కేవలం వేధింపు చర్యగానే చూడాలి. అలాగే తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులుగా రాజ్యమేలిన కెసిఆర్, జగన్‌లను మాత్రం ఏమీ చేయలేకపోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపైనా, కూతురు కవితపైనా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. కవితను అరెస్ట్ చేసి జైలులో పెట్టినా కేసు నిలబడలేదు. దీంతో ప్రజలే తీర్పును ఇచ్చారు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి అవినీతికి పాల్పడ్డ కెసిఆర్, జగన్‌లను అధికారానికి దూరం చేశారు. ఐదేళ్లపాటు ఎపిలో జగన్ బెయిల్‌పై ఉన్నా మోడీ పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం అలా జరగలేదు. మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రినే అరెస్టు చేయించింది. ఢిల్లీ, జార్ఖండ్‌లలో సిఎంలను అరెస్ట్ చేయించి మోడీ చరిత్ర సృష్టించారు. ఈడీ చర్యల కారణంగా దానికి ఉన్న ప్రతిష్ట దిగజారింది. సిబిఐ ప్రతిష్టా దిగజారింది. ఈ రెండు సంస్థలు దర్యాప్తులో పెద్దగా పురోగతి సాధించలేక పోతున్నాయి. ఎపిలో వైఎస్ వివేకనందరెడ్డి హత్య కేసును ఛేదించలేక పోయారు. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాము, తమ కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేదనను ఎదుర్కొన్నామనీ కేసులు ఎదుర్కొన్న నేతలు వ్యాఖ్యానించారు. ఇకపోతే కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు జార్ఖండ్‌లో సోరేన్‌కు మాత్రమతప్పలేదు. ప్రజలు ఇలాంటి దర్యాప్తులపై ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వశర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. తాజాగా సిబిఐ, ఈడీ, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకత వస్తోంది. . నిజానికి కుంభకోణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిక్షకు గురి కావాల్సిందే. కానీ కొందరిని మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గూటిలో లేని వారికే వేధింపులు రావడం గమనించవచ్చు. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల నేతలు చేస్తున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పలకుప్పగా చేసి,దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఎందుకంటే కవిత జైలుకు వెళ్లడం, బెయిల్‌పై రావడం తప్ప దర్యాప్తులో పురోగతి లేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. అవినీతిపరులను జైలుకు పంపిస్తామని ప్రకటించిన మోదీ ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢ నమ్మకాలు వంటి అనేక అంశాలను తెలంగాణలో నాటి సిఎం కెసిఆర్ విషయంలో ప్రస్తావించారు. కానీ ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోలేదు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనన్న ప్రచారం ఇప్పటికీ సాగుతోంది. ఇలా రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సరికాదు. ఇప్పటికైనా సిబిఐ,ఇడిలను పటిష్టం చేయాలి. రాజకీయాలకు దూరంగా స్వతంత్రంగా అవి పనిచేసుకునేలా చేయాలి. అప్పుడే అవినీతి నేతలకు వణుకు పుడుతుంది.

గ్రూప్-1 అభ్యర్థులను చర్చలకు పిలవరా?

మొదటిపేజీ తరువాయి..

ఆయనకు పరీక్షల గురించి ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. పరీక్ష పత్రాలు లీక్ చేయమంటే చేస్తాడు... అభ్యర్థుల తరపున ఆయనేం చర్చిస్తారని నిలదీశారు. రెండు పంటలకు కాదు మూడు పంటలకు రైతు భరోసా ఇస్తానని రేవంత్ రెడ్డి అనలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఒక్క పంట కూడా రైతు భరోసా ఇవ్వకుండా చేతులె త్తేశారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కేసీఆర్ ఈ విషయం గురించి ముందే చెప్పారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంతవరకే రైతు బంధు అని చెప్పారని అలాగే జరుగుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి రైతు భరోసా ఎందుకు వేయడం లేదని నిలదీశారు. ఆదివారం తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా ఇవ్వనందుకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

గ్రూప్ -1 మెయిన్స్‌కోసం పటిష్ఠ బందోబస్తు

మొదటిపేజీ తరువాయి..

అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపైనా ఆందోళనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు డీజీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళులర్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, తెలంగాణకు చెందిన ఓ పోలీసు అధికారి కూడా అమరులయ్యారని తెలిపారు.

మరోమారు రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

మొదటిపేజీ తరువాయి..

అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. అశోక్‌నగర్ నుంచి ఛలో సెక్రటేరియట్‌కు బయలుదేరిన బండి సంజయ్‌ను తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు.

అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై బండి సంజయ్ మండిపడ్డారు. మరోవైపు ఆందోళన చేస్తున్న గ్రూప్ వన్ అభ్యర్థులను డీజీపీ జితేందర్ హెచ్చరించారు. గ్రూప్ 1 పరీక్షల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్ల మీదికి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోమని స్పష్టం చేశారు. శాంతిభద్రతలను రక్షించాలనే శుక్రవారం ఆందోళనను అరికట్టామని అన్నారు. సమస్య పరిష్కారానికి సుప్రీం కోర్టు కు వెళ్ళాలి కానీ రోడ్ల మీద ఆందోళన చేస్తే ఊరుకోమంటూ డీజీపీ జితేందర్ వార్నింగ్ ఇచ్చారు. కాగా.. గ్రూప్ వన్ మెయిన్స్‌కు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 21 నుంచి 27 వరకు గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరుగనున్నాయి. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మరోవైపు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తుది కీలో తప్పులు ఉన్నాయని, అందువల్ల ఆ పరీక్షను రద్దు చేసి మెయిన్స్ పరీక్ష నిర్వహించకుండా అడ్డుకోవాలని కోరుతూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీలు దాఖలైన విషయం తెలిసిందే. ÷నైల్ కీలో తప్పులు ఉండటంతోపాటు వివిధ కారణాలతో ప్రాథమిక పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సింగిల్ జడ్జి ధర్మాసనం కొట్టేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్ పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. చివరి నిమిషంలో పరీక్ష రద్దు సాధ్యం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. పరీక్షలు వాయిదా వేయాలని ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో గ్రూప్ 1 పరీక్షలకు అడ్డంకులు తొలిపోయినట్లైంది. జీవో 29 వెనుక రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర దాగి ఉందని అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో శనివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకే మోదీ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చింది. జీవో 29 వల్ల అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందనేది వాస్తవం. గ్రూప్-1 రద్దు చేయాలని ఎవరూ అడగట్లేదు, వాయిదా వేయాలని మాత్రమే కోరుతున్నారు. భారాస ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. పరీక్ష పూర్తయిన తర్వాత కోర్టు రద్దు చేస్తుందనే భయం అభ్యర్థుల్లో ఉంది. సోనియాగాంధీ జన్మదినం రోజున ఇంకా ఎంతమందిని బలి తీసుకుంటారో తెలియదు. గ్రూప్-1 అభ్యర్థులపై రోజూ లాఠీఛార్జి జరుగుతోంది. వారిది న్యాయమైన డిమాండ్. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలి. సమస్యను పరిష్కరించేందుకు ఆలోచించాలి కానీ, ప్రభుత్వం మొండిపట్టుతో వ్యవహరించడం మంచికాదు. నిరుద్యోగుల ఆందోళనపై భారాస పెద్ద కుట్ర చేసింది. మా ర్యాలీలో చొరబడి విధ్వంసాలకు పాల్పడాలని చూస్తే నిరుద్యోగ యువత అడ్డుకున్నారు. మా పార్టీ కార్యకర్తలతో గొడవకు దిగారు' అని బండి సంజయ్ వివరించారు.

రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడకండి

మొదటిపేజీ తరువాయి..

ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. మేం వచ్చాకే వేల ఉద్యోగాలు కల్పిస్తున్నాం' రేవంత్ పేర్కొన్నారు. 'తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. పదేళ్లుగా వాయిదాలు పడుతున్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేశాం. 15 వేల మంది పోలీస్ సిబ్బందిని కొత్తగా నియమించాం. 1,637 ఇంజినీరింగ్ పోస్టులు, 65 రోజుల్లోనే 11,067 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశాం. నిరుద్యోగుల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ది పొందాలని కొందరు చూస్తున్నారని, వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. 564 గ్రూప్ వన్ పోస్టుల నియామకాల కోసం మెయిన్స్ పరీక్షను సోమవారం నిర్వహించబోతున్నం. ప్రతిపక్షాల ఉద్యోగాలు పోయాయి. వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి. గతంలో ఉన్న జీఓ 55 రద్దుచేసి గ్రూప్ వన్ నోటిఫికేషన్ ఇచ్చాం. అదే సమయంలోనే జీఓ 29 తెచ్చాం. ఈ జీవో ద్వారా రిజర్వేషన్లు ఖాళీల భర్తీ విషయంలో ఒక పోస్టు ఖాళీగా ఉన్న 1:50 పిలవాలని నిర్ణయించాం. 31 వేల మందికి పైగా మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఇప్పుడు 1:100 లెక్కన పిలవాలి అని ఆందోళన చేస్తున్నారు. నోటిఫికేషన్‌లో ఇచ్చిన నిబంధనలను మధ్యలో మారిస్తే కోర్టులు ఊరుకుంటాయా అని ప్రశ్నించారు. నోటిఫికేషన్ ఇచ్చే సమయంలోనే 1:100 కోరుకుని ఉంటే మీ ఆలోచనకు తగ్గట్టే ఇచ్చేవాళ్లం అన్నారు. నోటిఫికేషన్లు రద్దయి, యువత రోడ్డుమీద పడితే ఆలోచించే వారిని దూరం పెట్టాలని అన్నారు. రిజర్వేషన్ ప్రకారమే సెలెక్ట్ చేస్తే వేలమంది ఎస్సీ, ఎస్టీలకు అవకాశం వచ్చింది. రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేస్తుంటే కొంతమంది గందరగోళం సృష్టిస్తూ ఉన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు కనీసం మీకు అపాయింట్మెంట్ అయినా ఇచ్చారా..? ప్రజా యుద్ధనౌక గద్దర్ సమస్యలు చెప్పుకోవడానికి వెళ్తే నాలుగు గంటలపాటు ఎండలో నిల్చోబెట్టిన నీచమైన చరిత్ర వాళ్లది. గ్రూప్ 1 హాల్ టికెట్లు 95 శాతం మంది తీసుకున్నారు.. ఇంకా తీసుకొని వారు హాల్ టికెట్లు తీసుకొని పరీక్షకు సన్నద్ధంకండని సిఎం సూచించారు. న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల విధానాన్ని సమర్థించాయి. మీ భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుంటోంది. వారి ఉచ్చులో పడకండి. ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉంది. అన్నగా నేను పరీక్షలు నిర్వహిస్తుంటే, వద్దు అని ఆందోళన చేస్తున్నారు ఆలోచించండి. మీకు అవకాశాలు ఇవ్వడం కోసమే పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఆందోళనలను విరమించి అపోహలకు దూరం కండి. నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నప్పుడు ఉదారంగా వ్యవహరించండి. నిరుద్యోగులపై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు.. పొరపాటున కేసులు పెడితే ఉద్యోగాలు సాధించడంలో ప్రతిబంధకంగా మారుతాయి. నిరుద్యోగులు ఆందోళన చేస్తున్న క్రమంలో కేసులు పెట్టవద్దని పోలీసులను ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణను దోపిడీ చేసిన చరిత్రి కేసీఆర్ కుటుంబానిది కాగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలు సైతం అర్పించారని.. అదే విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని రేవంత్ పేర్కొన్నారు. చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ గాంధీ సద్భావనా అవార్డును సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం రాజీవ్ గాంధీ 34 ఏళ్ల క్రితం సద్భావన యాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వస్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలు అందించిన మాజీ మంత్రి గీతా రెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉంది. రాజకీయాల్లో ఉంటే పదవుల కోసం పాకులాడే వారిని చూశా కానీ గత ఎన్నికల్లో ఏమీ ఆశించకపోగా, పోటీ చేయని గొప్ప వ్యక్తి గీతారెడ్డి' అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పేదలకు మేలు జరిగింది. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబంతో మాత్రమే. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని అందరికీ తెలుసు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవులను త్యాగం చేశారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి ఏమైనా పోలిక ఉందా? అని ప్రశ్నించారు. ఆక్రమణలకు పాల్పడ్డ బడా బాబుల పట్ల భూతం హైడ్రా అని రేవంత్ రెడ్డి అన్నారు. నాళాలు, చెరువులను, ప్రభుత్వ భూములను, ఆక్రమించుకుని పెద్ద పెద్ద బిల్డింగులు, ఫాం హౌస్‌లు కట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమాలకు పాల్పడిన మదపుటేనుగులను అణచడానికి హైడ్రా అంకుశంలా పనిచేస్తుంద న్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా హైడ్రాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్ ను సైతం దెబ్బ తీయాలని కుట్ర జరగుతోందన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుని హైడ్రా వారిపై చర్యలు తీసుకుంటుంటే బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్నారు. మూసీ వద్దకు కాదు, జన్వాడ ఫామ్ హౌస్ కు పోదాం. గుల్జాపూర్ నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా? అని రేవంత్ ప్రశ్నించారు. ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్.. నీలాంటి వాళ్లు కాదు.. ఫామ్ హౌస్ లో పడుకున్న వాళ్లను రమ్మను, నేను కూడా వస్తా.. నీది ఒక స్థాయేనా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనం వేరు, హైడ్రా వేరు. మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాళాల పునరుద్ధరణకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రా పనిచేస్తోంది. మీరు చెప్పినట్టు అక్కడికి ఇక్కడికి కాదు, ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ ల వద్దకు ఎప్పుడు రావాలో అది కూడా హరీష్ రావు చెప్పాలన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి అఖిలపక్షం పిలిచి, నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు ఏంటో తేల్చేద్దామని పిలుపునిచ్చారు.

తీరు మార్చుకోని కెనడా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో మాటల్నే విదేశాంగమంత్రి మెలానీ జోలీ వల్లెవేశారు. అక్కడున్న మిగిలిన దౌత్యవేత్తలపై నిఘా ఉంచామంటూ భారత్‌పై బురదజల్లే పక్రియను కొనసాగించారు. అంతటితో ఆగకుండా భారత్‌ను రష్యాతో పోలుస్తూ అక్కసు వెళ్లగక్కారు. వియన్నా కన్వెన్షన్ ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడితే సహించేది లేదని మెలానీ వ్యాఖ్యలు చేశారు. సిక్కుల అతివాద నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో ఏకంగా భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మను చేర్చింది. ఈ పరిణామం రెండు దేశాల మధ్య అగ్గిరాజేసింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన్ని, మరికొందరు అధికారుల్ని అక్కడి నుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించింది. ప్రతిగా కెనడా సైతం అదే తరహా నిర్ణయం తీసుకుంది. ఇలా ఉద్రిక్తతలు కొనసాగుతోన్న తరుణంలో మెలానీ మాట్లాడుతూ రష్యా, భారత్ మధ్య పోలిక తెచ్చారు. 'మా దేశ చరిత్రలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదు. అంతర్జాతీయ శక్తులు కెనడా గడ్డపై ఇలాంటి అణచివేతకు పాల్పడటాన్ని మేం జరగనివ్వబోం. ఐరోపాలో ఇలాంటివి మేం చూశాం. జర్మనీ, యూకేలో రష్యా ఆ పనిచేసింది. ఇలాంటివాటికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడాల్సి ఉంది' అని జోలీ వెల్లడించారు. కెనడాలో మిగిలిన భారత దౌత్యవేత్తలను కూడా బహిష్కరిస్తారా ? అని అడగ్గా.. 'వారిపై నిఘా ఉంచాం. ఒట్టవా హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తలను బహిష్కరించాం. మిగిలినవారు వాంకోవర్, టొరంటోలో ఉన్నారు. వియన్నా కన్వెన్షన్‌కు విరుద్ధంగా వ్యవహరించే దౌత్యవేత్తలను మేం సహించబోం' అంటూ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యకేసులో భారత్ ఏజెంట్ల ప్రమేయం ఉందంటూ గతేడాది ట్రూడో చేసినప్పటినుంచి రెండు దేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి.

రేవంత్ సర్కార్‌కు బండి అండ

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బండి సంజయ్ తపిస్తున్నారని, తెలంగాణలో ఉన్నది బీజేపీ అనుబంధ ప్రభుత్వంలా కనిపిస్తోందంటూ కేటీఆర్ చురకలు అంటిస్తూ ట్వీట్ చేశారు. ఇకపోతే తెలంగాణ ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు లేదని బీఆర్ఎస్ నేత కేటీఆర్ మరో ట్వీట్ చేశారు. మందుపై ఉన్న ధ్యాస మంచి బోధన, మందుబిళ్లలు, మూసీ బాధితులు, మంచినీళ్లపై లేదన్నారు. అలాగే పింఛన్ల పెంపుపై సీఎంకు శ్రద్ధ లేదన్నారు. ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతు భరోసా పెంపుపై లేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంపై అడ్డగోలు ఆరోపణలు చేశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డగోలుగా ధరలు పెంచేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు పెంచుకో - దంచుకో - పంచుకో అన్న చందంగా ఉందని విమర్శించారు. నేడు మద్యం ధరల పెంచారని, రేపు ఏం పెంచుతారో, ఎంతెంత వసూలు చేస్తారో చూడాలంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శించారు. మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (విమర్శించారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాగోల్‌లోని ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నాగోల్‌లో దేశంలోనే అతిపెద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించామని చెప్పారు. ఇక్కడ శుద్ధి చేసిన నీళ్లు నల్లగొండ జిల్లాకు పోతాయన్నారు. రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేం లేదన్నారు. ఈ ఎస్టీపీలను సక్రమంగా నడుపుకుంటే చాలన్నారు. మూసీ నది హైదరాబాద్ ఒక వరమని, దానిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలేనని చెప్పారు. హైదరాబాద్‌లో రోజూ 20 కోట్ల లీటర్ల మురికినీరు ఉత్పత్తి అవు

శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి..

మందమర్రి , అక్టోబర్ 19(ప్రజాజ్యోతి) :
మందమర్రి మున్సిపాలిటీలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.

మున్సిపాలిటీ లోని వివిధ వార్డ్ లలో చేపట్టనున్నా రోడ్లు డ్రెన్ లకు శనివారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకవెళ్లే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టనున్న రోడ్డు డ్రెన్ ల నిర్మాణంలో నాణ్యత లేని పనులు చేసే గుత్తా దారుల పై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు, సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్, మున్సిపల్ డీఈ సునీత, ఏఈ అచ్చుత్, మున్సిపల్ అలాగే ఆర్పీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ఉపేందర్, సుదర్శన్, ఇసాక్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు ఘన సన్మానం

వాంకిడి, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి)
వాంకిడ ప్రభుత్వ జూనియర్ కళాశాల పుర్వ విద్యార్థి 'వాడై శ్రీరామ్" ఆర్మీలో శిక్షణ పూర్తి చేసుకొని 'డిల్లీ' పార్లమెంటిలో ఉద్యోగ బాధ్యతలు నిర్దేహిస్తున్న సందర్యాన్ని

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ . చంద్రయ్య మరియు కళాశాల ఉపన్యాసకులు ఘనంగా సన్మానించి,అనంతరం మొమెంటా అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉం ఇన్చార్జీ ప్రిన్సిపాల్ ఎం చంద్రెంచ్య మాట్లాడుతు 'దేశ సేవకై యువత మందుకు రావాలని, భరతమాతకు సేవచేసే అదృష్టం అందరికి రాదని శ్రీరామను సుత్తిగా బాసు కాని "దేశసేవ' తో భాగస్వాములు కావలని టెలియవేసినారు. ఈ కార్వీ క్రమంలో కళాశాల ఉపన్యాసకులు సురేందర్ కుమార్, సంతోష్, రాజమాళి శ్రీధర్, కిరణ్ కుమార్, ఆరుపతి, సత్యం, సంతోష్, శ్రీకాంత్ మరియు విద్యార్థులు పాల్గున్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

ప్రజా జ్యోతి న్యూస్: కాఘజ్ నగర్ రూరల్
కాఘజ్ నగర్ మండలంలోని బొరిగాం శివారులో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్



రూమ్ ఇండ్లను శనివారం అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి సన్మానము

19/10/2024 (ప్రజాజోతి ప్రతినిధి ముధోల్)
భైంసా మండలంలోని దేగం గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ లో లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి ముధోల్ మండలంలోని ఎడ్బిడ్ గ్రామానికి బదిలీపై వెళ్తున్న ఎండి బాషీద్ ను టీఎస్ఎన్పిడీసీఎల్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బంది శాలువతో సన్మానించి వీడ్కోలు పలికారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో విధులు నిర్వహించి అభివృద్ధికి కృషి చేశారని ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.

సోయా కొనుగోళ్లు కేంద్రం ప్రారంభం

నార్నూర్ అక్టోబర్ 19(ప్రజా జ్యోతి)
శనివారం మండల కేంద్రంలోనీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సోయా కొనుగోళ్లు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోవా లక్ష్మీ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు

ప్రభుత్వ మద్దతు ధరకు అమ్మి లాభం పొందాలన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్ మాజీ ఎంపిపి కనక మోతుబాయి, మాజీ వైఎస్ ఎంపిపి జాదవ్ చంద్రశేఖర్, ఫాక్స్ ఇంఛార్జి చైర్మన్ ఆడే సురేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెస్రం హన్మంత్ రావ్,మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఉర్వేత రూప్ దేవ్, మాజీ మార్కెట్ కమిటీ సిఓ అడే గణేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ ఖాసీం,మడావి మాన్కు, మాజీ సర్పంచులు రాథోడ్ విష్ణు, రూప్ దేవ్,పార్టీ కార్యకర్తలు రాథోడ్ దేవకాబాయి, , రాథోడ్ రమేష్, అడ శ్రీరామ్, రాథోడ్ శివాజీ, తదితరులు ఉన్నారు

సత్య దేవుని దర్శించుకున్న ఎండోమెంట్ రీజనల్ జాయింట్ కమిషనర్

దండేపల్లి,ప్రజాజ్యోతి : తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో

శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమీషనర్ రామక్రిష్ణారావు కుటుంబ సమేతంగా వచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించరు.ఆలయ సిబ్బంది సాంప్రదాయ ప్రకారం సాదరంగా స్వాగతం పలికారు.శేష వస్త్రంతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని చిత్రపటాన్ని అందజేశారు. వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘుస్వామి, సత్యనారాయణ, వేద పండితులు భారత్, నారాయణశర్మ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అధికారుల తీరు మార్చుకోవాలి

మండల కేంద్రంలోనీ అర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు, వ్యవసాయ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తూ అధికారులు ప్రోటో కాల్ పాటించలేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతి, ఆవేదన వ్యక్తం చేశారు. 5 రోజుల క్రిందట దహేగం మండలంలో ప్రభుత్వ అధికారికంగా వ్యవసాయ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తూ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య,ను ఆహ్వానించకపోవడం చాలా బాధాకరమని అన్నారు,

కేవలం.దళితుడు అనే అతన్ని ఆహ్వానించకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా సీ,ఓ బక్కయ్య, చేసిన పనితీరుపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ్ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, సమీర్, శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

420 నాయకులు అధికారంలో కి వచ్చారు

మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి)
మోసపూరిత హామీలతో నేడు తెలంగాణ రాష్ట్రంలో 420 రాజకీయ నాయకుల ప్రభుత్వం ఏ ర్పడిందని, తద్వారా తెలంగా ణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎ దుర్కోవాల్సి వస్తుందని బిఆర్ ఎస్

పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న ఆరోపించారు. సోని యా గాంధీ జన్మదిన వేడుకలు యావత్తు తెలంగాణ ప్రజానీకానికి రైతు వ్యతిరేక దినంగా గు ర్తుండిపోతుందని మాజీమంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. ఆ

దిలాబాద్ రూరల్ మండలం లోని ఖందాల, అంకాపూర్ గ్రామాలలో బి ఆర్ఎస్ పార్టీ ము ఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించి దిశా నిర్దేశం చేశా రు. ఈనెల 24న ఆదిలాబాద్ పట్టణంలోని రామ్ లీలా మైదా నంలో చేపట్టే ఈ నిరసన కార్యక్రమంలో రైతులు కార్మిక, కర్షకు లు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ మోసపూరిత హామీలతో 420 నాయకులు అధికారంలోకి వచ్చారన్నారు. రైతులను ఆదివా సీ లను మోసం చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను కాలరాస్తున్నా రన్నారు. ఆరు గ్యారెంటీ ల హామీలలో జాప్యం చేయడమే కా కుండా సంపూర్ణ రుణమాఫీ చేయకుండా రైతులను తీవ్ర ఇక్క ట్లు గురి చేస్తుందని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించడంలో పూర్తి గా విఫలమైందని, ప్రజలకు అందాల్సిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ ప్రభు త్వం పోరాడుతూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు ఉన్న వ్యతిరేకతను ఎండగట్టడం జరుగుతుందన్నా రు.

ఈ కార్యక్రమంలో ఘంద్రత్ రమేష్, మెట్టు ప్రహ్లాద్, కుమ్రా రాజు, జగదీష్, పరమేశ్వర్, ర మణ, అప్ కం గంగయ్య, జం గు బాపు, సేడం లక్ష్మణ్, వసం త్, దేవదాస్, కడప మాధవరా వు, బట్టు సతీష్, కోస రవి, భీ మ్ రావు, సిడాం లక్ష్మణ్ తది తరులు పాల్గొన్నారు.

ప్రసూతి మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి

కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా , అక్టోబర్ 19 , (ప్రజాజ్యోతి).
జిల్లా కేంద్రంలోని పాలనాధికారి సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ అభిలాష అభినవ్

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రసూతి మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన ప్రసూతి మరణాలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

గర్భిణీ మహిళలకు పరీక్షలు నిర్వహిస్తూ రక్తహీనత, పోషకాహార లోపాలను గుర్తించి అవసరమైన వారికి ఐరన్, కాల్షియం మాత్రలు అందించాలన్నారు. పోషకాహారం పట్ల గర్భిణుల్లో అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడి టీచర్లతో గర్భిణులకు మానసిక ఆరోగ్యం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. హైరిస్క్ కేసులు ఉన్న గర్భిణులను గుర్తించి అవసరమైన చికిత్సను అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ఆసుపత్రుల వద్ద కట్టుదిట్టమైన భద్రతను కొనసాగించాలన్నారు. ఆసుపత్రిలోని సీసీ కెమెరా నిఘాలో పర్యవేక్షించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిరంతరం నియంత్రణ చర్యలు కొనసాగించాలన్నారు.

జిల్లాలో ఇప్పటివరకు నమోదైన డెంగ్యూ, ఇతర విష జ్వరాలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి రాజేందర్, వైద్యాధికారులు సురేష్, సౌమ్య, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు బం ధు కు ప్రమాదం పొంచి ఉంది

మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుబంధుకు ప్రమాదం పొంచి ఉందని, తస్మాత్ జాగ్రత్త అని ఆదిలాబాద్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న హెచ్చరించారు.

కాంగ్రెస్, బిజెపి నా యకులవి అన్నీ గ్యాస్ మాటలే నని, రై తాంగ సమస్యలను పట్టించు కోని కాంగ్రెస్, బిజెపి నాయకుల ను గ్రామాలలో నిలదీయాలని అన్నారు. సిసిఐ కేంద్ర పరిధి అంశంలో ఉన్నప్పటికీ బీజేపీ స్థానిక ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ సమస్యను ప ట్టించుకోవడంలో పూర్తిగా వి ఫలమవుతున్నారని జోగు రామ న్న ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అదిలాబాద్ రూరల్ మండలంలోని ఎంపిటిసి ల పరిధిలోగల యాపలగూడ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యక ర్తల సమావేశంలో ఆయన పా ల్గొన్నారు. ఈనెల 24 న ఆది లాబాద్ జిల్లాలో రాష్ట్ర వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతుల ప క్షాన చేపడుతున్న నిరసన సభ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా రైతుకు మద్దతుగా ప్రతి ఒక్కరూ కేటీఆర్ సభ విజయవంత చేయాల్సిందిగా దిశా నిర్దేశం చేశారు. అనంతరం జో గు రామన్న మాట్లాడుతూ స్థా నిక బిజెపి ఎమ్మెల్యే పాయల శంకర్ తన స్వలాభం కోసం బి జెపి కండువా కప్పుకొని కాంగ్రెస్ నాయకులతో రెండు నాలుకల ధోరణి కి పాల్పడు తున్నార న్నారు. భారతదేశంలోనే నా ణ్యత ప్రమాణాల్లో ఎంతో మెరు గైన ఆదిలాబాద్ పత్తి కొనుగోళ్ల పై స్థానిక బిజెపి నాయకులు నో రు మెదపకపోవడం పలు అను మానాలకు తావు తీస్తుందన్నా రు. గుజరాత్ తరహాలో ఆదిలా బాద్ పత్తికి రేటు కల్పించాలని డిమాండ్ చేశారు.6 గ్యారంటీ లతో ప్రజలను మభ్యపెట్టి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రా మాలలో కరెంటు కొలతలు రై

తు బీమా, రైతు బంధు, రుణ మాఫీ, ఫసల్ బీమా రైతులకు అందించకుండా మోసం చేస్తుం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపీ ఎన్నికల్లో ఓడిపోతుంది అన్న సర్వే తో రైతుల ఖాతాల డబ్బులు జమ చేసిన విధంగా నే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ, రైతుబంధు, రైతు బీ మా ఎందుకు రైతులకు అందించలేకపోతుందని జోగు రామ న్న ప్రశ్నించారు. 50 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని, రైతులు రోడ్లపైకి ఎక్కి నిరసన లు తెలియజేసినప్పటికీని సీ ఎం రేవంత్ రెడ్డి రైతు రుణమా ఫీ అందించడం పూర్తయిపో యిందంటూ ప్రధానికి లేఖ రాసి రైతుబంధుని ఎగగొట్టడం జరి గిందన్నారు. ఈ కార్యక్రమంలో రోకండ్ల రమేష్, ఇజ్జగిరి నారా యణ, పెందర్ గంగయ్య,దుర్గం రాంచందర్, జయరాం, మామి ళ్ళ భూమన్న తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మేరాజ్‌కు డిసిసి అధ్యక్షుడు శ్రీహరిరావు ఘన సన్మానం

నిర్మల్ టౌన్ అక్టోబర్ -19(ప్రజాజ్యోతి)
నిర్మల్ జిల్లా నుండి తొలిసారిగా న్యాయ శాస్త్రంలో పిహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పొందిన డాక్టర్ సాజిద్ మేరాజ్ ను శనివారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు బొకే ను అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ సాజిద్ మేరాజ్ న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ పొందడం జిల్లాకే గర్వకారణం అన్నారు .భవిష్యత్తులో ఇంకా రాణించాలని ఆకాంక్షించారు .డాక్టర్ మెరాజ్ తెలంగాణ హైకోర్టులో సుమారు 8 సంవత్సరాలు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూనే తన పిహెచ్ డి ని పూర్తి చేశారని ఇది

గొప్ప విషయం అన్నారు . ఇంతే కాకుండా ఆయా టీవీ న్యూస్ ఛానెల్స్ లో ఉర్దూ డెస్క్ ఇంచార్జ్ గా పనిచేసి సంబంధిత యాజమాన్యాలతో శభాష్ అనిపించుకోవడం చాలా సంతోషం అన్నారు .కెరీర్ కాలమిస్ట్ సాజిద్ ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలను కొనసాగిస్తున్నారని తెలిపారు .ఆయన రచించిన "స్టేటస్ ఆఫ్ మైనారిటీస్ అండర్ ది కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా " అనే పుస్తకం ప్రచురణలో ఉందని ,త్వరలోనే విడుదలవుతుందని కూచాడి తెలిపారు .ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా టిఎస్పిటిఏ , మేవా జిల్లా అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ ,అసోసియేట్ అధ్యక్షులు సయ్యద్ సర్ఫరాజ్ ,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్ , అనంతపేట్ ఎంపీటీసీ నేరెళ్ల అశోక్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అదిలాబాద్ పత్తికి గుజరాత్ తరహాలో ధర చెల్లించాలి

మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ పత్తికి గుజరా త్ తరహా ధర చెల్లించాలని మాజీ మంత్రి బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న డిమాండ్ చేశారు.గుజరాత్ కంటే ఆదిలాబాద్ పత్తికి తక్కు వ ధర కేటాయించడంపై స్థానిక బిజెపి ఎంపీ, ఎమ్మెల్యేలు నోరు మె

దపకపోవడం పలు అను మా నాలకు తావిస్తుందని అ న్నారు. బిజెపి కాంగ్రెస్ ప్రభు త్వాలు రైతుల ఆత్మవిశ్వాసా న్ని దెబ్బతీస్తున్నాయని, ఎన్ని కల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాన్య ప్రజాని కానికి ఇచ్చిన హామీలను అమ లు చేయడంలో పూర్తిగా విఫల మయ్యారని మాజీ మంత్రి జో గురామన్న ఆక్షేపించారు. బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈనెల 24 న జిల్లా కేం ద్రంలో నిర్వహించనున్న సభకు హాజరు కానున్న నేపథ్యంలో ఊరు వాడా పార్టీ నేతలు విస్తృతంగా పర్యటిస్తున్నారు. గ్రామా ల్లో ప్రత్యేకంగా సన్నాహక స మా వేశాలు ఏర్పాటు చేసి కెటి ఆర్ సభ జయప్రదమయ్యేలా ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ జైనథ్ మండలం లోని సత్నాల గ్రామా ల్లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశాల్లో బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న పా ల్గొని శ్రేణులకు దిశా నిర్దేశం చే శారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడు తూ ప్రభుత్వ విధానాలతో సా మాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపాల్సిన బాధ్యత ప్రధాన ప్రతిపక్షంపై ఉందన్నారు. ఇందులో భాగం గానే కెటిఆర్ జిల్లలో పర్యటించి సభ నిర్వహించనున్నట్లు తెలి పారు. రైతులకు రుణమాఫీ, రై తు భరోసా వంటి పథకాల విష యంలో ప్రభుత్వం తీరని అ న్యాయం చేస్తోందన్నారు. ఫస ల్ బీమా గురించి గతంలో ప్ర శ్నించిన ఎమ్మెల్యే పాయల్ శం కర్ ప్రస్తుతం నోరు మెద పక పోవడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. అత్యంత నాణ్య మైన ఆదిలాబాద్ పత్తికి గుజ రాథ్ కంటే తక్కువ ధర చేల్లిస్తు న్నా ఎంపీ నగేష్, ఎమ్మెల్యేలు స్పందించకపోవడం దారుణ మని అన్నారు. బీఆర్ఎస్ హాయంలో ప్రగతి పథంలో సాగి న తెలంగాణ ప్రస్తుతం తిరోగ మన బాటలో నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస సౌకర్యాలు లేక ప్రజలంతా ఇక్కట్లకు గురవుతున్నారని అన్నారు. అన్నదాతలకు న్యా యం జరిగేంత వరకు వారికి అండగా నిలుస్తామని, ప్రభు త్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో రైతు సమన్వయ జిల్లా అ ధ్యక్షులు రోకండ్ల రమేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఇజ్జగిరి నా రాయణ, మార్కెట్టి గోవర్ధన్, పెం దూర్ భరత్, గంగయ్య, విజ య్ సెట్, లక్ష్మణ్, రేణుక భా య్, శ్రీరామ్, పుచ్చన్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జెవిఎన్ఆర్ హై స్కూల్ లో జిల్లాస్థాయి కళా ఉత్సవ్ కార్యక్రమం

నిర్మల్ టౌన్ అక్టోబర్-19 (ప్రజాజ్యోతి)
నిర్మల్ పట్టణం లోని జెవిఎన్ఆర్ హై స్కూల్ శాంతినగర్ నిర్మల్ యందు ఘనంగా జిల్లాస్థాయి కళా ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కళల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని, కలలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు ఏ కలలో నైపుణ్యం ఉంటుందో దానిని సాధన చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయిలో పాల్గొని జిల్లా పేరును నిలపాలని తెలిపారు. ప్రథమ స్థానంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు జానపద గీతాలు, జానపద నృత్యాలు, చిత్రలేఖనం, సంగీత వాయిద్యం, ఏకపాత్రాభినయం, కథ రచన వంటి అంశాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ నర్సయ్య , సిద్ధ పద్మ, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ వినోద్, పాఠశాల ప్రిన్సిపల్ మణి కుమారి, న్యాయ నిర్ణేతలు నవ్య నాగరాజు విశ్వనాథ్ వర్మ పోతన్న రఫిక్ ఎర్రన్న దేవి ప్రియ వనజ వివిధ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

అలంపూర్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 19:
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఐఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి రాజు, రేపల్లె దేవదాసు, జీకే ఈదన్న తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు

శనివారం పార్టీ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25న శుక్రవారం రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత కన్వెన్షన్ హాల్లో జిల్లా మహాసభలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో ఉన్న పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. గడిచిన మూడు సంవత్సరాల ఉద్యమాన్ని సమీక్షించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ హాజరవుతున్నట్లు తెలిపారు. కరపత్రం విడుదల చేసిన వారిలో సిపిఎం పార్టీ అలంపూర్ మండల కార్యదర్శి జికె ఈదన్న, టౌన్ కార్యదర్శి వెంకటస్వామి, పార్టీ సభ్యులు నరసింహ, నాగరాజు, అయ్యప్ప, భూపాల్, చెంచన్న తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలోగర్భిణీ స్త్రీ కి రక్తదానం

మానవసేవే మాధవసేవ జిల్లా ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్19:
నారాయణపేట జిల్లా కేంద్రం గవర్నమెంట్ హాస్పటల్ లో అంజమ్మ అనే డెలివరీ పేసెంట్ కి బింవే బ్లడ్ కావాలని డాక్టర్స్ నిర్ధారించగ కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ని సంప్రదించగ వెంటనే స్పందించిన నారాయణపేట జిల్లా ఫౌండేషన్ మెంబెర్స్ సాయికుమార్ తో రక్తదానం చేపించారురక్తదానం మహాదానం అంటూ మానవత్వంతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన సాయికుమార్ కు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదములు. ప్రవీణ్ మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన యువతీ యువకులు ప్రతి

మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలనీ తెలిపారు. యువశక్తి ఫౌండేషన్ తరుపున నారాయణ పేట జిల్లాలో ఎక్కడ బ్లడ్ అవసరం ఉన్న స్పందించి సమయానికి ఇస్తున్నాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, డైరెక్టర్ గణేష్, రాకేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర నాయకుడిని సన్మానించిన - రాష్ట్ర దళిత జర్నలిస్ట్ ఫోరమ్

గద్వాల్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 19: జోగులాంబ గద్వాల జిల్లా దళిత జర్నలిస్టు రాష్ట్ర నాయకులు కె.విజయ భాస్కర్ ను దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జాన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జాన్ మాట్లాడుతూ,రాష్ట్ర దళిత జర్నలిస్ట్ చైతన్య సభ విజయవంతం అయ్యేందుకు,సభా

కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు దగ్గరుండి పలు సేవలను అందించిన జర్నలిస్ట్ విజయ్ భాస్కర్ నుఅభినందించారు.జర్నలిస్టులకు పలు సేవలు అందించారని తెలిపారు. దళిత జర్నలిస్టులను ఒక తాటి పైకి తీసుకొచ్చి సమస్యలపై కృషి చేయాలనికొరారు.ప్రభుత్వం కల్పించే అన్ని పథకాలు దళిత జర్నలిస్టులకు ప్రత్యేకంగా వర్తింపజేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానన్నారు.ప్రతి జర్నలిస్టుకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఆరోగ్య బీమా,తదితర వాటిని కల్పించే వరకు నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటన్న, సలహా దారుడు రంజిత్, దళిత జర్నలిస్ట్ ఫోరమ్ సభ్యులు తిరుమలేష్,రజనీకాంత్, గోపాల్,నడిగడ్డ బహుజన సేన జిల్లా అధ్యక్షుడు దానయ్య,రాముడు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలి:బిస్పీ గద్వాల ఇన్చార్జి బండారి ఎస్.రాజ్

జీవో -29 వెనక్కి తీసుకున్నకే పరీక్ష నిర్వహించాలి

గద్వాల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):
గ్రూప్ -1మెయిన్స్ పరీక్షను రీ షెడ్యూలు చేయాలన్న అభ్యర్థుల డిమాండ్ ను పరిశీలించకుండా ఈనెల 21కు ప్రభుత్వం ఎగ్జామ్ నిర్వహిస్తాం అనడం మూర త్వమని బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్.రాజ్ అని అన్నారు.గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 31వేలమంది వరకు క్వాలిఫై అయితే 34 వేల మందిని మెయిన్ పరీక్షకు ఎలా అనుమతిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గ్రూప్ వన్ మెయిన్ కు సంబంధించి దాదాపు 22 కేసులు కోర్టులో ఉన్నప్పటికీ ప్రభుత్వం మొండిగా పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పడం అవివేకమన్నారు.జీవో 29 రాజ్యాంగ విరుద్ధం,ప్రభుత్వ జీవో వెనక్కి తీసుకున్న తర్వాతే పరీక్ష నిర్వహించాలి,కోర్టులో కేసులు ఉన్న,ప్రభుత్వం పట్టించుకోకుండా పరీక్ష నిర్వహిస్తున్నడం బాధాకరం. అన్ని కేసులు పూర్తయ్యాకే ఎగ్జామ్ నిర్వహించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మల్దకల్ మండల అధ్యక్షుడు ఉల్లిగడ్డల గోవిందు, ప్రధాన కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడల్లో విద్యార్థులు,యువత

రాణించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.శనివారం సి.యం.కప్ -2024 టార్చ్ ని సంగాల పార్క్ వద్ద వెలిగించి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,ఎస్పీ తోట శ్రీనివాస రావు,గద్వాల్ శాసనసభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.టార్చ్ ర్యాలీ పెద్ద సంఖ్యలో హాజరైన యువత సంగాల పార్క్ నుండి గద్వాల్ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం కప్ 2024 పై అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ నుండి ఒలింపిక్స్ వంటి పోటీలకు క్రీడాకారులు ఎంపిక కావాలంటే గ్రామ స్థాయిలోనే టాలెంట్‌ను గుర్తించడం అవసరమని పేర్కొన్నారు.సీఎం కప్ కార్యక్రమం ద్వారా గ్రామ,మండల, జిల్లా స్థాయిలో మంచి నైపుణ్యత పొందిన క్రీడాకారులను ఎంపిక

చేసి రాష్ట్రస్థాయిలో,అంత రాష్ట్ర స్థాయిలో ఒలింపిక్స్ లో వెళ్లే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇటీవల ఒలింపిక్స్ లో పాల్గొన్న నిఖిత జరీన్,టి20 క్రికెట్ వరల్డ్ కప్ విజేత మహమ్మద్ సిరాజ్ వంటి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డిఎస్పీ స్థాయిలో నియామకాలు ఇవ్వడం జరిగిందన్నారు.క్రీడలు ఇప్పుడు కేవలం ఆటలు మాత్రమే కాకుండా,ఒక ప్రొఫెషనల్ కెరీర్ గా మారుతాయన్నారు.మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో,శారీరక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని, క్రీడలు వ్యక్తి ఎదుగుదలలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు.క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికంగా దృఢంగా ఉంటామన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, క్రీడలు ఒక వ్యక్తి శారీరక ఆరోగ్యం,మానసిక దృఢత్వాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు. క్రీడల్లో ప్రావీణ్యం ఉన్నవారికి పోలీస్ శాఖలో ప్రవేశించడం సులభం,ఎందుకంటే శారీరక ఆరోగ్యం,మానసిక బలాన్ని కలగలిపితేనే ఈ రంగంలో సవాళ్లను అధిగమించగలమని అన్నారు.సీఎం కప్ ద్వారా గ్రామస్థాయి నుంచి ఎంపికవుతున్న యువ క్రీడాకారులు,రాష్ట్ర,జాతీయ స్థాయిలో గెలుపొందే అవకాశాలను పొందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందన్నారు. గద్వాల శాసనసభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ,సీఎం కప్-2024 ప్రధానంగా గ్రామాల్లో, మండలాల్లో,జిల్లాలో క్రీడలో ప్రతిభావంతులను గుర్తించి, ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించబడుతున్నాయని అన్నారు.మండల,గ్రామ,జిల్లా స్థాయిల్లో ప్రతి క్రీడాకారుడికి తగిన అవకాశాలు పొందేలా చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలలో గద్వాల చెందిన క్రీడలు క్రీడాకారులు సెలెక్ట్,అలాగే రాష్ట్రం నుండి ఒలంపిక్ లో జరగబోయే క్రీడల్లో కూడా గద్వాల ప్రాంతానికి చెందిన క్రీడాకారులు ఎంపిక కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,బెటాలియన్ డి.ఎస్.పి రఘునాథ్ చౌహాన్, జిల్లా క్రీడా అధికారి బి.యస్ ఆనంద్, అధికారులు క్రీడాకారులు, పాల్గొన్నారు.

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

పథకాలని, బ్యాంకర్లు అందరూ సీరియస్ గా ద్రుష్టి సారించాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో

శనివారం బ్యాంకర్లతో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల నమోదు,ఎస్టీ, ఎస్సి కార్పొరేషన్ రుణాల పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు.ఇవి చాలా ముఖ్యమైన పథకాలని, బ్యాంకర్లు అందరూ సీరియస్ గా ద్రుష్టి సారించాలని సూచించారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని,వారందరికీ ఈ బీమా పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఖాతాదారు ఇంటికి వెళ్లి వారికి ఈ బీమా పథకాలను వివరించి, నమోదు చేసుకునేలా చేయాలన్నారు.ప్రతి గ్రామ పంచాయతిలో పంచాయతి కార్యదర్శితో సమన్వయం చేసుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే రూ.2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ.2 లక్షల భీమా వస్తుందని అవగాహన కల్పించాలన్నారు.అయితే, బ్యాంకర్లు స్పందిస్తూ ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభించామని బదులిచ్చారు.ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 2018-19 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ ద్వారా మంజూరు అయిన 58 సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు ఏంటని బ్యాంకర్లను,ఎస్సీ కార్పొరేషన్ ఈడీని ప్రశ్నించారు.ఆయా రుణాలు వేగంగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లబ్దిదారుని వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు తెలుసుకుని బ్యాంకర్లతో కలిసి పరిష్కారం దిశగా పని చేయాలన్నారు.డ్యూయల్ అకౌంట్ తెరవని లబ్దిదారునికి వెంట ఉండి అకౌంట్ ఓపెన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గిరిజనుల ఆర్థికాభ్యున్నతికి 80 శాతం రాయితీపై ప్రభుత్వం ఏటా ట్రైకార్ ట్రైబల్ కార్పొరేషన్) రుణాలు కేటాయిస్తుందని, అందులోభాగంగా జిల్లాలో ఇంకా పెండింగ్ లో ఉన్న రుణాలను గ్రౌండింగ్ చేయించే విధంగా దగ్గరుండి చర్యలు తీసుకోవాలని గిరిజన శాఖ అధికారిని ఆదేశించారు.

పీఎంఈజీపీ రుణాలను యువత వినియోగించుకోవాలి

ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు.

నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు.యువత ఎవరైనా సేవా,పరిశ్రమిక రంగంలో రాణించేందుకు ఆసక్తి ఉంటే పీఎంఈజీపీ పథకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.పీఎంఈజీపీ కార్యక్రమం కింద అర్హులైన వారు వివిధ రకాల వ్యాపార యూనిట్లు పెట్టేవారికి గ్రామీణ 35శాతం వరకు సబ్సిడీ అందుతుందని చెప్పారు.ఎవరైనా యూనిట్లు పెట్టడానికి సిద్ధంగా ఉంటే జిల్లా కలెక్టరేట్ లోని ఇండస్ట్రీస్ శాఖ అధికారి నగేష్ (8332904444) ను లేదా లీడ్ బ్యాంకు మేనేజర్ సంప్రదించాలని సూచించారు.సమావేశంలో డీఆర్డీవో పీడీ ఉమాదేవి, గిరిజన శాఖ అధికారి నుషిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్,లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే,ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ నగేష్,బ్యాంకర్లు,తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వానికి ప్రజల్లో విశేష స్పందన

బిజెపి నాయకులు వేముల నరేందర్రావు,డి.నారాయణ

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):
బిజెపి సభ్యత్వానికి ప్రజల్లో విశేష స్పందన ఉందని జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ వేముల నరేంద్రరావు,జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఇందిరాపార్కు దగ్గర ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ వేముల నరేంద్రరావు జిల్లా అధ్యక్షుడు డి.నారాయణలు మాట్లాడుతూ బిజెపి సభ్యత్వానికి ప్రజలు నీరాజనం పలుకుతున్నారని..తండాలు గ్రామాలు,పట్టణాల్లో యువకులు, మహిళలు, రైతులు బిజెపిలో స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని ఇప్పటికే వనపర్తి జిల్లాలో సభ్యత్వం 15 వేలకు చేరిందని, మరి కొన్ని రోజుల్లో ఈ సంఖ్య రెట్టింపు అవుతుందని అన్నారు.కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే శ్రీరామరక్షగా ప్రజలు భావిస్తున్నారని,అందువల్లనే సభ్యత్వానికి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్,ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,ఎస్టి మోర్చా ఉపాధ్యక్షులు లాల్ సింగ్ నాయక్,లాలు నాయక్, శంకర్ నాయక్,ఎస్టీ మోర్చా టౌన్ అధ్యక్షులు శంకర్,లింగేశ్వర నాయక్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రాజు, మరియు బిజెపి సీనియర్ నాయకులు మరియు యువత పాల్గొన్నారు.

మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి: కృష్ణవేణి

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కేతూరి కృష్ణవేణి డిమాండ్ చేశారు.శనివారం వనపర్తి ఆఫీసులో జరిగిన సమావేశంలో

మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి పదవి చేపట్టి 11 నెలలు గడిచిన మహిళలకు రూ. 2500 హామీ అమలు చేయలేదన్నారు. లబ్ధిదారు రూ. 500 చెల్లించండి గ్యాస్ సిలిండర్ పొందే సౌకర్యం కలిగించాలన్నారు.ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కలిగించినా సీట్లు ఉండటం లేదన్నారు.పెరిగిన రద్దీకి అనుగుణంగా అదనంగా బస్సులు నడపాలన్నారు.పావలా వడ్డీకే మహిళలకు రుణాలు ఇవ్వాలన్నారు. ఆడపిల్లలపై అత్యాచారాలు దాడులు కొనసాగుతూనే ఉన్నాయని అరికట్టాలన్నారు.హత్యలు,అత్యాచారాలు,దాడుల పై కేసులు నమోదు చేస్తున్న శిక్షలు పడటం లేదన్నారు.మహిళ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు.వితంతువులు దరఖాస్తు చేసుకొని మూడేళ్లు అవుతున్న ఆసరా పింఛన్లు ఇవ్వటం లేదన్నారు.స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టం తెచ్చినా అమలు చేయడం లేదన్నారు.మహిళలు ఆడపిల్లలు ఇంటా బయట వివక్షకు గురవుతున్నారని ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.మహిళలకు ఎవరికి అన్యాయం జరిగిన సంఘటితంగా పోరాడాలని,అందుకు మహిళా సంఘాలను బలోపేతం చేసుకోవాలన్నారు.మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు పి కళావతమ్మ, పట్టణ కమిటీ అధ్యక్షురాలు జయమ్మ, కో కన్వీనర్లు శిరీష,భూమిక తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన

అలంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 19: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం లింగనవాయి గ్రామంలోనీ న్యూ ప్లాట్స్ కాలనీలో రోడ్డు రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తూ సిపియం పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు.రోడ్డు సరిగా లేకపోవడంతో కాలనీవాసులు

అనేక ఇబ్బందులు పడుతున్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసి రోడ్డు వేయాలని వర్షపు నీటిలో నాట్లు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోజు పంట పొలాలకు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు తిరుగుతూ వ్యవసాయ పనులు నిమిత్తం నిత్యం రద్దీగా ఉంటుంది.మోకాళ్ళ లోతు గుంతలు పడడంతో వృద్ధులు చిన్నపిల్లలు మహిళలు అనేకమార్లుగా కింద పడిన సందర్భాలు ఉన్నాయని వాపోయారు. గతంలో అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన సమస్యను మాత్రం పూర్తిస్థాయిలో తీర్చడం లేదని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు జి కే ఈదన్న వారితో కలిసి నిరసన తెలిపారు. ప్రభుత్వం అధికారులు స్పందించి ఇప్పటికైనా రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.
నిరసన చేసిన వారిలో కాలనీవాసులు లోకేష్, స్వాములు, రజియాబి, నజీర్ అహ్మద్, రహీం, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

అనుమానాస్పదముగా గర్భిణీ స్త్రీ మృతి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్19:
నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని నిడ్జింత గ్రామంలో గర్భిణీ స్త్రీ మృతి చెందిన సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్ లాల్ తెలిపారు.

గ్రామానికి చెందిన బొనపాటి స్వాతి(23) ఏడు నెలల గర్భవతి.ఆమె మృతి చెందిన సంఘటన పై అనుమానం ఉన్నట్లు మృతురాలి తండ్రి కావాలి రాములు పిర్యాదు చేయాగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు,ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై రాంలాల్ తెలిపారు.

తడి చెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన అవసరం

- శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి
- ఘన వ్యర్థాల నిర్వహణ ఎక్స్ పో ను ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్
- సాంకేతిక సహకారం అందజేయడానికి 10 స్టాళ్ళ ఏర్పాటు

వరంగల్ సిటీ, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి): తడి చెత్తను ఎరువుగా మార్చడంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని వరంగల్ (పశ్చిమ) నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం నగరంలోని ఎస్వీపీ రోడ్ లోని వెంకటేశ్వర గార్డెన్ లో బల్దియా ఆధ్వర్యంలో అస్కి(అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా) సహకారంతో ఏర్పాటు చేసిన బల్క్ ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీ అండ్ ప్రాసెస్ కార్యక్రమానికి ఎమ్మెల్యే, మేయర్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఏర్పాటు చేసిన సాంకేతికత (అవగాహన) స్టాళ్లను ప్రారంభించి ఆయా కంపెనీలు రూపొందించిన, యంత్రాల ద్వారా ప్రదర్శించిన సాంకేతిక పద్ధతులను పరిశీలించి, వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తడి చెత్తను సమర్థవంతంగా నిర్వహించడంపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలో నగర ప్రజలు అవగాహన కల్పించుకొని స్వచ్ఛ వరంగల్ గా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా ఆసుపత్రులు, హోటల్లో, అపార్ట్మెంట్ లలో ప్రతిరోజు వెలువడే బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను యంత్రాల ద్వారా ఎరువుగా, బయోగ్యాస్, విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రక్రియను ఈ ఎక్స్పోలో తెలుసుకొని వాటిని వినియోగించుకుని ఆర్థిక లాభాలు పొందాలని కోరారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిన విధంగా వరంగల్ నగరాన్ని స్వచ్ఛ నగరం పచ్చ నగరంగా తీర్చిదిద్దంలో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో అస్కీ సహకారంతో తడి చెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు నగరం నుండి వెలువడే 230 టన్నుల బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలు, ఇంటింటి నుండి వెలువడే తడి చెత్తను కంపోస్ట్ చేసే యంత్రాల ద్వారా ఎరువుగా మార్చే ప్రక్రియను దేశంలోని వివిధ ప్రముఖ కంపెనీలు నిర్వహించిన ప్రదర్శనపై ఆసుపత్రులు, హోటళ్ళు, అపార్ట్మెంట్ ల యజమానులు అవగాహన కల్పించుకొవాలన్నారు. గ్రేటర్ వరంగల్ నగరంలో రెండు ద్వితీయ ట్రాన్స్ఫర్ స్టేషన్లు, డ్రై రిసోర్స్ సెంటర్ ల ద్వారా ప్రతిరోజు ఇంటి నుండి చెత్త సేకరించడం జరుగుతుందన్నారు. దీనికి తోడుగా రాంపూర్ డంపింగ్ యార్డ్ లో బయోమైనింగ్, అమ్మవారిపేటలో ఫికల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్వహిస్తున్నామన్నారు. నగర ప్రజల భాగస్వామ్యంతోనే తడి పొడి చెత్తను సమర్థవంతంగా నిర్వహించి ఎరువుగా మార్చుకోనుటకు బల్దియా ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి స్వయం సహాయక సంఘాల సభ్యులను, కాలనీ అసోసియేషన్ లను భాగస్వాములు చేస్తూ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్ల సహకారంతో తడి చెత్త, ఆర్గానిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. నగరంలోని పార్కులలో విండో కంపోస్ట్, నర్సరీల లోని వేస్టేజ్ ద్వారా వర్మి కంపోస్ట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంటింటి నుండి తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించుటకు బల్దియా ద్వారా డస్ట్ బిన్ లను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వివిధ కంపెనీల ద్వారా తడి చెత్తను కంపోస్ట్ ప్రక్రియపై యంత్రాల ద్వారా వివరించడం జరిగిందని, అందులో అత్యున్నతమైన యంత్రాలను కొనుగోలు చేసి అమలు చేయడం జరుగుతుందన్నారు. బల్క్ ఆర్గానిక్ వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ సక్రమంగా అమలు చేసి పర్యావరణానికి, సమాజానికి మేలు చేసే ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. గృహాల్లో బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను అక్కడే ఎరువుగా మార్చుకునే పద్ధతిపై వప్రా కంపోస్టింగ్ కంపెనీ ప్రతినిధులు రూపొందించిన యంత్రం ద్వారా మెన్యూర్ (ఎరువు) మార్చుకునే విధానాన్ని ఆచరణాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను ఎరువుగా మార్చే క్రమంలో వారు రూపొందించిన విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, మానస రాంప్రసాద్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎస్ఈ లు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, బయలజిస్ట్ మాధవరెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, ఏం హెచ్ ఓ డా రాజేష్, అస్కీ ప్రతినిధులు రాజ్ మోహన్, అవినాష్ ప్రతిభ, పలు కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

రాయపర్తి మండలం అక్టోబర్ 19 ప్రజా జ్యోతి.మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అనిఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం రాయపర్తి మండలం, మైలారం గ్రామంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మత్స్యశాఖ అధికారులతో కలిసి చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం 100% ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి తెలిపారు,అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు,నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు. మండలంలోని 83 గ్రామాల చెరువుల్లో 83 లక్షలు చేపలను విడువనున్నట్లు తెలిపారు. చేపలలో మూడు రకాల చేపలను చెరువులు విడుస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చెరువులో నాలుగు లక్షల 50 వేల చాప పిల్లలను విడుదల చేయనున్నట్లు తెలిపారు. మత్స్యకారుల కోసం ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. చెరువులు చేప పిల్లల అభివృద్ధి చేసుకొని మత్స్య కారులు లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే వెంట మత్స్యశాఖ అధికారులు ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ మత్స్యశాక అధికారి నాగమణి, హరీష్, సునీత, యశ్వంత్ ,సదానందం, అరిఫ్ పాషా,బ్లాక్ అధ్యక్షులు హమ్మ నాయక్,మండల పార్టీ అధ్యక

కల్లుగీత వృత్తిదారులకు 560 జీవోను అమలు చేయాలి

* జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వీరస్వామి.

రాయపర్తి మండలం అక్టోబర్ 19 ప్రజాజ్యోతి మండలంలోని అనగానే గూడెం గ్రామంలో కల్లుగీత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో 67వ రాష్ట్ర కలుగీత కార్మికుల సంఘం సమావేశం నిర్వహించారు. సందర్భంగా జెండా ఆవిష్కరణను భావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెరుగు వీరస్వామి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సందర్భంగా వారి డిమాండ్లను తెలిపారు.మీరా కేబుల్ టూరిజం శాఖలను తొలగించి టాడీ కార్పొరేషన్ కు అప్పగించాలి.తాటి చెట్టు పైనుంచి పడి ప్రమాద వశాత్తు చనిపోయిన కుటుంబాలకు పది లక్షల ఎక్స్‌గ్రషియా వర్తింపజేయాలి.తాత్కాలిక వికలాంగులకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియో అందించాలి.రాష్ట్ర బడ్జెట్లో గీతా కార్మికుల సంక్షేమానికి 5000 వేల కోట్లుకేటాయించాలి. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాలు స్థలాన్ని చెట్లు పెంచడానికి కేటాయించాలీ.కల్లుగీత కార్పొరేషన్ నుండి చనిపోయిన వ్యక్తులకు కుటుంబా లకు 50 వేల రూపాయలు అంతిమ సంస్కారాలకు అందిచాలి. సొసైటీ అధ్యక్షునిగా బాలగాని చిన్న బిక్షపతి గౌడ్, ఉపాధ్యక్షునిగా కోలయాకయ్య గౌడ్, కార్యదర్శిగా బాలగాని శ్రీనివాస్ గౌడ్, ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు బొల్లె యాదగిరి గౌడ్, డైరెక్టర్లుగా పెద్ద బిక్షపతి గౌడ్, రాంపల్లి వీరయ్య గౌడ్, పెరిక వేడు మాజీ సొసైటీ అధ్యక్షులు ముంజ గౌడ్, పెద్దమనిషి నారగోని సాంబయ్య గౌడ్, బూర్గుల వెంకట్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని భౌతిక దేహానికి పిఎ సి ఎస్ చైర్మన్ నివాళి

* 4 వేలు ఆర్థిక సహాయం అందజేసిన కొడగాని రాజేష్ ఖన్నా

వర్ధన్నపేట అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి): వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేగుల విరమల్లు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పాక్స్ చైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 4 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పాక్స్ చైర్మన్ తో పాటు పరామర్శించిన వారిలో తాళ్ళపెల్లి యాదగిరి, రాజేంద్రప్రసాద్, కమ్మగోని సాంబమూర్తి, సోల్తీ రాజబాబు, దోమ్మటి శంకరి, కారోబార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రాయపర్తి మండలం అక్టోబర్ 19 ప్రజాజ్యోతి. రాయపర్తి మండలం గన్నారం గ్రామంలోరడపాక వెంకటయ్య ఇటీవలే మరణించగా తమ వంతు సహకారంగా మానవత దృక్పథంతో వారి కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం అందజేసిన రాజిడి గజేందర్ రెడ్డి శనివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ తదితరు సభ్యులు పాల్గొన్నారు.

కే సముద్రం సిపిఎం మండల పార్టీ కమిటీ ఎన్నిక ..

సిపిఎం మండల పార్టీ కార్యదర్శి గొడిశాల వెంకన్న

కేసముద్రం ,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి): కేసముద్రం మండల కేంద్రం, హరిహర గార్డెన్స్ లో, సిపిఐ(ఎం) పార్టీ 6వ, మహాసభలు శుక్రవారం రాత్రి జరిగింది. ఈ మహాసభలకు జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులుగుణగంటి.రాజన్న పాల్గొన్నారు నూతన మండల కమిటీ 14 మందితో ఏర్పడింది, మండలప్రధాన కార్యదర్శిగా గోడిశాల వెంకన్న ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండలం సిపిఎం పార్టీ కార్యదర్శిగా ఎంపిక చేసిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీకి మండల కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే కాలంలో మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో పార్టీని విస్తరింప చేస్తానని మండలంలోని ప్రజలు కార్మికులు, రైతుల సమస్యలపై ముందంజలో ఉంటానని తెలిపారు.మండల కమిటీ సభ్యులుగా మార్తినేని. పాపారావు, బొబ్బల. యాకూబ్ రెడ్డి, మోడెం. వెంకటేశ్వర్లు, జల్లే జయరాజ్, తాడబోయిన. శ్రీశైలం , కావటి.నరసయ్య, చాగంటి కిషన్, జాటోత్ వెంకన్న, నీరుటి జలంధర్, చందా వెంకన్న, అల్పుగొండ సావిత్ర, సోమరపు ఎల్లయ్య, పొన్నాల జ్యోతి కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

కేసముద్రంలో కొలువుదీరిన శ్రీధర్మశాస్త

* కొలిచిన వారికి కొంగుబంగారం
* 2022, ఫిబ్రవరి 07 రథసప్తమి రోజున దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన
* రాష్ట్రంలో ఏకశిలతో 18 మెట్లున్న రెండో దేవాలయం
* నిత్య గణపతి హోమం
* ప్రతి మాసంలో ఉత్తర నక్షత్ర మహా పడిపూజ
* స్వామివారి సేవలో తరలిస్తున్న భక్తులు
* ఆధ్యాత్మికతతో విలసిల్లుతున్న ఆలయం

కేసముద్రం , అక్టోబర్ 19.(ప్రజా జ్యోతి): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి రోడ్ లో గల శ్రీ ధర్మశాస్త అయ్యప్ప దేవాలయం దైవచింతనకు మారుపేరైన అయ్యప్ప భక్తులు రోజుకు అధికమవుతున్నారు స్వామివారిని కొలుస్తూ భక్తులు కోరిన కోరికలు తీరుతుండడంతో పాటు కుటుంబాలుసుఖశాంతులతో ఉండాలని శ్రీ ధర్మశాస్త అయ్యప్ప దేవాలయంలో నిత్య పూజలు నిత్య గణపతి హోమంతో పరిఢవిల్లుతుంది.

2019 లో శంకుస్థాపన

కేసముద్రం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి 2019 ఫిబ్రవరి 6న మహబూబాబాద్ అయ్యప్ప దేవాలయ ప్రధాన మంత్రి సంజీవ నంబూద్రి చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి అధ్యక్షు లుగా ఓలం చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి కోశాధికారిగా బోగోజు నాగేశ్వర చారి వ్యవహరిస్తూ కమిటీ ఏర్పాటు చేశారు గ్రామ పెద్దలు పలువురు రాజకీయ నాయకులు దాతల సహకారంతో మూడేళ్ల పాటు దేవాలయం నిర్మాణం కొనసాగింది. ప్రారంభమైన మూడేళ్లలోనే రూ .2.20 కోట్ల విరాళాలతో ఎన్నో విశేషాలతో దేవాలయ నిర్మాణం చేయడం అనతి కాలంలోనే ప్రాచుర్యం పొందడం విశేషం.2022 ఫిబ్రవరి 7 రథసప్తమి రోజున కేరళ రాష్ట్రం శబరిమల ప్రధాన తాంత్రి మహేష్ మోహన్, మాజీ మేల్ శాంతి మనోజ్ నంబూద్రి ఆధ్వర్యంలో శ్రీధర్మశాస్త అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహ ప్రతిష్ట శిఖర ధ్వజస్తంభ ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టాపన అనంతరం అప్పటి రాష్ట్ర గిరిజన , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, అప్పటి ఎంపీ ,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, అప్పటి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గాయత్రీ గ్రానైట్స్ వారి సౌజన్యంతో ప్రథమ వార్షికోత్సవం

గాయత్రి గ్రానైట్స్ వారి సౌజన్యంతో ఘనంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. దేవాలయ ధ్వజస్తంభానికి రూ. 18 లక్షలతో పంచలోహంతో తాపడం చేశారు. ఏకశిలా పదు నెట్టాంబడి పై పంచలోహ తాపడానికి 54 మంది భక్తుల నుండి రూ.33, 333 చొప్పున విరాళాలు సేకరించారు.

ఆలయ విశేషాలు

శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ నిర్మాణంలో ఏకశిలా పదు నెట్టాంబడి 18 మెట్లను ప్రతిష్టించడం ఒక విశేషం.. రాష్ట్రంలో ఏకశిలా పదు నెట్టాంబడి తో రెండవదేవాలయముగా గుర్తింపు.. కేరళ రాష్ట్రం శబరిమల దేవస్థానం తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ దేవాలయంలో శ్రీ చక్ర యంత్రంపై పదు నెట్టాంబడి ప్రతిష్టించడం ప్రత్యేకతను సంచరించుకుంది. ఈ దేవాలయంలో ప్రతి మాసంలో స్వామివారి జన్మ నక్షత్రమైన ఉత్తర నక్షత్రానికి మహా పడిపూజ నిర్వహిస్తున్నటువంటి ఏకైక దేవాలయం ఇదే. దేవాలయ ప్రధాన తంత్రీ వర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ్ పొట్టి ఆధ్వర్యంలో ప్రతిరోజు నిత్య గణపతి హోమం, ప్రతి బుధవారము స్వామివారికి ఉదయం అభిషేకము సాయంత్రం భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయానికి అనుబంధంగా ఉన్న అయ్యప్ప అన్నదాన సేవా సొసైటీ ఆధ్వర్యంలో 12 ఏళ్లుగా అయ్యప్ప దీక్షల సమయంలో నిత్య అన్నదానం చేస్తున్నారు.

మహిమాన్వితమైన దేవాలయం బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ్ పొట్టి: దేవాలయ ప్రధాన తంత్రవర్యులు

శబరిమల దేవస్థానం మాదిరిగానే శ్రీ చక్ర యంత్రం ఏకశిలా నెట్టాంబడిఉన్న ఈ దేవాలయం ఎంతో మహిమాన్వితమైనది. కొలిచిన వారికి కొంగు బంగారంగా స్వామివారు భక్తుల బాధలను తీరుస్తున్నాడు. కార్తిక మాసం మెదలుకొని స్వామివారికి మకర సంక్రాంతి వరకు మండల కాల పూజలు చివరి రోజున అగ్నిగుండంలో అయ్యప్ప దీక్ష దారులు నడవడం అనంతరం మహా పడిపూజ నిర్వహించడం జరుగును.

రైతులకు రైతు భరోసా పథకం ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

* సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల రాజీనామా చేయాలి
* బీఆర్ఎస్ నాయకులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి,గంధమల్ల నరేందర్

బచ్చన్నపేట అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): రైతులకు రైతు భరోసా పథకం ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బచ్చన్నపేట బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి,బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్ లు అన్నారు. శనివారం బచ్చన్నపేట లో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి పదవులకు రాజీనామా చేయాలన్నారు.గతంలో ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను తెలంగాణ రైతులకు రెండు పంటలకు రైతు బందు పథకం ఇవ్వడం జరుగుతుంది మూడు పంటలకు ఎందుకు ఇవ్వరు అని మాట్లాడం జరిగిందన్నారు.ఈ వర్షాకాలం సీజన్ పంటకు రైతు భరోసా ఇవ్వలేం అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెంటనే రైతులకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని కేసీఆర్ ప్రవేశపెట్టినటువంటి అప్పటి రైతుబంధు పథకాన్ని ప్రారంభించినప్పటి ఏ సీజన్లో కూడా రైతు బందు రైతు బీమా పథకం ఆపలేదని వారన్నారు అన్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించండి

* పరకాల ఏసిపి కిషోర్ కుమార్

దామెర, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి): స్టేషన్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం దామెర పోలీస్ స్టేషన్ ను పరకాల ఏసిపి కిషోర్ కుమార్ వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ కు వచ్చిన ఏసిపి కి స్టేషన్ అధికారులు, సిబ్బంది గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలికారు. అనంతరం సన్నిహిత కౌంటర్ లో ఫిర్యాదుల స్థితి ని అడిగి తెలుసుకొని, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. ఫిర్యాదు ను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని పోలీస్ సిబ్బందికి ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు, ఎస్సై కొంక అశోక్, ఏఎస్సై లు రమేష్, యాకయ్య, హెడ్ కానిస్టేబుల్ లు, కానిస్టేబుల్ లు, హోంగార్డ్ లు పాల్గొన్నారు.

నిరుపేద పద్మ బ్రాహ్మణ కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందించాలి

* పద్మ బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు మలిపెద్ది కృష్ణశాస్త్రి

శాయంపేట అక్టోబర్ 19 ప్రజా జ్యోతి : నిరుపేద పద్మ బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందించాలని పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మలిపెద్ది కృష్ణశాస్త్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాయంపేట గ్రామానికి చెందిన ఆ సంఘం కోశాధికారి మార్త వేణుగోపాల్ సతీమణి జ్యోతి డెంగ్యూ బారిన పడి చికిత్స చేసుకొని కోలుకోగా, శనివారం భారతి చారిటబుల్ ట్రస్ట్, పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం పాలక వర్గం సందర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమెకు నగదు ఆర్థిక సహాయం, పండ్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పద్మ బ్రాహ్మణులకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. నిరుపేద పద్మ బ్రాహ్మణులను ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, సంఘం సభ్యులు మార్త రాజకుమార్, పల్నాటి జలంధర్, చిందం కరుణాకర్, మామిడి సురేష్, శివ సాయి పాల్గొన్నారు.

టీ.బిసి ప్రజా సంఘం అధ్యక్షులు అనిల్ యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సంగెం జర్నలిస్టుల బృందం

సంగెం,అక్టోబర్19(ప్రజాజ్యోతి): తెలంగాణ బిసి ప్రజాసంఘం సంగెం మండలానికి అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన వేల్పుల అనిల్ యాదవ్ ను శనివారం రోజున సంగేం మండలానికి చెందిన జర్నలిస్టులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్వీట్లు పంచి బాణాసంచా కాల్చారు. కలిసిన వారిలో జర్నలిస్టులు పుల్ల సతీష్,బాషిపాక రాములు, మచ్చిక వీరస్వామీ,ముదురుకోలా సందీప్,సిద్ద నాగారాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ సామగ్రి పంపిణీ

నాంపల్లి, అక్టోబర్,19(ప్రజా జ్యోతి): యూత్ ఫర్ సేవా సహకారంతో నవ నిర్మాణ్ హెల్పింగ్ సోసైటీ ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలోని చిట్టంపహాడ్ లో స్థానిక

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు స్కూల్ సామగ్రి అందచేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షులు,సామజిక సేవా కార్యకర్త కర్నాటి శ్రీహరి, యూత్ ఫర్ సేవా ప్రతినిధి శిరందాస్ సందీప్,పాఠశాల ఉపాధ్యాయులు రజినీ విద్యార్థులు,పాల్గొన్నారు.

కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):
గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కవచాలను అందజేసిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత

కార్మికుల,రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల కిట్లను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు.గీత కార్మికుల కు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. గౌడన్నలు తమ వృత్తిలో భాగంగా,తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదాలు జరిగి చాలామంది మరణిస్తున్నారు అంగవై కల్యానికి గురి అవుతున్న క్రమంలో వాటిని అరికట్టడానికి ప్రస్తుత ప్రభుత్వం గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేకంగా కిట్ తయారు చేయించి అందజేయడం జరుగుతుందని అలాగే దశలవారీగా ట్రైనింగ్ ఇచ్చి అందరికీ,కిట్లను అందే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.

ప్రపంచ పుస్తకంలో పాఠమైన పోరు బిడ్డ చాకలి ఐలమ్మ

చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన రజకులు

తుంగతుర్తి అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)
నాటి రజాకారులకు ఎదురెడ్డిన సంఘం ఇచ్చిన ధైర్యంతో ప్రపంచ పుస్తకంలో పాఠమైన పోరు బిడ్డ చాకలి ఐలమ్మ అని తుంగతుర్తి రజకులు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేయనున్న వీరనారి చాకలి ఐలమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటుకు కమిటీ అధ్యక్షులు పూసపెల్లి శ్రీనివాస అధ్వర్యంలో

శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రజకులు మాట్లాడుతూ...తెలంగాణ రైతంగ సాయుధ పోరులో భూమి కోసం, భూక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ఐలమ్మ చూపిన తెగువ తెలంగాణ మహిళ పౌరుషానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు.ఉవెత్తున సాగిన తొలి,మలి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అని అన్నారు.ఆమే పోరాటం లక్షలాది ఎకారాల
భూమి పంపాకానికి ఊతమిచ్చిందని గుర్తు చేశారు. ఆమే పోరాటమే వెట్టిని తరిమి కొట్టిందని గడీలను బూజు పట్టించిందని ఆమె ఎత్తిన పోరాట జెండా బానిస బతుకులను విముక్తి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పూసపెల్లి యాదగిరి, దశరథ, వడ్లకొండ శ్రీను, నారాయణదాసు నాగరాజు, సోమయ్య, తదితర రజకులు పాల్గొన్నారు.

పాఠశాలకు డీజే బాక్స్ ఉచితంగా అందజేసిన రోటరీ క్లబ్ అధ్యక్షులు

భువనగిరి,రూరల్ అక్టోబర్ 19(ప్రజాజ్యోతి)
భువనగిరి రూరల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,డా.తిరునగరి రంగయ్య

పి.డి.జి సౌజన్యంతో 23,000 లతో సౌండ్ బాక్స్ మరియు డా.ఎంపల్ల బుచ్చిరెడ్డి,అధినేత కేపాల్ బోన్స్,సిట్టింగ్ సెంటర్, ఔషాపూర్,సహకారం తో 4000,విలువ గల చెత్త బుట్టలను,స్కూల్ హెడ్మాస్టర్ వరలక్ష్మి కి అందజేసిన అధ్యక్షులు ఎండి హనీఫ్ మేమన్ ఈ కార్యక్రమం లో గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి మాజి అధ్యక్షులు,కోశాధికారి గుమ్ములల,మల్లేశం,క్లబ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎస్పీ ఉపేందర్ రావు మరియు ఉపాధ్యా యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులను నిండా ముంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

రైతుల ఉసులు ప్రభుత్వానికి తగులుతుంది

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఘాటు విమర్శలు

తుంగతుర్తి అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రైతంగానికి అమలు చేయలేని హామీలిచ్చి మోస పూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ సర్కార్ రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య విమర్శించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ..కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు (రైతు భరోసా) రాం రాం చెబుతున్నారన్న మాజీ సీఎం కేసీఆర్ మాటలను రేవంత్ సర్కార్ అక్షరాల నిజం చేసిందని మండిపడ్డారు.వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును(రైతు భరోసా) పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందని అన్నారు. వానకాలం పంటకు రైతు భరోసా ఇవ్వమని చెప్పిన వ్యవసాయ శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు మిమ్మల్ని వదిలిపెట్టరని హెచ్చరించారు. ఎద్దు ఏడ్చినా ఎవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్‌కు వారి ఉసురు తగులుతుందని అన్నారు. రైతులకు

బిఆర్ఎస్ అండగా ఉంటుందని, రైతు భరోసా ఇచ్చేవరకు కాంగ్రెస్ ను వదిలేది లేదని విమర్శించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గోపగాని వెంకన్న, రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అధిక దిగుబడులు ఇస్తున్న టాటా వారి బిగేక్స్..

టాటా వారి బిగేక్స్ వాడిన రైతుల ఇంటా సిరుల పంట..

దేవరకొండ అక్టోబర్ 19(ప్రజా జ్యోతి) పత్తి విత్తనాలకు గింజలు కలిగి ఉంటుందని తెలిపాడు ఈ రకమైన విత్తనం నాకు

సంబంధించిన టాటా కంపెనీ వారు రైతు అవగాహన సదస్సులను చిత్రియాల బుడోనితండా లో ఏర్పాటు చేశారు మెట్ట మరియు నీటి వసతులు ఉన్న ప్రాంతాల్లో రైతుల అత్యధికంగా పండించే పంట పత్తి. పత్తి పంట వేసిన దగ్గర నుండి రైతు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాడు అయితే టాటా కంపెనీ వారు అలాంటి సమస్యలేమి లేకుండా మంచి దిగుబడులు తీయవచ్చు అని కంపెనీవారు రైతులకు రైతు అవగాహన సదస్సు ద్వారా సూచిస్తున్నారు.చందంపేట మండలం చీత్రియాల బుడనోనీ తండ ,గ్రామంలో టాటా కంపెనీ వారు రైతు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ రైతు అవగాహన సదస్సులో టాటా సీడ్స్ వేసినా రైతు మూడవత్ "వాలు "మాట్లాడుతూ బిగేక్స్ అనే పత్తి విత్తన రకం నేను వేయడం జరిగిందని తెలిపాడు ఎలాంటి చీడపీడ లేకుండా అధిక పూత కాయ పడుతుందని కాయ సైజు పెద్దగా ,గొలుసుకట్టుకాత, 5 పచ్చల కాయలు, ప్రతీ పచ్చలో 8-9 చాలా బాగుందని , ఇలాంటి పెద్దకాయలు ఉన్న పత్తికాయలు ఎప్పుడు చూడ లేదు, చాలా పెద్ద కాయలు ఉన్నాయని వచ్చిన రైతులు అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు అనంతరం కంపెనీ ఏఎస్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు చాలామంది టాటా కంపెనీ వారి పత్తి రకం విత్తనాలను వాడుతున్నారని అన్నింటికంటే పెద్ద సైజు పెద్ద కాయలు మరియు అత్యధిక బరువైన కాయలను కలిగి ఉంటుందని ఐదు పాయలు కలిగి ఉంటుందని తెలిపారు. టాటా కంపెనీ వారి పత్తి గింజలను వాడడం వలన అధిక దిగుబడులతో పాటు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. రైతు అవగాహన సదస్సులో వివిధ గ్రామాల నుండి దాదాపుగా 150 మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు మరియు డిస్ట్రిబ్యూటర్ అయిన చండీఈశ్వర్ - లలిత ఎంటర్ప్రైజెస్, (నాగేష్)సబ్ డీలర్స్ : వేణు చిత్రియాల ఎండీర్ జెల్ల వెంకటేష్ ,పాల్గొన్నారు

ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీకి బుజువుల పత్రాలు అందజేసిన ముదిరాజ్ మహాసభ నాయకులు

మిర్యాలగూడ, అక్టోబర్ 19,(ప్రజాజ్యోతి): ముదిరాజులు సాంప్రదాయ మత్స్యకారులని గుర్తించేందుకు హైకోర్టు ఆదేశాలతో తెలంగాణ ప్రభుత్వం చేత ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిపుణుల

కమిటీకి శనివారం ముదిరాజ్ సేవా సంఘం, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు రిటైర్డ్ ఐ జి ఆకుల నరసింహ, ఉప్పరి నారాయణ, నూతి చలపతి, కోలా సైదులు ముదిరాజుల ఆధ్వర్యంలో బుజువుల పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 ప్రాథమిక మత్స్య సహకార సంఘాలలో బెస్తవారు ముదిరాజులకు సభ్యత్వాలు ఇచ్చేందుకు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అసలు ముదిరాజులు మత్స్యకారులు కాదంటూ కోర్టులో కేసులు వేశారని అన్నారు. ఈ విషయమై ముదిరాజ్ మత్స్యకారులు హైకోర్టును ఆశ్రయించడంతో క్షేత్రస్థాయిలో వాస్తవ స్థితిని తెలుసుకునేందుకు నిపుణుల కమిటీ వేయాలంటూ హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది అన్నారు.హైకోర్టు సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు చీఫ్ సెక్రటరీ సభ్యసాచి ఘోష్, బీసీ కమిషనర్ మహామాయ దేవి, ఫిషరీస్ కమిషనర్లతో కూడిననిపుణుల కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఎక్కడైతే బెస్తవాళ్లు,ముదిరాజులు కలిసి ఉన్న 26 గ్రామాలలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ముదిరాజులు మత్స్యకారులేనా,కాదా అనే విషయాన్ని నిర్ధారించనున్నారని తెలిపారు. అందువల్లనే ముదిరాజులు సాంప్రదాయ మత్స్యకారులు అని తెలియజేసే రుజువు పత్రాలను కమిటీ సభ్యులను ప్రత్యేకంగా కలిసి అందజేసినట్లు వారు తెలిపారు.క్షేత్రస్థాయి పరిశీలన చేసి మత్స్య సహకార సంఘంలో ముదిరాజులకు సభ్యత్వం ఇచ్చేలా కమిటీ సహకరించాలని కోరారు.

ప్రజా సంక్షేమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రైతుల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మండలంలో డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని వెలుపల్లి, దేవుని గుట్ట తండా, వెంపటి, గొట్టిపర్తి, తుంగతుర్తి, కొత్తగూడెం, గానుగుబండ, గుడి తండా గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులకు మద్దతు ధరతో పాటు సన్నాలకు 500 బోనస్ అందిస్తూ రైతులను రాజు చేయడమే లక్ష్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వంగా పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే రైతులకు సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కురూ. 500 రూపాయలు బోనస్ అందిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని ఆయన కోరారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు అధికారులు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి. దయానంద్,ఎంపీడీవో శేషు కుమార్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ గోవింద్,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, ఏఈఓలు జోష్న, మహితా రెడ్డి, సీసీ గడ్డం గిరి, ఇన్చార్జి సిసి నర్సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,ఆయా గ్రామాల కార్యదర్శులు, మాజీ ఎంపీటీసీ కేతిరెడ్డి లత విజయ్ కుమార్ రెడ్డి, చింతకుంట్ల వెంకన్న, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య,సంఘ బంధం సభ్యులు, వివో ఏ లు, రైతులు తదితరులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి ఆధ్వర్యంలో నూతన సభ్యత్వ నమోదు...

దేవరకొండ, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి)
దేవరకొండ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ నూతన సభ్యత్వ నమోదు

కార్యక్రమంవిజయవంతంగా కొనసాగుతుంది. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప నగర్ లో ఇంటింటికి తిరిగి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలు అత్యధికంగా పాల్గొని తమ పేర్లను నమోదు చేయించుకుంటున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవను పార్టీ నాయకులు ప్రజలకు వివరిస్తూ పేర్లను నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్ యాదవ్,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, బూత్ అధ్యక్షులు అవ్వారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

అనవసరమైన లింకులు ఓటీపీలు క్లిక్ చెయ్యవద్దు

యువత లోన్ యాప్ లోకి దూరంగా ఉండాలి

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు : ఏఎస్ఐ ఈశ్వర్

అడ్డగూడూర్ అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):
అడ్డగూడూర్ మండల కేంద్రంలో మండల పోలీస్ అధికారులు ప్రజలకు డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై డి నాగరాజు మరియు ఏఎస్ఐ ఈశ్వర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.
మండల పరిధిలోని గ్రామాల ప్రజలు సైబర్,నేరాల పైన,గంజాయి, డ్రగ్స్,మత్తు మందుల పైన రోడ్డు ప్రమాదాల పై పోలీస్ అవగాహన కార్యక్రమం

నిర్వహించిన అనంతరం ఎస్ఐ ఈశ్వర్ మాట్లాడుతూ. మూడ నమ్మకాలపై రోడ్డు ప్రమాదాలపై సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ మత్తు మందులపై గుట్కాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురికావద్దు, బ్యాంకు ఖాతా ఏటీఎం కార్డు వివరాలు ఓటిపి వివరాలు ఇతరలకు తెలుపవద్దు సూచించారు. ఇతరుల ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులై మెసేజ్లలో వచ్చే బ్లూ లింకును అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 19 30 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని చెప్పారు. రోడ్లపై నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దని 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువత డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించవద్దని యువత లోని యాప్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మేడం.. సార్..వెళ్లొద్దంటూ కన్నీళ్లు పెట్టుకున్న విద్యార్థులు

తుంగతుర్తి అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)
తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసి పదోన్నతి పై బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ... మంచిగా చదువుకోవాలని సూచనలు చేస్తూ

వెళ్లిపోయేందుకు సిద్ధమయ్యారు. ఒక్కసారిగా విద్యార్థులు ఉపాధ్యాయుల వద్దకెళ్లి మేడం... సార్.. మీరు పోవద్దు..మాతోనే ఉండాలి..మీరే మాకు పాఠాలు చెప్పాలంటూ కన్నీరు పెట్టుకున్నారు. వెంపటి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు బీవనపల్లి శ్రీనివాస్, పాలకూరి జ్యోతి పని చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రీడలు, పాటలు, కోలాటం తదితర కార్యక్రమాలు నేర్పించడమే కాకుండా విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి అభ్యున్నతికి కృషి చేస్తుండడంతో విద్యార్థులకు, ఉపాధ్యాయుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడింది. బదిలీపై వెళ్తుండడంతో జీర్ణించుకోలేని విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకోవడంతో వీడ్కోలు కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులు, గ్రామస్తులు భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు పలకడంతో పాటు, 2024 డీఎస్సీ ద్వారా ఎంపికై నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ, ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, నవీన, భవాని, అనిల్ కుమార్, విక్రమ్, రమాదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలల కోసం భవిష్యజ్యోతి ట్రస్ట్ ఏర్పాటు అభినందనీయం

* కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
* దాతలు తోడ్పాటును అందించాలని పిలుపు
* పాల్గొన్న జిల్లా జడ్జి, సీ.పీ, బెటాలియన్ కమాండెంట్

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, అక్టోబర్ 19 : అనాథ బాలలకు నాణ్యమైన విద్యను అందించి వారి ఉజ్వల భవితకు బాటలు వేయాలనే మహోన్నత సంకల్పంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భవిష్యజ్యోతి ట్రస్ట్ ను నెలకొల్పడం ఎంతో అభినందనీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. తల్లిదండ్రులు లేని చిన్నారుల అభ్యున్నతి కోసం ఏర్పాటైన ఈ ట్రస్ట్ కు అన్ని వర్గాలకు చెందిన దాతలు విరివిగా విరాళాలు సమకూర్చి తమవంతు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో అనాథ పిల్లల కోసం ఏర్పాటైన ట్రస్ట్ ను కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. శనివారం కోర్టు భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల అధ్యక్షత వహించగా, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, డిచ్పల్లి పోలీస్ బెటాలియన్ కమాండెంట్ రోహిణి ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నా అనేవారెవరు లేని అనాథ బాలికలకు ప్రాథమిక దశ నుండే నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలనే దృక్పథంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నెలకొల్పిన ట్రస్ట్ కు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. సాధారణంగా న్యాయ సేవాధికార సంస్థలు లోక్ అదాలత్ ల నిర్వహణ, న్యాయ పరమైన అంశాలపై అవగాహన సదస్సులు వంటి వాటికే పరిమితమవుతాయని, అందుకు భిన్నంగా నిజామాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అన్ని శాఖలను సమన్వయము చేసుకుంటూ విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుండడం ముదావహం అని ప్రశంసించారు. స్వీయ రక్షణ కోసం రికార్డు స్థాయిలో 11 వేల మంది బాలికలకు కరాటేలో శిక్షణ ఇప్పించడం, గ్రామాభివృద్ధి కమిటీల పనితీరును పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించడం వంటి అనేకానేక కార్యక్రమాలను డీఎల్ఎస్ఏ చేపట్టిందని గుర్తు చేశారు. ఇదే కోవలో అనాథ బాలలకు మెరుగైన విద్యను అందించాలనే సదాశయంతో ట్రస్ట్ ను నెలకొల్పడం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము అనాథలం అనే భావనను విడనాడి, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనాథ బాలలకు ఉచితంగా ప్రవేశాలు కల్పించిన కాకతీయ స్కూల్, రవి పబ్లిక్ స్కూల్, నిర్మల హృదయ్ పాఠశాలల యాజమాన్యాల ను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

జిల్లా జడ్జి కుంచాల సునీత మాట్లాడుతూ, నిజామాబాద్ లోని బాలసదన్ లో ఆశ్రయం పొందుతున్న అనాథ బాలలకు నాణ్యమైన విద్యను ఇప్పిస్తూ, వారికి అన్ని విధాలుగా తోడ్పాటుగా నిలవాలనే ఆశయంతో భవిష్య జ్యోతి ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల చదువు తో పాటు వారికి అవసరమైన ఇతర సదుపాయాలన్ని ట్రస్ట్ ద్వారా సమకూరుస్తామని తెలిపారు. కోరిన వెంటనే 30 మంది అనాథ బాలికలకు ఉచితంగా ప్రవేశాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన కాకతీయ, రవి పబ్లిక్, నిర్మల హృదయ్ పాఠశాలల యాజమాన్యాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున జిల్లా జడ్జి కృతజ్ఞతలు ప్రకటించారు. అదేవిధంగా నలుగురు అనాథ బాలలను పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ దత్తత తీసుకున్నారని తెలుపుతూ, సీ.పీ కనబర్చిన సేవా దృక్పథాన్ని అభినందించారు. అనాథ బాలలకు చక్కటి భవిష్యత్తును అందించేందుకు వీలుగా దాతలు భవిష్య జ్యోతి ట్రస్ట్ కు విరాళాలు అందించి తమ ఉదారత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ పేరిట ప్రత్యేకంగా నిజామాబాద్ నగరంలోని ఐ.సీ.ఐ.సీ.ఐ బ్యాంకు, నాందేవ్ వాడ బ్రాంచ్ లో అకౌంట్ ను తెరవడం జరిగిందని తెలిపారు. దాతలు తమ విరాళాలను భవిష్య జ్యోతి, అకౌంట్ నెంబర్: 354705001646, ఐ.ఎఫ్.ఎస్.సీ కోడ్: ఐసీఐసీ003547, ఐసీఐసీఐ బ్యాంకు, నాందేవ్ వాడ బ్రాంచ్ లో జమ చేయవచ్చని సూచించారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, అనాథ బాలలను దత్తత తీసుకునే అవకాశం కలగడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తాను బదిలీపై వెళ్తున్నప్పటికీ దత్తత తీసుకున్న బాలలకు తనవంతు తోడ్పాటును అందిస్తుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి టీ.శ్రీనివాస్, ప్రైవేట్ విద్య సంస్థల నిర్వాహకులు రజనీకాంత్, సరళా మహేందర్, న్యాయాధికారులు, బాలసదన్ చిన్నారులు పాల్గొన్నారు.

2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు అభినందన సభ

- జిల్లా అధ్యక్షులు మామిండ్ల అంజయ్య

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రం లోని జిల్లా మున్నూరు కాపు సంఘ భవనంలో 2024 డీఎస్సీలో సెలెక్ట్ అయిన మున్నూరు కాపు ఉపాధ్యాయులకు, నెడు తేదీ 20 .10 .2024 ఆదివారం న మధ్యాహ్నము 3 గంటలకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంఘ భవనంలో అభినందన సభ ఏర్పాటు చేసినట్లు కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మామిండ్ల అంజయ్య తెలిపారు ఈ కార్యక్రమము కు తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని అన్నారు. జిల్లాలోని మున్నూరు కాపు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా బాధ్యులు, ట్రస్ట్ మెంబర్లు, విధిగా హాజరై కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతీ రోజు కళాశాలకు హాజరై విద్యాబుద్ధులు నేర్చుకోవాలి

* జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి బ్యూరో / దోమకొండ అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) ప్రతీ రోజు కళాశాలకు హాజరై విద్యాబుద్ధులు నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం రాష్ట్రంలో చివరి స్థానంలో ఉందని అన్నారు. విద్యార్థులు ప్రతీ రోజు కళాశాలకు రావాలని, అటెండెన్స్ ప్రతీ రోజూ ఉండాలని, లెక్చరర్స్ చెప్పిన పాఠాల్ని ఏ రోజు కారొజు అర్థం చేసుకోవాలని, ఏదైనా సమస్యలు ఉంటే కళాశాల ప్రిన్సిపాల్ కు తెలియజేయాలని అన్నారు. తమ పిల్లలు రోజు కళాశాలకు వెళ్తున్నారా లేదా తెలుసుకోవాలని, విద్యార్థులు హాజరుణదీ లేనిది పెరెంట్స్ కు తెలపాలని, అందుకు ప్రతీ విద్యార్థి పెరెంట్స్ సెల్ ఫోన్ కళాశాలలో నమోదు చేయాలని, ఏ విద్యార్థి అయితే కళాశాలకు అబ్సెంట్ అయితే అ విషయాన్ని సంబంధిత పెరెంట్స్ కు తెలపాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఆర్టీసి బస్సులు కళాశాల వద్ద ఆపడానికి, వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కోసం సమయానుకూలంగా బస్సులను నడిపే విధంగా ఆర్టీసీ అధికారులతో మాట్లాడతానని కలెక్టర్ తెలిపారు. కళాశాలల్లో మంచినీటి సమస్యను పరిశీలిస్తామని తెలిపారు. అంతకు ముందు కళాశాల ప్రిన్సిపాల్ జి. శంకర్ మాట్లాడుతూ, కళాశాలలో 299 మంది విద్యార్థులు చదువుతున్నారని, ప్రతీ రోజూ 100 నుండి 150 మంది పిల్లలు మాత్రమే హాజరవుతున్నారని, లెక్చరర్స్ చెప్పే లెసన్స్ కు తప్పని సరిగా హాజరు అయి, ఉత్తీర్ణత శాతం పెంచాలని అన్నారు. ప్రతీ నెల పెరెంట్స్ సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. పిల్లలు రెగ్యులర్‌గా కళాశాలకు వచ్చినప్పటికీ మధ్యాహ్నం భోజన సమయంలో ఇంటికి వెళ్తున్నారని, టిఫిన్ డబ్బా తెచ్చుకోలేదు అని విద్యార్థులు చెప్పడం జరుగుతుందని తెలిపారు. ఇకముందు పిల్లలకు సమయానికి భోజనం ఏర్పాటు చేసి ప్రతీ రోజు కళాశాలకు హాజరయ్యేవిధంగా పెరెంట్స్ సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సలాం, తహసీల్దార్ సంజయ్ రావు, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి జ్యోతి, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

* కళాశాలలో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు
* ప్రిన్సిపల్ సయ్యద్ యూసఫ్ హుస్సేన్

తాడ్వాయి అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ యూసుఫ్ హుస్సేన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. రెగ్యులర్గా కళాశాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదువుతూ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ సంజీవులు హాజరై గత సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి సాయి కుమార్ కు ఆర్థికంగా ప్రోత్సాహం అందించారని తెలిపారు. సివిక్స్ అధ్యాపకులు వీరేశం విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారని తెలిపారు. తల్లిదండ్రులకు విద్యార్థుల భవిష్యత్తు పట్ల వారు పలు సూచనలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సయ్యద్ యూసుఫ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ సంజీవులు, అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్‌కు అవగాహన...

- పాఠశాల స్థాయి నుండి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించుకోవాలి: కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) పాఠశాల స్థాయి నుండే రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన కల్పించికోవాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ కు అవగాహన, క్విజ్ పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవడంతో పాటు, తోటి విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కుటుంబీకులకు, ఇరుగుపొరుగు వారికి తెలియపరుస్తూ అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని వివిధ 61 పాఠశాలల్లో 122 మంది అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ రూల్స్ తెలియడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించవచ్చు అన్నారు. జిల్లా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలో 520 గ్రామాలుండగా గత సంవత్సరం సుమారు 500 లకు పైగా ప్రమాదాలు జరిగాయని, ప్రతీ రోజూ ప్రతీ ఒక గ్రామంలో ప్రమాదం జరిగినట్లు అవగతం అవుతున్నదని అన్నారు. జిల్లాలో రెండు జాతీయ రహదారులున్నాయని, ప్రతీ వాహన చొదకుడు అప్రమత్తంగా వాహనాలను నడిపించాలన్నారు. ప్రమాదాలు చేసినవారికి కొత్త చట్టం ప్రకారం 10 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతా కార్యక్రమాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో 61 పాఠశాలల్లోని 122 మంది విద్యార్థులను అంబాసిడర్స్ గా నియమించడం జరిగిందని, ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, డిఎస్పీ నాగేశ్వర్ రావు, పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ వ్యవస్థను బలోపేతం చేయండి

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి): వచ్చేవిద్యాసంత్సరం నుంచి నూతన జాతీయ విద్యావిధాన్ని రాష్ట్రంలో అమలు చేస్తాం అని ఇంటర్ వ్యవస్థను రద్దు చేసి తొమ్మి ది,పది,ఇంటర్ మొదటి, రెండవ సంత్సరం ఒకే దగ్గర ఏర్పా టుచేస్తాంఅనిప్రకటించారు .దీనిపై రాష్ట్ర వ్యాప్త చర్చలు వి ద్యార్థి,ఉపాద్యయ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగు తుం ది. ఇంటర్ వ్యవస్థ రద్దు అ యితే పేద వర్గాల ప్రజలు చదివే కాలేజీలు. మూత పడతాయి. ఇప్పటికే చాలా పాఠశాలల్లో కనీస సంఖ్యలో కూడా స్ట్రెంథ్ లేదు వాటిని అప్గ్రేడ్ చేస్తే అవి నడువవు ఇవ్వినడువవుఇప్ప టికే గురుకులలు కులాల పేరు తో కొకళ్ళుగా ఉండి సాధారణ పాఠశాల లు నడిచే స్థితి లే దు.నిన్ననే ఇంటర్ వ్యవస్థను బలోపేతం చేసే విషయంలో తెలంగాణ విద్యకమిషన్ చెర్మెన్ ఆకునూరు.మురళి ఆధ్వర్యంలో విస్తృతంగా చర్చలు జరిపినారు. ఇంటర్ అనేది అనేక వృత్తి విద్యా కోర్సులు ఎంసెట్ ,ఎఫ్ సెట్ నిట్ ,ఇంజనీర్ంగ్ కోర్సులు ఎన్. డి.ఏ,ఎయిర్మెన్,నేవీ,ఆర్మీ కాకుండా నర్సింగ్,పార మెడి కల్ కోర్సులకుభూమి క.వ్యవస్థ లోపాలనుసరిచేయ్యాలి,వ్యవస్థను రద్దు చెయ్యడం సబబు కాదు.పేద పిల్లలకు మెరుగైన విద్య అందిస్తూ, మ ధ్యాహ్న భోజనం కల్పించి ఇంటర్ స్థా యిలోనే జీవనోపాధి కల్పించే వృత్తి విద్యా కోర్సులను ఏర్పా టు చేసి వారి భవిష్యత్తుకు బాటలు వెయ్యాలి.తెలంగాణ ఇంటర్ వ్యవస్థ కు పతిష్టమున పేరు ఉంది.ఇప్పటికే కార్పొరే ట్ వ్యవస్థలో లోయర్ క్లాస్లోనే ఐ ఐ. టి ఫౌండేషన్ నిట్ ఫౌం డేషన్ పేరుతో లక్షల పీజులు వసూలు చేస్తూ ఆర్థిక శక్తులుగాఎదుగుతున్నాయి.పేద వాడి ఆశలు పై నీళ్ళు చల్లుతున్నారు అందుకే ఇంటర్ వ్యవస్థను ప్రత్యేక కోణం లో చూసి దాని లోపాలను సవరిం చి.మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి.

తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం

* ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

నాగిరెడ్డిపేట్, అక్టోబర్19(ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యంను ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేస్తామని సొసైటీ సిబ్బంది రైతులకు లబ్ధి చేకూరేలా వ్యవహరించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. శనివారం నాగిరెడ్డి పేట మండలంలోని మాల్తుమ్మెద,తాండూర్ సొసైటీ పరిధిలో గోపాల్ పేట్, ధర్మారెడ్డి గ్రామాలల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం దళారులకు విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోని విక్రయించి లబ్ధి పొందాలని అన్నారు. వరి ధాన్యము క్వింటాలు కు ఏ గ్రేడ్ ధాన్యము రకమునకు రూ.2320,బి గ్రేడ్ సాధారణ రకమునకు రూ.2300 సన్న రకం వడ్లకు 500 బోనస్ అందిస్తున్నామని రైతులకు ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేపట్టాలని గన్నీ బ్యాగుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. గత ప్రభుత్వం అధిక తరుగు తీసి రైతులకు మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి తరుగు లేకుండా పూర్తిగా న్యాయం చేస్తామని రైతుల నుంచి తరుగు పేరుతో అధికంగా ధాన్యం తూకం వేసినట్లు దృష్టికి వస్తే సిబ్బంది పై స్వయంగా తానే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తానని సిబ్బందిని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు విషయంలో జాప్యం జరగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.ఇది రైతుప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం ప్రజల గురించి వారికి ఏ విధంగా అభివృద్ధి పరచాలని ఆలోచిస్తున్నాడని అన్నారు.రెవెన్యూ అధికారులు ప్రతిరోజు కాంటాలను వేబ్రిడ్జ్ లను తనీఖీ చేయాలని ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్యాడి క్లీనింగ్ మిషన్ లు కొనుగోలు చేసి రైతులకు ఆసరా గా నిలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, విఠల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, మండల మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం మల్తుమ్మెద, తాండూర్ సొసైటీ చైర్మన్ లు నర్సింలు,ఆకిడి గంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, నగేష్,ఆయా సొసైటీ డైరెక్టర్లు గోపాల్ పేట్ గ్రామ అధ్యక్షుడు శేఖర్,మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్,నాయకులు పారుక్ సాబ్, గులాం హుస్సేన్,సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

ఏటీసీ కేంద్రాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో, నిజామాబాద్, అక్టోబర్ 19: జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ) నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు సూచించారు. నిజామాబాద్ నగరంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ బాలుర, బాలికల ఐ.టీ.ఐ ప్రాంగణాలలో నూతనంగా నిర్మిస్తున్న ఏటీసీ భవన సముదాయాల నిర్మాణ పనులను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయని అధికారులను ప్రశ్నించారు. మరో మూడు మాసాలలో ఏ.టీ.సీ కేంద్రాల భవన సముదాయాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే తొలివిడతగా మంజూరీ లభించిన నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లి ఐ.టీ.సీలలో ప్రవేశాలు చేపట్టినందున వీటి భవన నిర్మాణ పనులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వారం సంబంధిత శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సైతం నిర్మాణ పనుల పరిశీలనకు విచ్చేసే అవకాశాలు ఉన్నందున నాణ్యతతో యుద్ధ ప్రాతిపదికన పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. వీటి నిర్మాణాల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తేవాలని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

యుసీఐలో ఐఎఫ్టియూ విలీన సభ నుజయప్రదం చేయండి

బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 19 :- హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేడు జరిగే టి యూ సి ఐ లో ఐఎఫ్టియూ విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్టియూ రాష్ట్ర కమిటీ నాయకులు బి.మల్లేష్ పిలుపునిచ్చారు.బోధన్ పట్టణం రాకాసిపేట్ లో గల వాటర్ హౌస్ వద్ద మున్సిపల్ కార్మికులతో శనివారం నాడు వాల్ పోస్టర్లను అవిష్కరించారు.ఈ సందర్భంగా బి.మల్లేష్ మాట్లాడుతూప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్ర మౌతుందని,ఆయా దేశాల ఆర్థిక సంక్షోభాల పర్యావసానాల్లో,శ్రమ శక్తులపైనే తమ ప్రతాపాన్ని చూయిస్తున్నాయని, అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో సైతం పాలకవర్గాలు ప్రజలపై,కార్మికులపై దోపిడీని,అణిచివేతను పెంచుతున్నాయని, లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ల తర్వాత యజమానులు,కంపెనీలుఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, కార్మికులను,ఉద్యోగులను శాశ్వతప్రాతిపదికన కాకుండాకాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ పద్ధతుల్లోనియమించుకుంటున్నారనిఅన్నారు.అభివృద్ధి అని ఎంత గొంతు చించుకున్నా పెట్టుబడిదారుల పెట్టుబడి కేంద్రీకరణ తప్ప మరొకటి లేదని విమర్శించారు.కార్మిక వర్గం అభద్రతా భావంతో కూటికోసం, కోటి తిప్పలుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోకార్మికులు అనుభవిస్తున్న పాక్షిక చట్టాలను సైతం సవరించియజమాన్యాలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం మార్చివేస్తున్నదనిమండిపడ్డారు.దేశంలోప్రధాన రంగాలైన ప్రభుత్వ రంగాలన్నింటినీ ప్రైవేట్ వారికిఅప్పజెప్పుతున్నదని అందులో పని చేసే కార్మికులనుతొలగిస్తున్నదని వి.ఆర్ ఎస్ ను ఇచ్చి ఇంటికి పంపుతున్నదని,కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ లను పెంచుతున్నదని అన్నారు. రైల్వే, నావిక, ఎయిర్, రక్షణ, బిఎస్ఎన్ఎల్,ఎల్ఐసి లాంటి సంస్థలను అప్పనంగా ఇవ్వడంప్రారంభించిందని,దేశ జనాభాలో 45 కోట్ల కార్మికుల్లో కేవలం 6 కోట్లు మాత్రమే సంగటిత రంగంలో ఉన్నారని మిగతా 39 కోట్లకు పైగా ఉన్న అసంఘటిత కార్మికులు కడు దరిద్రంలో జీవిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.కనీస వేతనాలు లేక ఈపీఎఫ్,గ్రాట్యూటీ,పెన్షన్లు రాక సామాజికభద్రత లేదని ఆందోళనచెందుతున్నారనితెలిపారు.బీమా చట్టము ధీమా లేకుండా ఉన్నదని,భవిష్య నిధి (ఈపీఎఫ్) కార్మిక బ్రతుకులకు భరోసా కల్పించడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే.మక్కయ్య, జ్ఞా నేశ్వర్, వి.శంకర్,పోశెట్టి, సురేష్,దరి,గంగారాం, రాజు, సత్య నారాయణ,గంగాధర్,నారాయణ, రాజేందర్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న తెలంగాణ యూనివర్సిటీ

బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,అక్టోబర్ 19 :- తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఏ ఐ పీ ఎస్ యు నాయకులు మండిపడ్డారు.బోధన్ పట్టణం లోని అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోగల అనేక డిగ్రీ పీజీ కళాశాలలో సెమిస్టర్ పరీక్షలు ఎంతో అద్భుతంగా వ్రాసినటువంటి విద్యార్థులకు పరీక్షా ఫలితాలలో మాత్రం ప్రతిసారి చేదు అనుభవం ఎదురవుతుందని అన్నారు.మే నెలలో నిర్వహించిన డిగ్రీ టు ఫోర్ సిక్స్ రెగ్యులర్ సెమిస్టర్ల ఫలితాలలో అనేకమంది విద్యార్థులు ఒక్కో సెమిస్టర్ లో మూడు నాలుగు పేపర్లు ఫెయిల్ అయినప్పటికీ మళ్లీ రివాల్యుయేషన్ ఫీజు కట్టి గత మూడు రోజుల క్రిందట రివాల్యుయేషన్ ఫలితాల్లో అనేకమంది విద్యార్థులు 80 శాతం అదే పేపర్లో ఉత్తీర్ణత సాధించారన్నారు. యూనివర్సిటీ పరిధిలో పరీక్ష పేపర్ల దిద్దుబాటులో ప్రొఫెసర్లు నిర్లక్ష్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. రివాల్యుయేషన్ పేరుతో ఇంప్రూవ్మెంట్ పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ తమ నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ యూనివర్సిటీ పరిధిలో పెద్ద కుంభకోణం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కాలర్షిప్పు,ఫీజు

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

కొమురవెల్లి,అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి) కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామానికి చెందిన గంగుల బాలయ్య కు ప్రభుత్వం నుంచి మంజూరైన 18000/- వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కును సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా బాధితుడికి, వారి కుటుంబాలకు సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీరటి నర్సింహులు, పాకనాటి బాలు, దాసరి శేఖర్, చింతల నాగమల్లు, దాసరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

జగదేవపూర్, అక్టోబర్19(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండలంలో నిర్మల్ నగర్ గ్రామంలో శనివారం ఫౌండర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన గ్రామస్తులకు కేర్ హాస్పిటల్ ముహీరాబాద్ వైద్యులు రవిచంద్ర, అర్జున్ రెడ్డి, అదిత్యలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు పెట్టడం వల్ల గ్రామస్తులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఉచిత వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఆహార అలవాట్లను మార్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యామల రాజు, ఉప సర్పంచ్ పద్మారావు, అంగన్‌వాడీ టీచర్ అనిత, గ్రామస్తులు మల్లేశం, మురళి , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జగదేవపూర్, అక్టోబర్19(ప్రజాజ్యోతి) కేంద్ర బీమా పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ జగదేవపూర్ మేనేజర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో లీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష యోజన పథకం, జీవనజ్యోతి యోజన పథకం, అటల్ పెన్షన్ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీమా పథకాలు కుటుంబానికి కొండంత ధీమానిస్తాయని వివరించారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ భీమా సౌకర్యం ఉంటుందని వివరించారు. గ్రామాల్లో బీమా పథకాలను కట్టుకునేవారు బ్యాంకు మిత్రలను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది నర్సింలు, సురేందర్, కనక లక్ష్మీ, శకుంతల, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పుస్తకాలను పంపిణీ చేసిన

ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్

రాయపోల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి. విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పుస్తకాలను పంపిణీ చేసిన రాంసాగర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులు అని తెలిపారు. తల్లిదండ్రుల సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థుల ప్రగతిని అంచనా వేయడం జరిగింది. 2,000/- రూపాయల సొంత ఖర్చుతో విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఏ ఉద్యోగం సాధించాలన్న విద్యా విధానంలో విద్య అర్హత ముఖ్యమని, చిన్ననాటి నుండి తమ జీవిత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ముందడుగు వేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల కమిటీ సభ్యులు నూతనంగా పాఠశాలకు వచ్చిన ప్రవీణ్ కుమార్ కు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, స్వామి, రామస్వామి, రమేష్, స్వరూప, లక్ష్మి, స్వామి, కృష్ణ, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

ఝరాసంగం మండల ఎస్‌జిటియు కమిటీ ఎన్నిక

జహీరాబాద్, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్) శనివారం ఎస్ జి టి యు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య ఆధ్వర్యంలో ఝరాసంగం మండల ఎస్ జి టి యు కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారులుగా న్యాల్కల్ మండల ప్రధాన కార్యదర్శి కాశీనాథ్, జహీరాబాద్ డివిజన్ నాయకులు యూసఫ్ ఖాన్ పర్యవేక్షించారు. మండల అధ్యక్షులు గా ఎం.సురేష్ (ఎం పి యు పి ఎస్ క్రిష్టాపూర్), ప్రధాన కార్యదర్శిగా ఆర్ పాండు (ఎంపిపిఎస్ మాచునూర్), మహిళా కార్యదర్శి ఎల్.నిర్మల (ఎంపీపీఎస్ కుప్పా నగర్), కోశాధికారిగా మొహమ్మద్. ఇలియాజ్ (ఎంపీపీఎస్ బొరెగావ్) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఎస్ జి టి యు సంఘ అభివృద్ధి కోసం ఎస్జిటిల సమస్యల కోసం ముందుండి పోరాడుతామని తెలపడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ మాట్లాడుతూ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, కమిటీ సభ్యులకు హార్థిక శుభాకాంక్షలు తెలుపుతూ.. ఎస్జిటిల ఆత్మగౌరవం కోసం మన

ఎస్ జి టీ ఉపాధ్యాయు లందరు ఏకం కావాలని కోరారు. ఎస్జిటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు లేనందున మన సమస్యలు సాధించుకో లేకపోతున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు అమృత్, మండల ఉపాధ్యాయులు మోహన్, క్రిష్ణ, నారాయణ, నాగేష్, హరినాథ్ రెడ్డి, నాగిరెడ్డి, శివచందర్, రాహుల్, నాగరాణి, సంగీత, నాగేశ్వరి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

పేదవాళ్లకు సత్వర న్యాయం జరిగే దిశగా చర్యలు

- ప్రజల వద్దకు న్యాయ సేవ తీసుకెళ్లాలి
- కొత్త చట్టాలతో ప్రజలకు ఎంతో మేలు
- మెదక్ జిల్లా న్యాయస్థానాల పనితీరు బేస్
- హైకోర్టు న్యాయమూర్తి గౌ. జస్టిస్ విజయసేనారెడ్డి

అల్లాదుర్గం అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం. పేదవాళ్లకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల గుమ్మం వద్దకు న్యాయ సేవలు తీసుకెళ్లాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేనారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రంలో నూతన సివిల్ కోర్ట్ ప్రారంభోత్సవానికి శనివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా జడ్జి లక్ష్మి శారద, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి విజయసేనారెడ్డికి వేదమంత్రాలతో, వరి వట్టం కట్టి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. నూతన కోర్ట్ కాంప్లెక్స్ ను రిబ్బింగ్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం రీటా లాల్ చందు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో కోర్టు నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశంలో పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు తత్వర న్యాయం అందించే దిశగా న్యాయస్థానం ఏర్పాటు జరిగిందని ఈ ప్రాంత వాసులకు ఇది ఎంతో శుభదినం అన్నారు. జీవితంలోకి పైకి రావాలంటే కక్షలు కారుణ్యాలతో రగిలిపోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణాన్ని అలవర్చుకోవాలని హితవు పలికారు. మెదక్ జిల్లా శంకరపేట మండలం మా నాయనమ్మ, తాతయ్య ప్రాంత వాసులని నాక్కూడా మెదక్ జిల్లాతో అనుబంధం ఉందని గర్వంగా చెప్పారు. నూతన సివిల్ కోర్టు ప్రారంభించడం వల్ల అల్లాదుర్గం, రేగోడు, పెద్ద శంకరంపేట్, టేక్మాల్, ప్రాంత వాసులకు సత్వర న్యాయం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త చట్టాలు రావడం వల్ల ప్రజలకు ఎంతో మేలని, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వల్ల మెయింటెనెన్స్ కేసులు త్వరగా పరిష్కారం చేయాలని సూచించారు. చైల్డ్ కస్టడీ, విడాకులు, క్రిమినల్ సంబంధించిన కేసులు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేయాలన్నారు, ఈరోజు నా జీవితంలో సంతోషకరమైన రోజుగా గుర్తుంటుందని తెలిపారు, మార్పుతోనే సమాజం ముందుకు పోతుందని చట్టాలు ప్రతిష్టంగా అమలు చేయడం జరుగుతుందని సివిల్ కేసులు పరిష్కరించే విషయంలో నిర్భయంగా చట్టంలోని నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మెదక్ నర్సాపూర్ జోగిపేట్ నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెమొంటోళ్లు శాలువాలతో హై కోర్ట్ న్యాయమూర్తిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా న్యాయమూర్తి లక్ష్మి శారద, కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, జడ్జిలు రిట లాల్చంద్, అనిత, బారసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్ర గౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీపతి రావు, దేవతలు ప్రతాపరెడ్డి, పోచయ్య, కృష్ణారెడ్డి, జనార్దన్ రెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో పత్తి పంట నష్టపోయిన రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ

- మండల్ మాజీ సర్పంచ్ ఫారం అధ్యక్షుడు బొగ్గుల జగదీశ్వర్

జహీరాబాద్, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్) ఝరాసంగం మండలంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ మండల్ మాజీ సర్పంచ్ ఫారం అధ్యక్షుడు బొగ్గుల జగదీశ్వర్ మాట్లాడుతూ నిత్యం కురుస్తున్న వర్షాలతో తెలంగాణ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారు 70% పడిపోయినా పత్తి దిగుబడి సమీక్ష జరుపని ప్రజాప్రతి నిదులు, అధికారులు. రైతులు పెట్టుబడి పెట్టి నిత్యం శ్రమించిన కనీసం పెట్టిన పెట్టుబడి కి సరిపడ కూడా దిగుబడి రావడం లేదు ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం లేదు. రైతులకు పెట్టుబడి సాయంగా రావలసిన రైతు భరోసా రావడం లేదు సగం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగక రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. రైతులకు పండించిన అన్ని పంటలకు బోనస్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం పత్తి రైతులకు బోనస్ అందివ్వడం లేదు. ఇప్పటికీ సీసీఐ కేంద్రాలు ప్రారంభించక పోవడం వచ్చిన కాస్త దిగుబడి కూడా ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుంది. పత్తి పంట నష్ట పోయిన రైతులకు కచ్చితంగా నష్టపరి హారాన్ని చెల్లించాలని దీనిపై రైతుల పక్షాన సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేస్తాం రైతులను సైతం పోరాటాలకు సిద్ధం చేస్తాం ప్రభుత్వం వెంటనే స్పందించా లని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

మున్సిపల్ అధికారుల నిర్లక్షంపై బిఆర్ఎస్ పట్టణ నాయకులు నిరసన

జహీరాబాద్, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్) సమీకృత సముదాయ భవన మడిగెలను వ్యాపారస్తులకు (లబ్ధిదారులకు) వెంటనే అందజేయాలని మున్సిపల్ అధికారికి (మేనేజర్) వినతి పత్రం అందజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జహీరాబాద్ పట్టణంలో రూ.11 కోట్ల ప్రభుత్వ నిధులతో నిర్మించిన సమీకృత సముదాయ భవనాన్ని అప్పటి మంత్రి వర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు 27-12-2022 నాడు స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి ప్రారంభించారు. ఇట్టి భవనాన్ని మొత్తం 67 దుకాణాలను కలవు. లక్షల రూపాలను డిపాజిట్ లు తీసుకొని (08-02-2023) 53 దుకాణాలను వేలం ద్వారా వ్యాపారస్తులకు కేటాయించడం జరిగింది. ఇటీవల 23.02.2024 నాడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజ నర్సింహ పురపాలక సమీక్షా సమావేశంలో గుత్తేదారు నుండి కలెక్టర్ సమక్షంలో దుకాణాల తాళాలను మున్సిపల్ కమిషనర్ కి అందించడం జరిగింది. 8 నెలలు గడుస్తున్నా మున్సిపల్ అధికారులు ఇప్పడి వరకు దుకాణాలను వినియోగం లోకి తీసుక రాలేదు. దీనివల్ల లబ్ధిదారులకు కాకుండా మున్సిపల్ ఆదాయానికి కూడా దాదాపు నెలకు రూ.6లక్షల రూపాయలు గండి పడుతుంది. సాక్షాత్తు మంత్రి ఆదేశాలు ఇచ్చిన భేకతరు చేయడం సరికాదు అని

వారం రోజుల వ్యవధిలో దుకాణాలు కేటాయించిన వ్యాపారస్తులకు దుకాణాలను అప్పజెప్పిన యెడల వ్యాపారస్తులకు & ప్రజలకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉద్యమకారులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజి మున్సిపల్ చైర్మన్ తంజిమ్ ,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మహిళా పట్టణ అధ్యక్షురాలు మంజుల, మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, కలీమ్ సత్యం ముదిరాజ్, శివప్ప,ఇబ్రహీం,శ్రీకాంత్ కనుకుంట్ల, దీపక్ అప్పీ, ఫాహీం, రాజు, సమి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

కొండపోచమ్మ చైర్మన్ ఎవరికి దక్కేనో..!

- ఆశల పల్లకిలో కాంగ్రెస్ యువ నేతలు
- మరోసారి అవకాశం కోసం మాజీ చైర్మన్ ప్రయత్నం
- ఎవరికి వారే పెద్దల చుట్టు ప్రదక్షిణలు

జగదేవపూర్, అక్టోబర్19(ప్రజాజ్యోతి)తెలంగాణ రాష్ట్రములోని ప్రసిద్ధి గాంచిన శ్రీ కొండపోచమ్మ ఆలయ పాలక వర్గం లేక అభివృద్ధి కుంటు పడుతుంది.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నేటికి ఆలయ పాలకవర్గం ఏర్పాటు చేయ లేదు. గజ్వేల్ నియోజకవర్గంలో కొండపోచమ్మ ఆలయంతో పాటు నాచారం దేవాలయం కూడా ఉంది. నామినేట్ పదవులు పూర్తి చేస్తామని అదీష్టానం ప్రకటన చేసినప్పుడల్లా కాంగ్రెస్ నేతలు నామినేట్ పదవులపై ఆశలు పెంచుకుంటున్నారు. పాలకవర్గం ఏర్పాటు కాకపోవడం మూలంగా ఆలయ అభివృద్ధి ముందుకు సాగడం లేదు. ఆలయ చైర్మన్ గిరి కోసం జగదేవపూర్ మండలానికి చెందిన ఇద్దరు యువ నేతలు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు రెండు వర్గాలు ఉన్నాయి. దీంతో ఇద్దరు నేతలు తన అనుచరుడికే చైర్మన్ పదవి రావాలనే ఉద్దేశంతో ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల గజ్వేల్ ఏఎంసి చైర్మన్ నర్సారెడ్డి అనుచరుడికే వచ్చింది. దీంతో ఏట్లాయిన కొండపోచమ్మ ఆలయ చైర్మన్ పదవిని తన వర్గం యువనేతకు దక్కించుకోవాలని శ్రీకాంత్ రావు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తుంది. నాచారం దేవస్థానం చైర్మన్, వంటి మామిడి మార్కెట్, కొండపాక మార్కెట్ కమిటిలు ఇంకా ఏర్పాటు కాలేదు. వీటిని కాకుండా ముఖ్యంగా కొండపోచమ్మ చైర్మన్ పై బండారు శ్రీకాంత్ రావు ప్రత్యేక దృష్టి పెట్టి గాంధీ భవనం నేతలతో పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. దీపావళి ముందు లేదా తర్వాత నామినేట్ పదవులు భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలో ఆశావహులు ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు. నర్సారెడ్డి వర్గానికి చెందిన దౌలాపూర్ యువ నేత పేరు ముందుగానే వినిపించినప్పటికి అధికారికంగా మాత్రం ప్రకటన చేయడం లేదు. నర్సారెడ్డి వర్గానికి చెందిన పీర్లపల్లి నేత కూడా తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలుస్తుంది. అలాగే గతంలో ఆలయ చైర్మన్ గా పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కూడా చైర్మన్ కోసం ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ముగ్గురు ఆశావహులు ఉండడం వల్ల ఎవరికి చైర్మన్ గిరి దక్కుతుందో వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. మరో వర్గం నుండి తిగుల్ గ్రామానికి చెందిన యువ నేత ఒకరే ఆశించడం వల్ల ఆ వర్గానికి తలనొప్పి లేకుండా పోయింది. ఏదీ ఏమైనా కొండపోచమ్మ ఆలయ చైర్మన్ కోసం పోటీ గట్టిగానే ఉన్నట్లు తెలుస్తుంది. అదీష్టానం మద్దతు.. అమ్మవారి ఆశీస్సులు ఉన్నవారికే ఛాన్స్ ఉండే అవకాశం ఉంది.

రైతు సంతోషమే ప్రభుత్వ లక్ష్యం

* పిఎసిఎస్ చైర్మన్ నాగులగారి మల్లేష్ గౌడ్

కొల్చారం (ప్రజాజ్యోతి) కిష్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో టిపిసి సెంటర్ వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం సహకార సంఘం డైరెక్టర్లు రైతుల సమక్షంలో లాంచనంగా ప్రారంభించారు .కొనుగోలు కేంద్రానికి పూలదండ కొబ్బరికాయలు కొట్టి తొలి రైతు దూదేకుల షరీఫ్ వరి ధాన్యాన్ని తూకం వేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రైతులందరూ సమన్వయంతో ఉండాలని సెంటర్ నిర్వాహకులకు సహకరించి ప్రతి రైతు కూడా తన వరి ధాన్యాన్ని తేమ శాతం తగ్గిన తర్వాతనే సెంటర్ దగ్గరికి తీసుకురావాలనీ రైతులకు సూచించారు. వరి కొనుగోలు కేంద్రం స్థలం చిన్నగా ఉన్నందున వచ్చిన వరి ధాన్యం ప్రతి రైతు ఆరబెట్టుకుంటే ఇక్కడ స్థలం సరిపోదు కాబట్టి ప్రతి రైతు ఇట్టి విషయంలో ప్రత్యేకంగా నిబంధనలు పాటించాలన్నారు . ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన ప్రకారం సన్నధాన్యానికి 500 బోనస్ ఈ వర్షాకాలం నుంచి మొదలుపెడుతున్నం కాబట్టి దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.ప్రతి రైతు కూడా కొనుగోలు కేంద్రాన్ని వినియోగించు కోవాలన్నారు. ప్రతి రైతు సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ తంగళ్ళ ప్రభాకర్. సీఈవో నవీన్ కుమార్. డైరెక్టర్లు షేర్ పల్లి షేకులు. చిట్యాల పోచయ్య అందులపల్లి శ్రీరాములు అక్కెం శ్రీనివాస్. చాతరి ప్రమీల. గ్రామ రైతులు శేరిపల్లి రాజయ్య ఎంచర్ల శేఖర్ యాదవ్. పెద్దక్కం శేకర్ యాదవ్. గోపాల్ యాదవ్. మల్కే శ్రీశైలం. పిచ్చకుంట్ల ఏగొండ. వడ్ల సంతోష్. తదితర రైతులు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం...

మనోహరాబాద్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కళ్లకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ శనివారం శంషాబాద్ లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్,సునీల్ బన్సిల్ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో సభ్యత్వ నమోదు సమావేశంనిర్వహించారు.మెదక్ ఎంపీ మాధవనేని రఘు నందన రావు పారి సంఖ్యలో కార్యకర్తలతో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికిహాజరయ్యారు.రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బిజెపిని బలోపేతం చేస్తామని సభ్యత్వ కార్యక్రమం వారి సంఖ్యల నిర్వహించాలని తెలిపారు.

నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం

జహీరాబాద్, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్) ఝరాసంగం మండల కేంద్రంలోని గ్రామా ప్రాథమిక పాఠశాలకు బదిలీపై నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను గ్రామస్తులు ఘనంగా స్వాగతించారు. ఈ మేరకు శాలువా కప్పి ఆత్మీయ సన్మానం చేశారు. ప్రాథమిక స్థాయి విద్యను మెరుగు పరయాలని టీచర్లను కోరారు. ఇందు కార్యక్రమంలో టీచర్ రాధిక మాజీ స్కూల్ చైర్మన్ దిగంబర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి సత్తార్ మహబూబ్ సంగమేశ్వర్ రెడ్డి అశోక్ బసంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలు జరపకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ కమిటీలు వేయడం సరికాదు

టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం

జహీరాబాద్, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్) ఝరాసం గం మండల కేంద్రంలోని గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ కమిటీలు వేయడం సరికాదని వాటికి మరొక సారి సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంక టేశం మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు జీవో ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చెందకుండా ఇష్టానుసారంగా కమిటీలు వేయడం సరి కాదాని అన్నారు. ఇందిరమ్మ కమిటీలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల పేర్లు ఎలాంటి గ్రామ సభలు నిర్వహించ కుండా పేర్లను ఎలా నిర్ధారిస్తారని పంచాయతీ కార్యదర్శుల నడవడిక పై ఆరా తీయాలని గ్రామ సభలు నిర్వహించ కుండా పేర్లను ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. గ్రామ సభలు లేకుండా కమిటీలు వేస్తే కచ్చితంగా అవకతవకలు కుంభకోణాలు జరిగే పరిస్థితి ఉండక పోలేదన్నారు గ్రామ సభ ద్వారానే ఇట్టి కమిటీలను వెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన ఎంపీడీవో కార్యాలయం కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తా మని హెచ్చరించారు.

తాండూర్ రూరల్ సిఐగా శ్రీనివాస్ రెడ్డి

తాండూర్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు రూరల్ సీఐగా బదిలీపై వచ్చిన శ్రీనివాస్ రెడ్డి శనివారం రోజు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని

మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదివరకు రూరల్ సిఐగా విధులు నిర్వహించిన అశోక్ ఇసుక అక్రమ రవాణాలో విఫలమయ్యారనే ఆరోపణల నేపథ్యంతో డీఐజీ కార్యాలయానికి అటాచ్ చేసిన విషయం తెలిసిందే. ఆ స్థానములో బదిలీపై వచ్చిన శ్రీనివాస్ రెడ్డి త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది.

బొంకూర్ లో మంచినీటి కష్టాలు

తాండూర్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి:- తాండూర్ మండలం బిజ్వార్ అనుబంధ గ్రామం బొంకూరులో గత నెల రోజులుగా మంచినీటి కష్టాలు తీరడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు గ్రామాల మధ్యలో కాగ్న నది ప్రవాహం ఉండటంతో ప్రతి ఏటా వర్షాకాలంలో రాకపోకలు నిలిచి పోవడమే కాకుండా మంచి

నీటి కష్టాలు కూడా అదే స్థాయిలో ఉంటాయంటున్నారు. మంచినీటి సౌకర్యం కోసం బిజ్వార్ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి నదిలో నుండి మంచినీటి సరఫరా చేసేందుకు పంపు మోటార్ ను అమర్చాడు నీటి ఉధృతితో ఆ మోటరు కొట్టుకపోయింది. దీంతో గ్రామ ప్రజలకు మంచి నీటి కష్టాలు మొదలయ్యాయని గ్రామస్తులు చెప్తున్నారు.

ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా... నేడు పరిగిలో పథ సంచాలన్ కార్యక్రమం

పరిగి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పరిగిలో నేడు పథ సంచాలన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా పరిగి పట్టణంలో స్వయం సేవకుల పథ సంచలన్ (రూట్ మార్చ్) సార్వజనికోత్సవం (పబ్లిక్ మీటింగ్) మినీ స్టేడియంలో మధ్యాహ్నం 3:00 గం.లకు జరుగును. ఈ కార్యక్రమానికి స్వయంసేవక బంధువులు పూర్ణ ఘనవేస్తో పాల్గొనడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో నగరవాసులు అలాగే వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఖండ సంఘచాలక్ కే. బ్రహ్మయ్య కోరారు.

కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

పుల్కల్ , ప్రజా జ్యోతి అక్టోబర్19: కస్తూర్బా .పాఠశాలను సందర్శించిన. ఏపీ డి బాలరాజ్ . కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల కళాశాలను శుక్రవారం నాడు ఏపీడి పాఠశాలను తనిఖీ చేశారు తనిఖీల్లో భాగంగా అట్టి

పాఠశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం పాఠశాలలో ఉన్న పలు రికార్డులనుపరిశీలించారు అట్టి పాఠశాల ప్రిన్సిపాల్ లేకపోవడంతో ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు అంతేకాకుండా ప్రతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మీకు విద్య వైద్యంతో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన కూరగాయలతో మంచి భోజనాలు పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు అనంతరం పాఠశాల అధ్యాపకులతో కాసేపు ముచ్చటించారు ఇకనుండి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అక్కడున్న ఉపాధ్యాయులకు సూచించారు దీంతో అక్కడున్న ఉపాధ్యాయులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి...

ఖో ఖో క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ..
సొంత నిధులతో విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

నందిగామ, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):
స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ షాద్ నగర్ జోన్ లోని విద్యార్థిని విద్యార్థులకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ నెల 20న జిల్లాస్థాయిలో %ఓజూష్ఠం% తుక్కుగూడలో నిర్వహించే అండర్ 14, 17 విభాగాల్లో ఖో ఖో ఆడనున్న క్రీడాకారులకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో ట్రాన్స్పోర్ట్ సౌకర్యాన్ని సహితం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ... క్రీడల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి షాద్ నగర్ కు, చదువుతున్న పాఠశాలలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, ఉన్నతంగా రాణిస్తే భవిష్యత్తు బాగుంటుందని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే సొంత నిధులతో ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించడం పట్ల ఉపాధ్యాయ బృందం వర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, ఫరూఖ్ నగర్ మండల ఎంఈఓ మనోహర్, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం పద్మశ్రీ శైలజ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, పిడి బాలయ్య తదితరులు ఉన్నారు.

పూజా, అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(ప్రజా జ్యోతి):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ రామారంలో గల.అంబేద్కర్ నగర్లో గల ధామ దీప్ బుద్ధ విహార్ గుడిలో పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న.... టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి . ఈ కార్యక్రమంలో పున్నా రెడ్డి గారు మాట్లాడుతూ నాలుగు ఐదు సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించటం అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగస్వామిగా చేసినందుకు ప్రతి ఒక్కలకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది . ఈ ఆచారాన్ని 40 సంవత్సరాల నుంచి కొనసాగిస్తున్నారు. మునుముందు కూడా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సంతోష్ బాన్సువాడే , వైస్ ప్రెసిడెంట్ దండే రాజు , కమిటీ సభ్యులు అనిల్ , రమేష్, సునీల్ , గణేష్ , రాము సంతోష్ , సంజయ్ శివ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

దేశ ప్రగతి ప్రధాని మోడీతో సాధ్యం

- బీజేపీ మండలాధ్యక్షుడు దేవర పాండు రంగారెడ్డి

చేవెళ్ల అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):

భారత దేశ ప్రగతి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమని బీజేపీ మండల అధ్యక్షుడు దేవర పాండు రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. చేవెళ్ల మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ బడుగు, బలహీన వర్గాలు, పేదల సంక్షేమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. బీజేపీ సభ్యత్వ నమోదుకు 8800002024 నెంబర్ కి మిస్స్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అడ్డెడ్ల శ్రీనివాస్, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, శివ, ఇంద్రసేనారెడ్డి, అర్రపల్లి అశోక్, జయసింహారెడ్డి, బండారి శేఖర్ రెడ్డి, గణేష్, చాకలి శ్రీనివాస్, చేగూరి ప్రవీణ్ రెడ్డి, టింకు, సారా శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ పదవిలో ఉండి రాజకీయం చేయడం సిగ్గుచేటు

- కెటిఆర్ మీద స్పీకర్ తప్పుడు వ్యాఖ్యలని ఖండిస్తున్నాం
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వెతుకు ఆనంద్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి): గత ప్రభుత్వంలో కెటిఆర్ నేవీ రాడార్ కోసం కోట్లలో తీసుకున్నాడని తప్పుడు ప్రచారం చెయ్యటం స్పీకర్ కు తగదని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే

డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. స్పీకర్ పదవిలో ఉండి కూడా ఇలాంటి తప్పుడు రాజకీయం చెయ్యటం సిగ్గు చేటు అన్నారు. ఇచ్చిన హామీలని నెరవేర్చలేక వాటిని తప్పించుకునేందుకు ప్రజల పక్షాన ఉండి పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ మీద పార్టీ నాయకుల మీద బురద చల్లడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. 12లక్షల వరకు చెట్లు నరికివేసి పచ్చని అడవిని నాశనం చేస్తున్నారని సమాజ హితం కోసం ప్రజల పక్షాన కెటిఅర్ పోరాటం చేస్తున్నందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం జీర్ణించుకోలేక స్పీకర్ ద్వారా ఇలాంటి తప్పుడు ఆరోపణలకు తెర లేపడం దారుణం అన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్న స్పీకర్ తన వ్యాఖ్యలను వెంటను ఉపసంహరించుకోవాలని హితవు పలికారు.

ప్రభుత్వ ఐటిఐ లో అప్రెంటిస్ మేళా

- ఐటిఐ ప్రిన్సిపాల్ ఆర్ నరేంద్రబాబు

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్19(ప్రజా జ్యోతి):
వికారాబాద్ ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ ఐ.టి.ఐ లో అక్టోబర్ 21 సోమవారం ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి నేషనల్

అప్రెంటిషిప్ మేళ(జాబ్ మేళా) నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్.నరేంద్రబాబు తెలిపారు. ఈ ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నందు లోకేష్ ఇండస్ట్రీస్ , తోషిబా, లక్ష్మీ హుండాయ్, ,వెల్సన్ ఇండస్ట్రీస్, కార్తికేయ ఇండస్ట్రీస్, పెన్నార్ ఇండస్ట్రీస్,జాన్సన్ లిఫ్ట్, తదితర కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఐటిఐ, డిప్లమా ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అప్రెంటిషిప్ మేళా కు వచ్చేవారు పదవ తరగతి తోపాటు ఐటిఐ మార్క్స్ మెమో, కుల దృవీకరణ సర్టిఫికేట్ తో పాటు పూర్తి వివరాలతో కూడిన బయోడేటా ఫారాన్ని తీసుకొని రావాల్సిందిగా సూచించారు. అదే విధంగా ఏదైనా సమాచారం కోసం 9177472488 ను సంప్రదించాలని సూచించారు.

హన్మంతన్న చొరవతో గ్రావియర్డ్(శ్మశాన వాటిక) నూతన బోర్ వెల్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19(ప్రజా జ్యోతి)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్లో ముస్లిం మైనారిటీలు గత నెల నీటి సమస్యని ఉందాని లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్

హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే కమీషనర్ మాట్లాడి మినిస్టర్ ఇంచార్జి కోట ప్రత్యేక నిధులతో బోరు వేయించినారు. అనంతరం మైనారిటీ సోదరులు నియోకవర్గ ఇంచార్జి హన్మంతన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండీ .లాయక్ , మైనారిటీ నాయకులు గౌస్ పాషా, జలీల్ ఖాన్ , సయ్యద్ షఫీ , అజీమ్, సమీర్ ఖాన్, గఫ్ఫార్ , తౌఫిక్ ఖాద్రి , అజయ్, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి భారీ విరాళం

- 3 లక్షల 16వేలు విరాళం అందజేసిన వెంకట సాయి డెవలపర్స్
- గుడి నిర్మాణానికి దాతల సహకారం అభినందనీయం
- పామేన మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి

చేవెళ్ల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):
వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి దాతల సహకారం అభినందనీయమని పామెన గ్రామ మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం

చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామంలో మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వీరభద్ర స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళంగా వెంకట సాయి డెవలపర్స్ రూ. 3 లక్షల16వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణంలో భాగస్వాములు కావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని దాతలు పేర్కొన్నారు. వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి మరింత మంది దాతలు ముందుకు రావాలని గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, సీనియర్ నాయకులు తుమ్మలపల్లి బుచ్చప్ప, వరుణ్ రెడ్డి, వినోద్ కుమార్ కొండన బాబు, కొయ్యడ రాములు కొమురయ్య, గురుత్తం రవికుమార్, అంజయ్య గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

అగ్గనూర్ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది

యాలాల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి
అగ్గనూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొగ్గలప్ప మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లలపై ప్రత్యేక దృష్టి ఉంచి క్రమశిక్షణ తో పెంచాలని పిల్లలలో దాగిన నైపుణ్యాలు ప్రోత్సహించాలని కోరారు. పాఠశాల అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి రోజు హాజరైన విద్యార్థులకు, ప్రత్యేక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురహరి, కవిత, అమరావతి, సంజీవ్, శ్రీలత, గ్రామస్తులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోగాల బారిన పడుతున్న మేకలు గొర్రెలు

-కనిపించని పశువైద్య అధికారులు
- పట్టించుకోని ప్రభుత్వం

తాండూర్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి :-
వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న పశు వైద్యాధికారులు అందరూ బదిలీపై వెళ్లడంతో ఆ స్థానాలలో అటెండర్లే దిక్కయ్యారు. మల్కాపూర్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పశువైద్యాధికారి

నిజానందు బదిలీపై వెళ్లడంతో ఆ స్థానం కూడ ఖాళీగా ఏర్పడింది. అదేవిధంగా చెంగోల్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పశువైద్యాధికారి మోమిన్ పేట్ కు డిప్యూటేషన్ పై వెల్లడంతో ఆస్థానం కూడా ఖాళీగానే ఉంది. మండలంలో సుమారు 24 వేల వరకు మేకలు గొర్రెలు ఉన్నాయని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ప్రతినిధులు చెప్తున్నారు. ప్రస్తుతం మేకలకు గొర్రెలకు గాలికుంటు వ్యాధి సోకడంతో అనారోగ్యం బారినపడి మృత్యువాత పడుతున్నాయని గుర్తు చేస్తున్నారు. పశువైద్యాధికారులు లేకపోవడంతో మృత్యువాత పడిన మేకలు గొర్రెలను కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయి పశువైద్యాధికారులను నియమించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మేకలు గొర్రెల పెంపకం దారుల సంఘం డైరెక్టర్ పల్లె వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నూతన అధ్యక్షుడిగా ప్రభాకర్ రెడ్డి

పటాన్ చెరు/అక్టోబర్19 (ప్రజాజ్యోతి):
గుమ్మడిదల మండలం బిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి ఎన్నికయ్యారు ఉపాధ్యక్షుడు గా ఉద్యమ నాయకుడు మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా అన్నారం గ్రామానికి చెందిన నరహరిని ఏకగ్రీవంగా

ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆదిభట్ల ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం - మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

రూ. 65 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):
ఆదిభట్లను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల

మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, 13వ వార్డు, 14వ వార్డు లల్లో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోనే ఆదిభట్ల ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మొదటి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి, మర్రి అర్చన రామ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్య, బాలరాజ్ గౌడ్, పల్లె గణేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, డిఈ కుమార్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు ఈరోజు కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసారు. తమ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు

తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా యూత్ విభాగం నూతన కమిటీ నియామకం

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా యూత్ విభాగం నూతన కమిటీని యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్ రెడ్డి శనివారం కరీంనగర్ లోని ఒక ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో నూతన నియామకాలను అందజేశారు.

యూత్ విభాగం అధ్యక్షులుగా గంకిడి శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కంది శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కర్ర అశోక్ రెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షులుగా కాంతాల ప్రశాంత్ రెడ్డిలను నియమిస్తూ వారిని శాలువాలతో సన్మానించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్ష, కార్యనిర్వాహక అధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సుమన్ రెడ్డి కార్యనిర్వాహక అధ్యక్షులు కర్ర అనిల్ కుమార్ రెడ్డి ఏలూరు సంతోష్ రెడ్డి జిల్లా అధ్యక్షులు మంచి సుదర్శన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి, రాష్ట్ర రెడ్డి కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సహాధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దెవిరెడ్డి స్వప్నా రెడ్డి, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ర అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో మైనర్ బాలిక కిడ్నాప్

హుజురాబాద్,అక్టోబర్ 19,ప్రజాజ్యోతి
హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన ఓ మైనర్ బాలిక (16)ని సమీపంలోనే నివసించే శేఖర్ అనే వ్యక్తి కిడ్నాప్ చేసినట్లు స్థానికులు తెలిపారు. సాయిలు- కోమల అనే దంపతుల కుమార్తె నిన్న సాయంత్రం కిరాణం షాప్ కు వెళ్లి వస్తానని ఇంట్లో నుండి బయటకు వెళ్లగ.. బయట అప్పటికే ఆ యువతి కోసం కాచుకొని కూర్చున్న శేఖర్... సదర్ యువతిని కిడ్నాప్ చేసి తీసుకువెళ్లినట్లు స్థానికులు ఆరోపించారు. ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న సదరు యువతినీ శేఖర్ అనే వ్యక్తి భార్య పిల్లలు ఉండగా మైనర్ బాలికను మాయమాటలు చెప్పి ప్రలోభ పెట్టి కిడ్నాప్ చేసి తీసుకువెళ్లినట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు.నేటి ఉదయం వరకు కుమార్తె ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన అమే తల్లిదండ్రులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో శేఖర్ పై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. పోలీసులు శేఖర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. కనిపించకుండా పోయిన యువతి ఆచూకీ తెలిసినట్లయితే హుజురాబాద్ సిఐ కి కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

కలిసికట్టుగా రాణిస్తేనే విజయం సాధ్యం

అట్టహాసంగా ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా వాలీబాల్ క్రీడా పోటీలు

సుల్తానాబాద్,అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) : కలిసికట్టుగా రాణిస్తేనే విజయం సాధ్యం అవుతుందని పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,ఎస్సై శ్రవణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్ జి ఎఫ్ వాలీబాల్ క్రీడా పోటీలు శనివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉత్సాహంగా జరిగాయి. అండర్ 17 బాల బాలికల వాలీబాల్ పోటీలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను జిల్లా డివైఎస్ఓ సురేష్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, ఎస్సై శ్రవణ్

కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కరు ఆడడం వలన విజయం సాధ్యం కాదని జట్టు మొత్తం కలిసికట్టుగా రాణిస్తేనే విజయం సాధ్యమవుతుందని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని,గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని, క్రీడలు ఆడడం వలన ఏకాగ్రత పెరుగుతుందని, క్రీడాకారులు రాణించి జాతీయస్థాయిలో ఆడాలని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రముఖులు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, పెద్దపల్లి ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, కరీంనగర్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, జగిత్యాల వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణారెడ్డి, కరీంనగర్ పేట కార్యదర్శి యూనిస్ పాషా, పెద్దపల్లి పేట కార్యదర్శి దాసరి రమేష్, అధ్యక్షుడు సురేందర్, ఫిజికల్ డైరెక్టర్స్ ప్రభాకర్, సతీష్, ప్రసాద్, కుమార్, ప్రణయ్, రూప, ఖాజాబీ, సత్యం, సతీష్, సోమశేఖర్, ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు అబ్బయ్య గౌడ్, సాహిరి మహేందర్, కుమార్ కిషోర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సంఘటనపై సమగ్ర విచారణ జరపాలి

భాద్యులు ఎంతటివారైనా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము

హుజురాబాద్,అక్టోబర్19(ప్రజాజ్యోతి): హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది అందించే వైద్య సేవలు గిట్టని ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ ఆసుపత్రి పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూర్ రాము ఆరోపించారు..హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం 8నెలల మృత ఆడ శిశువు లభ్యం పై చోటు చేసుకున్న సంఘటన వివరాలు హాస్పటల్ సూపరిండెంట్ ని అన్ని విషయాలు కూలంకషంగా మాట్లాడి అడిగి తెలుసుకున్నానని అన్నారు..ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ నియోజకవర్గం తో పాటు పరిసర 10 మండలాల నుండి ప్రతినిత్యం వందలాదిమంది రోగులు ఆసుపత్రికి వస్తారని, వారికి ఉచిత వైద్య సేవలు,మందులు అందించడం జీర్ణించుకోలేని ప్రైవేటు హాస్పిటల్స్ యజమాన్యాలే బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు..హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో జరిగిన సంఘటనపై జిల్లా అధికారులు పోలీసులు సిబ్బంది తో పాటు సిసి ఫుటేజ్ సమాచారం తో సమగ్ర విచారణ జరిపి బాధ్యులు ఎంత పెద్దవారు అయినా వారి పైన చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని చెల్పూరి రాము కోరారు..



అపర భద్రాద్రి కి ఆదరణ కరువు .. హామీలన్నీ ఎన్నికల కొరకే..

ఇల్లందకుంట రామాలయం కు అభివృద్ధి నిధులు ఎక్కడ...?

గత వైభవానికి " మెరుగులు " దిద్దడమే ప్రభుత్వాల " గొప్ప" తనమా ?

కాకతీయుల అద్భుత " కళా సృష్టికి సిర్సపల్లి " శివాలయమే " తార్కాణం

దేవాలయాలపై రాజకీయపరమైన కుహనాశక్తుల " నీలి నీడలు "

" యునెస్కో " వారు స్పందించే వరకు మనవాళ్లు " గాఢ నిద్రలోనే "

మన గుళ్ళు... గోపురాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందినప్పటికీ మన పాలకుల... మన ప్రభుత్వాల నిర్లక్ష్యానికి అవి కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉందని పురాతత్వ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వందల సంవత్సరాల క్రితమే మన పూర్వీకులు... రాజులు... చక్రవర్తులు.... పురాతత్వశాస్త్రవేత్తల ఊహలకు సైతం అందరి విధంగా తీర్చిదిద్దబడిన శిల్పకళలతో కూడిన దేవాలయాలను భావితరాల కోసం కాపాడవలసిన ప్రభుత్వాలు చేతులెత్తేస్తుండడంతో చరిత్ర మనకు అందించిన అపూర్వ కళా సంపద కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. దేశవ్యాప్తంగా భద్రాచలం రామాలయానికి ఎంతటి గుర్తింపు ఉన్నదో.... కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఇల్లందకుంట మండల కేంద్రంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి సంబంధించిన రామాలయం కూడా అపర భద్రాద్రిగా పిలవబడుతున్న విషయం జగద్విదితమే.

జమ్మికుంట, అక్టోబర్19(ప్రజాజ్యోతి): ప్రతి సంవత్సరం రాముల వారి కళ్యాణం భద్రాచలంలో ఏ స్థాయిలో జరుగుతుందో దాదాపు అదే స్థాయిలో ఉత్తర తెలంగాణలోని ఇల్లంతకుంట లో ఈ కళ్యాణ మహోత్సవ ఘట్టం అదే రీతిలో జరుగుతుండడం మన అందరికీ తెలిసిన విషయమే. అయినప్పటికీ ఇల్లందకుంట రామాలయాన్ని సభూతో న భవిష్యత్తు అనే తరహాలో తీర్చిదిద్దవలసిన ప్రభుత్వాలు మొక్కుబడి చర్యలకు మాత్రమే పరిమితం అవుతుండడం పట్ల భక్తులు... సామాన్య ప్రజల నుండి ఆగ్రహ వేషాలు వ్యక్తమవుతున్నాయి. ఇల్లంతకుంట ఆలయ పరిసరాలలో అపారమైన ల్యాండ్ బ్యాంక్ ఉన్నందున పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేయడానికి ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడం శోచనీయం. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఆలయం చుట్టూ రాజకీయాలు చేసే నేతలు ఆ తర్వాత తమ హామీలను నిమజ్జనం చేయడం వరకే పరిమితం అవుతుండడం భక్తులను వహించడమే.

సిర్సపల్లి " శివాలయం " పై అజ్ఞాత శక్తుల " నీలి నీడలు " ?

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో గల శివాలయం కూడా దాదాపు 11, 12వ శతాబ్దంలో అనగా సుమారు 800 సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు తమ అద్భుతమైన తెలివితేటలతో... ప్రజ్ఞ పాటవాలతో శిల్పకళా వైభవం ఉట్టిపడేలా ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతుంటారు. దాదాపు 14 గుంటల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ ఆలయం పై కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలోని కొంతమంది శక్తులు పెత్తనం చలాయిస్తున్నట్లు సమాచారం. రామప్ప... వేయి స్తంభాల గుడి వంటి అపురూపమైన దర్శనీయ స్థలాలకు ఏమాత్రం తీసుకొని రీతిలో అద్భుతంగా చెక్కబడి మానవుని మేధాశక్తికి... అతనిలోని కళాతృష్ణకు ప్రతీకగా దర్శనమిస్తున్న సిర్సపల్లి " శివాలయం " 36 డిగ్రీల కోణంలో నిర్మించబడినట్లుగా తెలుస్తోంది. ఈ

ఆలయం ప్రాంగణంలోని కోనేరు స్వయంభు గుండం... కొన్ని శతాబ్దాల క్రితమే తనంతట తానుగా ఉద్భవించడం నేటికీ ఊహకందని విషయం గానే చెప్పుకోవచ్చు. ఎంతగా కరువు కాటకాలు వచ్చినను... ప్రకృతి వైపరీత్యాలు సంభవించినను ఈ కోనేరులో నీరు మాత్రం " ఇంకి " పోనేపోదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పాతిక సంవత్సరాల క్రితం కెనాల్ లైనింగ్ పనుల కోసం వచ్చిన ప్రసాద్ అండ్ ప్రసాద్ అనే కంపెనీ ఈ ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించిన విషయం విధితమే. ఇక్కడి శివాలయం నుండి అనేక ప్రాంతాలను స్పృశిస్తూ సాక్షాత్తు వేములవాడ వరకు పాదముద్రికలు ఉన్నట్లు సమాచారం. రామప్ప... వేయి స్తంభాల గుడి వంటి దర్శనీయ స్థలాలను తిలకించినప్పుడు ఆ రాతి స్తంభాలను మలచిన తీరును... వివిధ భంగిమలుగా ఆనాటి శిల్పులు తీర్చిదిద్దిన నైపుణ్యాలను... అద్భుత రాతి చెక్కడాలను చూసిన అనుభూతి కలుగడమే కాకుండా ఆ జ్ఞాపకాలు మదిలో స్థిరంగా ఉండిపోతాయి. కానీ రామప్ప... వేయి స్తంభాల గుడి వంటి అద్భుత శిలా సంపద మాదిరిగానే శతాబ్దాల క్రితం నిర్మితమైన సిర్సపల్లి " శివాలయం " మొత్తాన్ని సిమెంట్ తో ఫ్లోరింగ్ చేయడం వల్ల ఈ ఆలయం రాతి స్తంభాలతో నిర్మించబడిందా..... లేక మట్టి దిమ్మెలతో నిర్మించబడిందా అనే విధంగా ప్రస్తుతం దాని పరిస్థితి తయారయింది. దీనంతటికీ గ్రామంలోని కొన్ని అజ్ఞాత శక్తుల స్వార్థపూరిత చర్యలే కారణమని ఊహాగానాలు వినబడుతున్నాయి. శతాబ్దాల క్రితం నిర్మించబడిన అద్భుతమైన కళా సంపదను కాపాడవలసిన నేటితరం వినాశకర విధానాలకు శ్రీకారం చుట్టడం చరిత్ర ఎప్పటికీ క్షమించదని కొంతమంది గ్రామస్తులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తుండడం గమనార్హం. సిమెంటు కోటింగ్ వల్ల గత వైభవాన్ని... గత ప్రాశస్యాన్ని... గతంలోని తేజస్సును కోల్పోయి ఈ శివాలయం అంద విహీనంగా తయారు కావడం పట్ల నిజమైన భక్తులలో ఆవేదన ఆందోళన వ్యక్తమవుతోంది. వందలాదిమంది శిల్పులు పెద్ద పెద్ద బండరాళ్లను ఏళ్ల తరబడి శ్రమించి అద్భుతమైన కళాఖండాలతో ఈ శివాలయాన్ని నిర్మిస్తే నేడు గత ఆనవాళ్లు కనుమరుగై కళా విహీనంగా దర్శనమిస్తోంది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు అనేక గ్రామాల నుండి భక్తజనులు వేలాదిగా తరలివస్తుండడంతో ఈ గ్రామంతో పాటు శివాలయం ప్రాంగణం కిక్కిరిసి దర్శనమిస్తుంటుంది. దాదాపు కొన్ని వేల మందికి ఆరోజు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. ఇంతటి ప్రశస్తమైన సిర్సపల్లి శివాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తేవాలని రోజురోజుకు డిమాండ్ పెరుగుతున్నప్పటికీ ఒక వర్గానికి చెందిన కొంతమంది ఈ ప్రయత్నానికి అడ్డుపడుతున్నట్లు సమాచారం. దేవాదాయ శాఖ అధికారుల అలసత్వం వల్ల ఈ శివాలయం ఎండోమెంట్ పరిధిలోకి వెళ్లడం లేదా..... లేక కొంతమంది స్వార్థపూరిత చర్యల కారణంగా ఆటంకం ఏర్పడుతోందా అనేది ప్రశ్నార్థకంగా తయారైంది.

" యునెస్కో " వాళ్లు స్పందించే వరకు మన ప్రభుత్వాలు "నిద్రావస్థలోనే " ?

ప్రపంచ ప్రాచిన వారసత్వ సంపదగా రామప్ప.... వేయి స్తంభాల గుడి ప్రాంతాలను యునెస్కో వాళ్లు గుర్తించే వరకు మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిద్రావస్థలోనే ఉండడం దారుణమైన విషయమని... యునెస్కో స్పందన తర్వాత బిజెపి నేత కిషన్ రెడ్డి పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేంద్రం నుండి కొన్ని నిధులు మంజూరు చేయించారని... ఆ తర్వాత పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందన తయారైనట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ప్రపంచంలోనే అత్యంత బిగ్గెస్ట్ జన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క... సారలమ్మలు కొలువుండే ప్రాంతాన్ని కొన్ని వేల కోట్లతో అభివృద్ధి చేయవలసి ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం విషయంలో పోటీపడుతుండడం ఎంతైనా బాధాకరం. ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ చూపి మన ఆలయాలను... మన శిల్పకళ సంపదను పదిలంగా కాపాడినప్పుడే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆనాటి తరాలకు చెందిన " శిల్పుల " ప్రజ్ఞ పాటవాలను మనం గుర్తించినట్లు అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదేమో అనిపిస్తుంది..

అధికారుల పని తీరును అభినందించిన కళాకారులు

కరీంనగర్ కళాభారతి కి పూర్వ వైభవం

కళాకారులలో పునర్జీవం పోసిన అధికారులు

జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపిన కళాకారులు

హుజురాబాద్,అక్టోబర్19(ప్రజాజ్యోతి): కళలకు కాణాచి అయిన కరీంనగర్ జిల్లా కళాభారతిని తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి మున్సిపల్ అధికారులకు మేయర్ కి హుజురాబాద్ కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు.. ఎందరో కళాకారులకు పురిటి గడ్డగా ఉన్న కరీంనగర్ కళాభారతి అక్కడి నుండే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కళాకారులు ఆ వేదిక మీదనే తమ కళా ప్రయాణాన్ని ప్రారంభించరాని గుర్తు చేసుకున్నారు..తెలంగాణ రాష్ట్రంలోని కలల నిర్వహణలో ప్రథమ స్థానంలో ఉన్న కరీంనగర్ జిల్లా కళాభారతి లైట్ల గోదాముగా మార్చడంతో కలల ప్రోత్సహించడానికి నిర్వాహణ సంస్థలు ముందుకు రాకపోవడం తో ఓపెన్ థియేటర్ లో కూడా కూల్చివేయడంతో కళాకారులు తమ ప్రదర్శనను చిన్న వేదికలకు పరిమితం చేసుకున్నారు.. నాటకాలకు శాపంగా మారిన పరిస్థితుల నుండి తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అధికారులు పూనుకోవడం సర్వత్రా కళాకారులలో హర్షం వ్యక్తం చేస్తున్నారు.. త్వరత గతిని అన్ని హంగులతో కరీంనగర్ పట్టణ ప్రజలకు కరీంనగర్ జిల్లా ప్రజలకు నగర నడిబొడ్డున ఉన్న కళాభారతిని కాంతివంతం చేయాలని కళాకారుల కోరుతున్నారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వృత్తి కళాకారుల సమైక్య అధ్యక్షుడు జి కృపాదానం ఉపాధ్యక్షులు కనకం రమణయ్య, జిల్లా అధ్యక్షులు సల్వాజి ప్రవీణ్, నిర్వహణ అధ్యక్షులు వి గోపాల్ రావు, హుజురాబాద్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విష్ణుదాస్, గోపాల్ రావు, కెడి రాజు,అనిల్ కుమార్,రమేష్, సుధాకర్,రాంనారాయణ గౌడ్,రాజన్న, సదానందం,నటరాజ్, .బంగారం,కిషన్,బాబు రావు,డప్పు సురష్,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థులు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

34 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

10వేల విలువచేసే ప్యూరిఫైయర్ బహుకరణ

హుజురాబాద్, అక్టోబర్19(ప్రజాజ్యోతి): విద్యాబుద్ధులు నేర్చుకొని ఒక ఉన్నత హోదాలో ఉన్న పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాలను

మర్చిపోకుండా మంచి నీరును శుద్ధి చేసే యంత్రాన్ని తాము చదువు కున్న పాఠశాల కు పూర్వ విద్యార్థులు బహుకరించారు... హుజురాబాద్ పట్టణంలోని బోర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990- 91 సంవత్సరంలో ఏడవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు తమ గుర్తుగా సుమారు పదివేల రూపాయల విలువచేసే మంచినీరు శుద్ధి చేసే యంత్రాన్ని, నాలుగు ప్లాస్టిక్ కుర్చీలు బహుమానంగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకుని 34 సంవత్సరాల తర్వాత మంచినీటిని శుద్ధి చేసే యంత్రాన్ని బహుకరించిన పూర్వ విద్యార్థులను పాఠశాల పక్షాన అభినందించారు...ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బండ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు తోకల శివారెడ్డి, శ్రీనివాస్, పొలంపల్లి ఆదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, రాజయ్య, నాగరాజు, పృథ్వీరాజ్ సింగ్, సరోజ, రేణుక , పూర్వ విద్యార్థులు రావుల వేణు, సంపంగి రాజేందర్, మంచికట్ల కోటిలింగం, ముక్క నరసింగం, జూపాక నరసింగం పాల్గొన్నారు.

ఈ నెల 24న ఆయుర్వేద వైద్య శిబిరం

ఇల్లందు, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:
ఈ నెల 24న జెకె కాలనీలోని సిఈఆర్ క్లబ్ లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ విశ్వనాథ మహర్షి పర్యవేక్షణలో ఆయుర్వేద వైద్య శిబిరం

నిర్వహించడం జరుగుతుందని ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్మికులు వారి కుటుంబ సభ్యులు పరిసర గ్రామ, పట్టణ ప్రజలు విశ్వనాథ మహర్షి ఆయుర్వేద స్పెషలిస్ట్ ఉచిత ఆయుర్వేద వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీరు ఎలాంటి లాభాపేక్ష లేకుండా మందులు తగుమూల్యంతో ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. షుగర్, పక్షవాతం, చర్మ, ఎయిడ్స్, సంతాన సమస్యల కోసం అన్ని రకాల క్యాన్సర్ దీర్ఘకాలిక వ్యాధులను పరీక్షిస్తారని తెలిపారు.

వాహనాల నిర్వాహణకు టెండర్ల ఆహ్వానం

ఇల్లందు, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె ఓసి, ఏరియా హాస్పిటల్ నందు అద్దె వాహన నిర్వహణకు 1 నాన్ ఎసి జీప్, 1 అంబులెన్స్ కోరకు టెండర్లు ఆహ్వానించడం జరుగుతుందని ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ టెండర్ల దరఖాస్తులను ఈ నెల 21వ తేది ఉ

దయం 10 గంటల నుండి జారీ చేయబడుతాయన్నార. దరఖాస్తుల నవంబర్ 11 మధ్యాహ్నం 12 గంటల వరకు స్వీకరించబడతాయని తెలిపారు. అదేవిధంగా టెండర్ దరఖాస్తు ఫీజు రూ. 590 లను జియం కార్యాలయంలోని ఫైనాన్స్ విభాగం నందు చెల్లించి దరఖాస్తు ఫారం ను పొందగలరని సూచించారు. టెండర్ దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రామవరంలో గ్యార్వి ఉత్సవం

పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

కొత్తగూడెం,అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:
కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరంలో నయీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వి

షరీఫ్ ముభారక్ ఉత్సవాల్లో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, నయీమ్ ఖురేషి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యార్వి షరీఫ్ పండుగను ముస్లింలు హిందువులు మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకుంటారని అన్నారు. ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఐక్యమత్యంగా శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. భారతదేశంలో అన్ని కులాలకు అన్ని మతాలకు చోటు ఉందని అందరం కలిసి ఐకమత్యంగా అన్ని పండుగలను సంతోషాలతో వేడుక జరుపుకుందామని అన్నారు. ఈ భూమి మీద ఎవరు శాశ్వతం కాదని ఎవరి నమ్మకం వారిదని అందరి దేవుళ్ళను గౌరవించాలని ఈ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, కౌన్సిలర్ లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, సిపిఐ నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్ మైనారిటీ నాయకులు జానీ భాయ్, కాంగ్రెస్ నాయకులు హరిసింగ్, బొబ్బల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

టియంఆర్పిఎస్ యువసేన జిల్లా అధ్యక్షునిగా తాళ్ల శివ

ఇల్లందు, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:
టియంఆర్పిఎస్ యువసేన జిల్లా అధ్యక్షునిగా తాళ్ల శివను నియమించడం జరిగిందని టియంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో. మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ఎమ్మార్పీఎస్ సంఘంలో చాలా కీలకంగా పనిచేస్తూ, ఎస్సి వర్గీకరణ ఉద్యమంలో అనునిత్యం సహకరిస్తూ, తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు ఆధ్వర్యంలో, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ, తన నాయకత్వంలో తాళ్ల శివ మాదిగ ఎంతో కాలం పని చేసినట్టు పేర్కొన్నారు. తాళ్ల శివ మాదిగ సంఘంలో చాలా కీలకంగా పనిచేస్తూ సంఘ అభివృద్ధి కోసం, వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేసే వరకు, నిరంతర పోరు కొనసాగించేందుకు నియమించడం జరిగిందన్నారు.

నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమిస్తాం

నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తామని ఉన్నతి విద్యా మండలి చైర్మన్ ప్రకటించడం తగదు
రాజ్యాంగ స్ఫూర్తికి అంత్యంత ప్రమాదకరం మోడీ
ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ

జూలూరుపాడు అక్టోబర్ 19,ప్రజా జ్యోతి
జూలూరుపాడు : జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ అన్నారు. మాట్లాడుతూ నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శీటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శీటిలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని ఆయన అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని అయన ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని,

ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శీటీలలో నియమాకాలు చేస్తుందని

అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శీటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని అయన పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముస్కర్లకు తోత్తగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్వార్గ్, వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నది అయన అన్నారు. తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసహరించుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వంశీ హెచ్చరించారు.

హైకోర్టు తీర్పును అమలు చేయాలి

కోయగూడెం ఓసి 2 భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి
కేవోసి లో భారీ ర్యాలీ, ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు ధర్నా

టేకులపల్లి,అక్టోబర్19,ప్రజాజ్యోతి :
హైకోర్టు తీర్పు అమలు చేసి కోయగూడెం ఓసి 2 భూనిర్వాసితులకు భూమికి బదులు భూమి,

నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు, శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,భూనిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో నిర్వాసితులు కోయగూడెం ఓసి లో భారీ ర్యాలీ నిర్వహించి,కేఓసీ ప్రాజెక్టు అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,భూనిర్వాసితుల పీఓకు వినతి పత్రం అందజేశారు, ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ హైకోర్టు తీర్పు అమలు జరిపి కోయగూడెం ఓసి 2 ఫిట్ 1,2,3 లలో సాగు భూములు కోల్పోయిన గిరిజన నిర్వాసితుల భూమి నష్టపరిహారం,సాగుభూమి, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయకుండా జరిపిన భూసేకరణ వల్ల వందలాది మంది గిరిజనులు నష్టపోయారని ఆరోపించారు.గత పదహారు సంవత్సరాలుగా చేస్తున్న న్యాయపోరాటంలో కిష్టారం , లచ్చగూడెం,కోయగూడెం, దంతెలతండ,కొత్తతండ, జేత్యతండ గిరిజన నిర్వాసితులే గెలిచారని , వెంటనే నష్టపరిహారం, పునరావాసం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రెవెన్యూ,సింగరేణి అధికారులు సమస్య పరిష్కారం చేయకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు,
ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం నరసింహారావు,కడుదుల వీరన్న,పూనెంస్వామి,పూనెం చంద్రశేఖర్, డ్డకోటేశ్వరరావు,సమ్మయ్య,చుక్కమ్మ,బోడ క్రిష్ణ,బానోత్ రామా,కోరం సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

– క్రీడలు శరీరానికి మానసిక ఉల్లాసానిస్తాయి
– భద్రాచలం శాసనసభ్యులు వెంకటరావు

పాల్వంచ, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి :
చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని భద్రాచలం శాసనసభ్యులు వెంకటరావు విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. శనివారం పాల్వంచ మండల పరిధి కిన్నెరసాని క్రీడా మైదానంలో భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని జోనల్

స్థాయి క్రీడా పోటీలకు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో హాజరై ఆటలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జోనల్ క్రీడల్లో ప్రతిభ చాటిన ఆయా పాఠశాలల బాల బాలికలకు ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ప్రకటించిడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యతోపాటు, క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పై చదువులకు సీట్లు వచ్చే అవకాశాలు ఉంటాయని, ప్రతి విద్యార్థి క్రీడలతో పాటు చదువులో రాణించాలని అన్నారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారని, ఎటువంటి చిన్న ప్రమాదాలు కూడా జరగకుండా జాగ్రత్త వహిస్తూ క్రీడలు పూర్తి చేసినందుకు అందరిని అభినందించారు. ఉత్తమ క్రీడాకారులకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి నగదు రూపంలో ప్రోత్సాహాలు ఇస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడం మారుమూల ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఉందని అన్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ.. మానసిక ఒత్తిడిని తగ్గించాలంటే ఆటలు ముఖ్యమని, విద్యార్థుల సర్వముఖ అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, పిడి, పిఈటి లు కోచ్ లు విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా కృషి చేయాలని అన్నారు. ఇష్టమైన క్రీడపై దృష్టి సారించి అందులో నైపుణ్యత పొంది గిరిజన విద్యాసంస్థల్లో బాలబాలికల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రతి ఆదివారం ఇకనుంచి వినూత్న కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రతి డివిజన్ స్థాయి క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థులను జోనల్ స్థాయి గిరిజన క్రీడోత్సవాలలో ఎంపిక చేసామని, భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాల నుంచి 8 క్రీడాంశాలలో 800 మంది పాల్గొనగా 240 మంది రాష్ట్రస్థాయి ఆటలు పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. వచ్చే నెలలో జరిగే స్టేట్ లెవెల్ క్రీడలలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని అన్ని ఈవెంట్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఒలంపిక్ క్రీడలలో పాల్గొనే విధంగా అర్హత సాధించి మీ

తల్లిదండ్రులకు, టీచర్లకు, ఐటీడీఏకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. అనంతరం డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ మాట్లాడుతూ.. ఈ ఆటలు పోటీలు నిర్వహించడానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ కృషి ఎంతో ఉందని ఆమె కొనియాడారు. ఈ క్రీడా పోటీల ఎంపికల్లో పాల్గొంటున్న వ్యాయామ ఉపాధ్యాయులు ఎటువంటి పక్షపాతం లేకుండా క్రీడా నైపుణ్యం కలిగిన బాలబాలికలను ఎంపిక చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీవోలు జహీరుద్దీన్, అశోక్ కుమార్, అనురాధ, చంద్రమోహన్, సత్యవతి, ఎస్ ఓ గోపాలరావు, ఏ ఎస్ ఓ వెంకట నారాయణ, పాఠశాల హెచ్.ఎం. ఎల్.రామారావు, వ్యాయామ ఉపాధ్యాయులు బుగ్గ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నెహ్రూ, సుబ్రహ్మణ్యం, శ్రీనగేష్, వెంకన్న, మోతిలాల్,ఎస్ రామారావు, రాంబాబు, ప్రత్యూష, శిరోమణి, నాగమణి, స్థానిక పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల ఆధ్వర్యంలో బతుకమ్మ చీరెలు పంపిణీ

బూర్గంపహాడ్, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి :
వీవోఏల ఆధ్వర్యంలో మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో శు

క్రవారం మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ సమయంలో అందించాల్సిన చీరెలను సమయాభావం కారణంగా గ్రామదీపికల ద్వారా గ్రామాల్లో మహిళలకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పురుషోత్తం, వీవోఏలు ఎస్కీ కమాల్బీ, బానావత్ గౌతమి, మహిళా కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్ షిప్పుల వితరణ....

బూర్గంపాడు,అక్టోబర్ 19,ప్రజాజ్యోతి,:
బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటిసి అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక వారు తమ కంపెనీలో పని చేస్తున్న సర్వీస్ ప్రొవైడర్ ఉద్యోగుల పిల్లలకు ఏప్రిల్ 2023, 2024లో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో చూపిన ప్రతిభ ఆధారంగా స్కాలర్ షిప్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్

ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డివిఎం నాయుడు, సెక్రెటరీ ఏ సాయి రాంలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రెసిడెంట్ డివిఎం నాయుడు మాట్లాడుతూ ఈ స్కాలర్ షిప్ల యొక్క విధి విధానాలను, ఎంపిక ప్రక్రియ గురించివివరించారు. ఈ స్కాలర్ షిప్ మూల ధనానికి విరాళాల రూపంలో సహకరించిన దాతలయిన మహిళా సమితి వారికి, ఉన్నత స్థానాలలో రిటైర్ అయిన మేనేజర్లకి, గుత్తేదారులకు కృతజ్ఞతలు తెలిపారు. మూల ధనం బ్యాంకులో ఫిక్సు చేయగా, ప్రతి సంవత్సరం వచ్చే వడ్డీతో ఈ స్కాలర్ షిప్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ జే కే దాస్, శ్యాం కిరణ్, డేవిడ్ ఆలివర్, రంజిత్, చాంద్ బాషా, చెంగల్రావు, మహిళా సమితి సెక్రటరీ ఆల్క, శ్రీలత, గిరిజ, గుత్తేదారులు పాకాల దుర్గాప్రసాద్, యూవి రావు, బసప్ప రమేష్, యోసోబు, రోటరాక్ట్ క్లబ్ సభ్యులు రామకృష్ణ, ఉమా మహేశ్వరి, చైతన్య తదితరులు పాల్గొన్నారు

శీతాయిగూడెంలో వైద్య శిబిరం

చంద్రుగొండ, అక్టోబర్ 19, ప్రజా జ్యోతి:
చంద్రుగొండ మండలం సీతాయిగూడెంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించారు. రోగులను పరీక్షించి ఉచిత మందులు అందజేసి తగు సూచనలు చేశారు. డెంగ్యూ మలేరియా వ్యాధులు రాకుండా దోమతెరలు వాడాలని తెలిపారు. గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని గుర్తించి వాటిని తొలగించి నీటి నిల్వల ద్వారా పెరిగి ప్రాణాంతక వ్యాధులైన డెంగ్యూ మలేరియా దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత పరీక్షలు చేసి సాధారణ కానుకలు చేస్తారని ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం, గురువారం అమ్మకోసం ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు రొమ్ము క్యాన్సర్ గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతి బుధవారం శనివారం గ్రామాలలో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి హారిక ,ఆరోగ్య కార్యకర్తలు నాగజ్యోతి, భవాని, ఆశాలు నారాయణమ్మ ,పద్మ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో డీసీసీ అధ్యక్షుడి శ్రీహరిరావు ప్రత్యేక పూజలు

నిర్మల్ టౌన్ అక్టోబర్-19 (ప్రజాజ్యోతి)
నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవరకోట ఆలయంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొండ శ్రీనివాస్, కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. నూతనంగా ఎన్నికైన ఆలయ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఉపసంఘం చర్చ

మొదటిపేజీ తరువాయి..

ధర కలిగిన సైకిళ్లపై 12 శాతం 5 శాతానికి తగ్గించేందుకు ఈ సమావేశంలో నిర్ణయించారు. నోట్ బుక్స్‌పైనా జీఎస్టీని 12 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. ఈ నిర్ణయాలను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే ఆ మేర ఊరట కలగనుంది. అలాగే, రూ.15 వేలు కంటే అధిక విలువ కలిగిన షూస్, రూ.25వేల కంటే ఎక్కువ ధర ఉన్న చేతి వాచ్‌లపై జీఎస్టీని 18 నుంచి 28 శాతానికి పెంచాలని ఉప సంఘం ప్రతిపాదించింది. మొత్తం ఈ భేటీలో 100 వస్తువులకు సంబంధించి జీఎస్టీ రేట్లను చర్చించారు. 12 శాతం పన్ను పరిధిలో ఉన్న చాలా వస్తువులపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. దీంతో పాటు 18 శాతం శ్లాబులో ఉన్న హెయిర్ డ్రైయర్లు, హెయిర్ కర్లర్లు, బ్యూటీ, మేకప్ సామగ్రిపై ఉన్న జీఎస్టీని మళ్లీ 28 శాతం శ్లాబులోకి చేర్చాలని మంత్రివర్గ ఉప సంఘం

ప్రతిపాదించింది. ప్రస్తుతం జీఎస్టీలో 5, 12, 18, 28 శాతం చొప్పున నాలుగు పన్ను శ్లాబులు ఉన్నాయి. అవసరమైన వస్తువులను తక్కువ శ్లాబులో, లగ్జరీ వస్తువులను ఎక్కువ శ్లాబులో ఉన్నాయి. కొన్ని వస్తువులకు 28 శాతం జీఎస్టీతో పాటు అదనంగా సెస్సు కూడా విధిస్తున్నారు. వివిధ రకాల వస్తువులపై విధిస్తున్న సగటు జీఎస్టీ రేటు 15.3 శాతం దిగువకు చేరిన వేళ.. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరించాలని నిర్ణయించారు. ఇదిలావుంటే పూర్తి స్థాయిలో బీమా కవరేజీ అందించే టర్మ్ పాలసీలతో పాటు, సీనియర్ సిటిజన్ల కోసం తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలకు వస్తు, సేవల పన్ను నుంచి ఊరట లభించే అవకాశం ఉంది. సాధారణ పౌరులకు నిర్దేశిత పరిమితి వరకు మినహాయింపు ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఆరోగ్య, సాధారణ బీమా ప్రీమియంలపై జీఎస్టీ విధించే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం శనివారం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా టర్మ్, ఆరోగ్య బీమా పాలసీలను మినహాయించాలన్న చర్చ జరిగింది. దీనిపై జీఎస్టీ కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. టర్మ్ ఇన్సూరెన్స్‌తో పాటు రూ.5 లక్షల వరకు తీసుకునే ఆరోగ్య బీమాపై జీఎస్టీ నుంచి మినహాయించాలని సమావేశంలో నిర్ణయించారు. రూ.5 లక్షల కవరేజీ దాటితే 18 శాతం జీఎస్టీ విధించనున్నారు. సీనియర్ సిటిజన్లకు మాత్రం కవరేజీతో సంబంధం లేకుండా.. జీఎస్టీ నుంచి మినహాయించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ విషయంలో మంత్రివర్గ సహచరుల నుంచి ఏకాభిప్రాయం వ్యక్తమైందని బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరి తెలిపారు. బీమా ప్రీమియంలపై జీఎస్టీ తొలగించాలన్న డిమాండ్ల వేళ గత నెల జీఎస్టీ కౌన్సిల్ సమావేశమైంది. ఈ అంశంపై మరింత లోతుగా చర్చించేందుకు 13 మంది సభ్యులతో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. సామ్రాట్ చౌదరిని కన్వీనర్‌గా నియమించారు. ఇందులో ఏపీ, తెలంగాణతో పాటు ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, కేరళ, గుజరాత్ తదితర రాష్ట్రాల మంత్రులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఈ నెలాఖరుకు కౌన్సిల్‌కు నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

కేటీఆర్.. ఎక్కువగా అరవకు

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్ రెడ్డి అరెస్టు చేయడం లేదు. తండ్రికొడుకులు ఇద్దరూ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంది నిజం కాదా?. రేవంత్ రెడ్డి.. నీకు దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి. మేము కూడా కేంద్రం తరుఫున సీబీఐని రిక్వెస్ట్ చేస్తాం. అప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని బయటపడుతుంది. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్ ఖర్చు చేసిన డబ్బు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చినదే. కేటీఆర్ అహంకారమే ఆ పార్టీని ఈ దుస్థితికి తెచ్చింది. నీ అహంకారపూరిత మాటల వల్లే మీ పార్టీ గత ఎన్నికల్లో ఓడిపోయింది. ఇప్పుడు మళ్లీ అదే రకంగా మాట్లాడుతున్నావు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి కానే కాదు. దోస్తులమైతే ఫోన్లలో మాట్లాడుకుంటాం. మీడియాకు స్టేట్మెంట్లు ఇవ్వం. అసలు దోస్తానా కేసీఆర్, కాంగ్రెస్ కే ఉంది అంటూ వ్యాఖ్యానించారు. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డబ్బు సహాయం చేసింది కేసీఆరే. డబ్బు సంచులతో ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చింది వాస్తవం కాదా?. మీ రెండు పార్టీల మధ్య స్నేహ సంబంధాలు లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు ఎందుకు ముందుకు సాగడం లేదు. ఈ కేసులో కేసీఆర్ ఆదేశాల మేరకే అధికారులు ట్యాపింగ్ చేసినట్లు క్లియర్‌గా రిపోర్టు ఉంది. ఈ రిపోర్టు ప్రకారం కనీసం ఆయనకు 41సీఆర్పీసీ నోటీసూ ఎందుకు ఇవ్వడం లేదు. దీన్ని బట్టి అర్థమవుతుంది బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని. మీ మధ్యలో స్నేహం లేకపోతే కేసును సీబీఐకి అప్పగించండి. సీబీఐ ద్వారా విచారణ జరిపితే అన్ని విషయాలు బయటకు వస్తాయి' అన్నారు.

కలకలం రేపుతున్న విమానాలకు బాంబు బెదరింపులు

న్యూఢిల్లీ,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): దేశంలో విమానాలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా శనివారం తెల్లవారుజాము నుంచి 20కి పైగా విమానాలకు బెదిరింపులు రావడం గమనార్హం. దీంతో అప్రమత్తమైన అధికారులు విమానాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇండిగోకు చెందిన ఐదు, ఆకాశ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఐదు, విస్తారాకు చెందిన మూడు విమానాలతో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, స్పైస్‌జెట్, స్టార్ ఎయిర్, అలయన్స్ ఎయిర్ విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దిల్లీ నుంచి లండన్ బయల్దేరిన విస్తారా విమానానికి బెదిరింపులు రావడంతో దాన్ని జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌కు దారిమళ్లించారు. ఇక, పారిస్-హాంకాంగ్, దిల్లీ-పారిస్ విస్తారా విమానాలకు కూడా ఈ తరహా బెదిరింపులు రాగా.. వాటిని అత్యవసరంగా దించేశారు. ముంబయి-ఇస్తాంబుల్, దిల్లీ-ఇస్తాంబుల్, జోధ్‌పుర్-దిల్లీ, హైదరాబాద్-చండీగఢ్, జెద్దా-ముంబయి ఇండిగో విమానాలకు ఈ ఉదయం బెదిరింపులు వచ్చాయి. వీటిల్లో కొన్నింటిని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. మరికొన్నింటి టేకాఫ్‌ను ఆపేసి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. ఈ పరిణామాలపై ఇండిగో స్పందించింది. ప్రయాణికుల భద్రతే తమకు అత్యధిక ప్రాధాన్యం అని, దీనిపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. దుబాయ్ నుంచి జైపుర్‌కు వచ్చిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ (ఎచీ 196) విమానానికి బెదిరింపులు రావడంతో దాన్ని జైపుర్‌లో అత్యవసరంగా దించేశారు. బెంగళూరు నుంచి ముంబయికి వెళ్లేందుకు టేకాఫ్‌కు సిద్ధమైన ఆకాశ ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన అధికారులు ప్రయాణికులను విమానం నుంచి దింపి క్షుణ్ణంగా పరిశీలించారు. తర్వాత అది నకిలీ బెదిరింపుగా తేలింది. దీంతో పాటు ఈ సంస్థకు చెందిన మరో నాలుగు విమానాలకు కూడా బెదిరింపులు వచ్చాయి. గడిచిన వారం రోజుల్లో దాదాపు 70కి పైగా విమానాలకు ఇంటువంటి నకిలీ బాంబు బెదిరింపులు రావడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. ఈ వరుస బాంబు బెదిరింపులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ బెదిరింపులను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది.

పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి...

సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

సుల్తానాబాద్ అక్టోబర్ 19(ప్రజా జ్యోతి)
ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్లో ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ సర్కిల్ లో ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో గల 8 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో మొత్తం 57 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సుల్తానాబాద్ ప్రాంతంలో వరి కోతలు ముందుగా జరిగే నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.
కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు ,ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని , ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు వివరాలను టామ్ టామ్ చేయాలని తెలిపారు.
కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర , రైతులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్లు వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సన్న రకం దాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రాక్ షీట్

జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తో దోస్తీ చేసేది మీ అయ్యే

- చీకట్లో ఢిల్లీ పెద్దలను కలిసి డబ్బు సంచులు అప్పగించింది మీ అయ్యే
- ఇతర రాష్ట్రాల ఎన్నికలకు డబ్బు మూటలు పంపింది కేసీఆరే
- మీకు దోస్తీ లేకుంటే ఆ కేసులు సీబీఐకి అప్పగించమనండి
- మీ సంగతి అప్పుడు తేలుతుంది
- మాకు...రేవంత్ తో దోస్తీ అవసరమేంది?
- కేటీఆర్ అహంకారంతోనే బీఆర్ఎస్ కు ఈ దుర్గతి
- నీ బాధ భరించలేకే మీ అయ్య ఫాంహౌజ్ లో పండుకున్నడు
- ఆయనవల్లే ఆ పార్టీ సర్వనాశనం కాబోతోంది
- కేటీఆర్ ట్వీట్ పై ఘాటుగా నిప్పులు చెరిగిన బండి సంజయ్ కుమార్

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
నాకు రేవంత్ రెడ్డితో దోస్తానా ఉంటే మీ ప్రభుత్వం పడిపోయే ప్రమాదముందని ఇట్ల మీడియా ముందు మాట్లాడతమా? నేనే కాదు. ఎవరితోనైనా దోస్తానా? ఉంటే ఫోన్ లో మాట్లాడుకుంటరే తప్ప మీడియాతో మాట్లాడరు కదా అంతెందుకు మీ అయ్యకు కాంగ్రెస్ పెద్దలతో దోస్తానా ఉంది కాబట్టే ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం కేసుల్లో అరెస్ట్ కాకుండా తప్పించుకునేందుకే చీకట్లో ఢిల్లీకి పోయి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకుని డబ్బు సంచులు ఇచ్చి వచ్చింది వాస్తవం కాదా? ఆ కేసులు విచారణకు రాకుండా ఢిల్లీ పెద్దల మందు సాగిలపడ్డది నిజం కాదా అని అన్నారు. అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాజీ మంత్రి కేటీఆర్ పై నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ ను కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయపడుతున్నారంటూ కేటీఆర్ చేసిన ట్వీట్ కు తీవ్రస్థాయిలో ఘాటుగా బదులిచ్చారు. ఈరోజు ఉదయం పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్ మీడియా కేటీఆర్ చేసిన ట్వీట్ ను ప్రస్తావించగా దానిపై స్పందించారు. మీరు పదేళ్లు అధికారంలో ఉన్నరు కదా రేవంత్ రెడ్డిపై ఓటుకు నోటు కేసు ఉన్నది కదా ఎందుకు తేల్చలేకపోయారు? ఎందుకు ఆ కేసును నీరుగార్చారుకదా రేవంత్ తో దోస్తానా ఉన్నది మీకా,మాకా అనీ బదిలీచ్చారు. కేటీఆర్ అహంకారంవల్లే బీఆర్ఎస్ పార్టీకి ఇయాళ ఈ గతి పట్టింది. అయినా కేటీఆర్ కు అహంకారం తగ్గలే. అందుకే బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగే పరిస్తితి కూడా లేదు.
ఆయన బాధ భరించలేకే వాళ్ల అయ్య కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితమై పండుకున్నడు. కేటీఆర్ వల్ల ఆ పార్టీ పూర్తిగా సర్వనాశనమవడం ఖాయంమన్నారు. కేటీఆర్ ఏదో ఒక పేపర్ చూసి మొరుగుడు కాదు, నిరుద్యోగులను లాఠీఛార్జ్ చేయించింది మీ అయ్యే కదా రైతులు, మహిళలు, ఉద్యోగులు, ఉపాధ్యాయ, విద్యార్థి వర్గాలను లాఠీలతో కొట్టించింది మీరు కాదా అని ప్రశ్నించారు. దానికి ముందు సమాధానం చెప్పలాన్నారు.అయ్యప్ప సొసైటీ విషయంలో పైసలు దండుకుంది మీరు కాదా? మా గురించి మాట్లాడే నైతిక అర్హత మీకు లేదన్నారు.
మూసీలో స్టే చేయడానికి మాకేం పనిలేదా?... కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్ పేరుంది. ఆయన చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని వాంగ్మూలం ఇచ్చారు కదా? ఎందుకు చర్యలు తీసుకోలేదు? వాళ్లకు దమ్ముంటే సీబీఐకి కేసు అప్పగించండి... మీ ఇద్దరి మధ్య లాలూచీ లేకుండా సీబీఐకి కేసు అప్పగించాలి. కేసీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో లాలూచీ పడలేదంటే మూటలు అప్పగించలేదనుకుంటే దమ్ముంటే సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు అప్పగించాలన్నారు.

నిధులు విడుదల పట్ల కాంగ్రెస్ శ్రేణుల హర్షం

ప్రజా సేవాభవన్ ఆవరణలో కంది శ్రీనివాస రెడ్డి ఫ్లెక్సీకి పాలా భిషేకం

ఆదిలాబాద్ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ నియోజక వర్గ ఇంఛార్జి కంది

శ్రీనివాస రెడ్డి కృషి జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క చొరవ తో నియోజకవర్గానికి ఒకేసారి సీఆర్ ఆర్ గ్రాంట్ కింద రూ 10 కోట్లు వివిధ 115 పనులకు సం బంధించి ఎస్డీఎఫ్ నిధులు రూ 4 కోట్లు మొత్తం 14 కోట్ల నిధు లు మంజూరుకావడంతో కాంగ్రె స్ నేతలతో పాటు ప్రజలలో హ ర్షం వ్యక్తమవుతోంది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు కంది శ్రీనివాసరెడ్డి ధన్యవాదాలు తె లుపుతూ పట్టణంలోని పలు వార్డుల్లో గ్రామ గ్రామాన సంబు రాలు చేసుకుంటున్నారు. కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాల య ఆవరణలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరై ఆయన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నిధుల విడుదలలో తమ అభి మాన నేత కంది శ్రీనివాస రెడ్డి కృషి ఎంతో ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ అన్నారు. ఆదిలాబాద్ అభివృద్ధికి ఎమ్మెల్యే , ఎంపీ కూడా కేంద్రం నుండి నిధులు తీసుకురావాలని డిమాండ్ చే శారు. ఆదిలాబాద్ కు ఏ నిధు లు వచ్చినా అవి తమవే అన డం కేంద్రం నుండి తామే తెప్పిం చామనడం ఎమ్మెల్యే ఎంపీలకు అలవాటైందన్నారు. కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, బండారి సతీష్ లు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి సీతక్క నా యకత్వంలో కంది శ్రీనివాస రెడ్డి కృషితో గ్రామాల రోడ్ల కు మహ ర్దశ పట్టిందన్నారు. గత ప్రభు త్వంలో నిధులు చాలా తక్కువ గా వచ్చేవన్నారు. కానీ తెలంగా ణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి చొరవతో సీఎం రేవంత్‌రెడ్డి ని యోజకవర్గ అభివృద్ధికోసం అ ధిక నిధులు మంజూరు చేయ డం హర్షనీయమని తెలిపారు. నాలుగైదు నెలల కింద ఎన్ ఆ ర్ ఈజీఎస్ కింద 4.50 కోట్లు, టీయూఎఫ్ఐడీసీ రూ.5 కోట్లు వచ్చాయని, అందుకు సంబం ధించిన పనులు టెండర్ ప్రాసెస్ లో ఉన్నాయని అన్నారు. గ తంలో ఎవరూ పట్టించుకోని వ ర్గాల అభ్యున్నతికి కంది శ్రీనివా సరెడ్డి నిధులు తెచ్చినందుకు ఆదిలాబాద్ పట్టణంలో కంది శ్రీనివాసరెడ్డిని ప్రజలు మెచ్చు కుంటున్నారని తెలిపారు. కంది శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియోజకవర్గ అభివృ ద్ధికి అధికనిధులు మంజూరు చేయించి తానేంటో నిరూపించు కున్నారన్నారు.ఆయన కృషి ఫలితంగా ఇప్పటివరకు కోట్ల నిధులు మంజూరు కావడం చా లా సంతోషంగా ఉందన్నారు. తాను నెలకొల్పిన ప్రజాసేవా భవన్ ద్వారా ప్రజల సమస్య లు తీరుస్తూనే మరోవైపు ని యోజకవర్గ ప్రగతికి అవసర మైన నిధులు తీసుకురావడం లో సఫలీకృతులయ్యారు. అం తేకాకుండా రోగులకు సంబం ధించి సీఎం రిలీఫ్ ఫండ్ కింద డబ్బులు ఇప్పిస్తున్నారు. ఇవే కాకుండా మరిన్ని నిధులు ర ప్పించి నియోజకవర్గ రూపు రేఖలు మార్చేందుకు తనవం తుగా కృషి చేస్తున్నారని కొని యాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, ఎం.ఏ షకీల్, మావల ఎంపీపీ దర్శనాల ఏవ న్, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షు లు మునిగేల నర్సింగ్, మాజీ ము న్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని,కౌన్సిలర్లు కలాల శ్రీని వాస్, బండారి సతీష్, సంద నర్సింగ్,ఇమ్రాన్,జాఫర్ అహ్మ ద్, నాయకులు బూర్ల శంకర య్య,అల్చెట్టి నాగన్న,మునిగేల విట్టల్,శ్రీ రామ్,దాసరి ఆశన్న, మంచాల మల్లయ్య,అంజద్ ఖాన్,రమేష్,రఘురామ్,పొచ్చి రామ్,షౌకత్ అలీ,సార్ల సత్య నారాయణ, రమేష్, అశోక్, మ హిళా నాయకురాలు భావన సింగ్ ఠాకూర్, షేక్ జుబేధ, అ ఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయ ధ్వంసంపై ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

సంఘాలు కదులుతుం డగా.. మత ఘర్షణలు చెలరేగే ప్రమాదం ఉందనే భయాల నడుమ పోలీసులు లాఠీలు ఝుళిపించారు. 1.తూణలాఠీ ఛార్జ్ తో ఆందోళన మరింతగా పెరిగింది. పదుల సంఖ్యలో హిందూ కార్యకర్తలు గాయపడ్డారు. పోలీసుల తీరును నిరసిస్తూ హిందూ ధార్మిక సంఘాల నేతలు భారీగా ఆలయ పరిసరాలకు చేరుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు ఆందోళనకారులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. హిందూ సంఘాల కార్యకర్తలు, పోలీసుల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ర్యాలీని అడ్డుకున్న పోలీసులపైకి కార్యకర్తలు చెప్పులు, కుర్చీలు, వాటర్ ప్యాకెట్లు విసిరారు. పోలీసులు దొరికిన వారిని దొరికినట్లు చితకబాదారు. తమను అడ్డుకుంటున్న పోలీసులపైకి కొందరు చెప్పులు విసురుతున్నారు. లాఠీ ఛార్జ్‌లో పలువురి తలలకు తీవ్రంగా గాయాలయ్యాయి. లాఠీ ఛార్జ్‌లో ఎడమ చెయ్యి విరిగి దుర్గ అనే యువకుడు కుప్పకూలాడు. విషయం తెలుసుకున్న డీసీపీ రష్మీ పెరుమాల్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న హిందూ కార్యకర్తలకు నచ్చజెబుతున్నారు. పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా నేతలు, కార్యకర్తలు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తున్నారు. మరోవైపు మతఘర్షణలు చెలరేగకుండా సికింద్రాబాద్ పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసినట్లు సమాచారం.

జాతీయ మహిళా కమిషన్ పునర్వ్యవస్థీకరణ

మొదటిపేజీ తరువాయి..

ఈ నియామకం జరిపినట్టు ఒక నోటిఫికేషన్‌లో కేంద్రం తెలిపింది. ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్‌గా మూడేళ్లు పాటు ఆమె ఈ పదవిలో ఉంటారు. రహట్కార్‌తో పాటు ఎన్‌సీడబ్ల్యూ సభ్యురాలిగా డాక్టర్ అర్చన మజుందార్‌ను కూడా కేంద్రం నియమించింది. మజుందార్ నియామకం కూడా మూడేళ్ల పాటు కొనసాగుతుంది. ఎన్‌సీడబ్ల్యూ 9వ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తు?న్న విజయా రహాట్కర్ దీనికి ముందు మహారాష్ట్ర స్టేట్ కమిషన్ ఫర్ ఉమన్ చైర్‌పర్సన్‌గా 2016-2021 వరకూ సేవలందించారు. పోక్సో, యాంటీ ట్రిపుల్ తలాక్ చర్యలు, యాంటీ ఉమన్ ట్రాఫికింగ్ యూనిట్ల వంటి అంశాలపై చట్టపరమైన సంస్కరణలపై కీలకంగా దృష్టి సారించారు. డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను ప్రమోట్ చేశారు. వీటికి తోడు నాయకత్వ ప్రతిభను కూడా ఆయన చాటుకున్నారు. నేషనల్ యూత్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షురాలిగా, మహిళ విభాగం అధ్యక్షురాలిగా ఏడళ్లు పనిచేశారు. ప్రస్తుతం నేషనల్ సెక్రటరీగా ఉన్నారు. 2007 నుంచి 2010 వరకూ ఛత్రపతి సంభాజీనగర్ మేయర్‌గా సేవలందించారు. హెల్త్‌కేర్, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించారు. ఇంటర్నేషనల్ కల్చరల్ సెంటర్‌గా సిటీని అభివృద్ధి చేసేందుకు, టూరిజం పోత్సాహానికి కృషి చేశారు. ప్రస్తుతం ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్-గవర్నమెంట్ అడ్వయిజరీ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. మహిళా సాధికారతకు చేసిన కృషికి పలు అవార్డులు అందుకున్నారు. నేషనల్ లా అవార్డు, సావిత్రిభాయి ఫులే అవార్డులు ఆమెను వరించాయి. మహిళా లీగల్ అంశాలపై 'విధిలిఖిత్' అనే పుస్తకంతో సహా పలు పలు పుస్తకాలను రచించారు. పుణె యూనివర్శిటీలో ఫిజిక్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ, హిస్టరీలో మాస్టర్ డిగ్రీ పొందారు.

వైద్యులారా ఆందోళన విడనాడండి

మొదటిపేజీ తరువాయి..

దాని ప్రభావం పడకూడదని ఆమె వ్యాఖ్యానించారు. వైద్యులు తమ ముందుకు తెచ్చిన డిమాండ్లను ఇప్పటికే నెరవేర్చామని, మిగతా వాటి కోసం 3-4 నెలల సమయం ఇవ్వాలని మమత వైద్యులను కోరారు. ఈ విషయంపై చర్చలకు రావాలని మరోసారి జూనియర్ వైద్యులకు పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్ లోని ఆర్‌జీ కర్ ప్రభుత్వ ఆసుపత్రి ఘటనలో న్యాయం చేకూర్చాలని, తమ డిమాండ్లు నెరవేర్చాలని జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష కొనసాగుతోంది. కాగా ఈ విషయంపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ జూనియర్ వైద్యులు దీక్షను వీడాలని విజ్ఞప్తి చేశారు. జూనియర్ డాక్టర్లు సోమవారం ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు రావాలని మమత మరోసారి ఆహ్వానించారు. ఆర్‌జీకర్ ఆసుపత్రి వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ వైద్యుల వేదిక వద్దకు శనివారం చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ వెళ్లారు. ఈ సమయంలో సీఎం వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు. వైద్యులు చేసిన పలు డిమాండ్లను నెరవేర్చడానికి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనే విషయాలను ప్రభు